# మహేందర్‌రెడ్డికి మంత్రి పదవి .?

## -రేపే క్యాబినెట్ పునర్ వ్యవస్థీకరణ .!

**ప్రభాతవార్త, వికారాబాద్ జిల్లా ప్రతినిధి :**
ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డికి మంత్రి పదవి వరించనుంది. రేపే క్యాబినేట్ పునర్వ్యవస్థీకరణ చేపట్టనున్నారు. వికారాబాద్ జిల్లా తాండూరు ఎమ్మెల్యే టిక్కెట్ ను ఆశించిన మహేందర్‌రెడ్డికి బీఆర్ఎస్ అధినేత, సీఎం కేసీఆర్ మంత్రి పదవి ఇస్తున్నట్లు ప్రకటించి తాండూరు టిక్కెట్‌ను పైలట్ రోహిత్‌రెడ్డికి కేటాయించారు. తాజాగా మహేందర్‌రెడ్డికి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ క్యాబినేట్‌లో అవకాశం కల్పించనున్నారు. బుధవారం రాజ్‌భవన్‌లో మంత్రిగా పట్నం మహేందర్‌రెడ్డి ప్రమాణ స్వీకారం చేయనున్నట్లు విశ్వసనీయ సమాచారం.



రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త

## నేడు మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 21, ప్రభాతవార్త**
మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం మంగళవారం ఉదయం 11గంటలకు జరుగనుంది. మేడ్చల్ జిల్లా పరిషత్ కార్యాలయంలో జడ్పీ చైర్మన్ ఎం.శరత్‌చంద్రారెడ్డి అధ్యక్షతన సర్వసభ్య సమావేశం జరుగుతుందని జడ్పీ సిఇఓ దేవసాయం పేర్కొన్నారు. దీనికి మేడ్చల్ ఎమ్మెల్యే,రాష్ట్ర మంత్రి సిహెచ్ మల్లారెడ్డి, జిల్లా కలెక్టర్ అమోయ్‌కుమార్, పలువురు ప్రజాప్రతినిధులు, సంబంధిత జిల్లా అధికారులు పాల్గొననున్నారు. వీరితో పాటు జిల్లా అదనపు కలెక్టర్లు విజయేందర్‌రెడ్డి, అభిషేక్ ఆగస్త్యలు, జిల్లా వివిధ శాఖల సంబంధిత అధికారులు పాల్గొననున్నారు. వైస్‌చైర్మన్,జడ్పీటిసిలు,ఎంపిపిలు, కోఆప్షన్‌సభ్యులు పలువురు పాల్గొననున్నారు. జిల్లాలోని 5మండలాల్లో, 61 గ్రామపంచాయతీల్లో నెలకొన్న సమస్యలను, అభివృద్ధి పనుల విషయాలపై సర్వసభ్య సమావేశంలో ప్రజాప్రతినిధులు అధికారుల దృష్టికి తీసుకరానున్నారు. ఈ సర్వసభ్య సమావేశంలో ప్రజాప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొననున్నారు.

# సిట్టింగులకే మళ్లీ ఛాన్స్

## -సర్వేలను పక్కన బెట్టిన కెసిఆర్ ? - ప్రశ్నార్థకంగా మహేంద్రుని భవితవ్యం



ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి



ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డి



ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి



ఎమ్మెల్యే ఆనంద్

**ప్రభాతవార్త, వికారాబాద్ జిల్లా ప్రతినిధి :**
సర్వేలను పక్కనబెట్టి సిట్టింగులకే టిక్కెట్లు ఖరారు చేస్తూ బీఆర్ఎస్ అధినేత, సీఎం కేసీఆర్ నిర్ణయం తీసుకున్నారు. ఇది కత్తిమీద సాము వంటి నిర్ణయమే అయినా కేసీఆర్ తెగింపు చూస్తుంటే అభ్యర్థుల విజయం కోసం అన్ని కోణాలను చక్కబెట్టినట్లు తెలుస్తున్నది. ప్రతిపక్ష కాంగ్రెస్, బీజేపీలు ఇంకా అభ్యర్థుల కూర్పు చేయక మునుపే పెద్దాయన చకచకా పావులు కదపడం రాజకీయ వర్గాల్లో చర్చనీయంగా మారింది. గత మూడు నెలలుగా టిక్కెట్ల కేటాయింపు విషయంలో ఎవరికి వారు ధీమాగా ఉన్నా లోలోపల భయపడిన అభ్యర్థులు సోమవారం కేసీఆర్ ప్రకటన తర్వాత ఆనందడోలికల్లో తేలియాడారు. వికారాబాద్ జిల్లాలలో ఉన్న నాలుగు అసెంబ్లీ స్థానాలకు సిట్టింగులనే ఎంపిక చేశారు. తాండూరు నుంచి యథావిధిగా సిట్టింగ్ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డికి టిక్కెట్ ప్రకటించిన కేసీఆర్.. వికారాబాద్‌కు మెతుకు ఆనంద్, పరిగికి కొప్పుల మహేశ్‌రెడ్డి, కొడంగల్‌కు పట్నం నరేందర్‌రెడ్డి పేర్లను మరోసారి ఖరారు చేశారు. నాలుగు అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఇద్దరు అభ్యర్థుల పరిస్థితి అంత ఆశాజనకంగా లేకున్నా, సర్వేలు వారికి ప్రతికూలంగా వచ్చినా సీఎం కేసీఆర్ సాహసోపేత నిర్ణయం తీసుకున్నారని అనుకుంటున్నారు. జిల్లాలో ప్రభావంతమైన నేత, మాజీ మంత్రి పట్నం మహేందర్‌రెడ్డికి టిక్కెట్ దక్కకపోవడం చర్చనీయంగా మారింది. నాలుగుసార్లు ఎమ్మెల్యేలగా, రెండుసార్లు ఎమ్మెల్సీగా గెలుపొందిన ఆయన 2014లో సీఎం కేబినేట్‌లో మంత్రి పదవి చేపట్టారు. 2018లో మహేందర్ ఓటమి చెందడం, కాంగ్రెస్ నుంచి గెలుపొందిన పైలెట్ రోహిత్‌రెడ్డి టీఆర్ఎస్‌లో చేరడం చకచకా జరిగిపోయాయి. కాంగ్రెస్‌కు చెందిన 12 మంది ఎమ్మెల్యేలను టీఆర్ఎస్‌లో చేర్పించి ఆ పార్టీ ఉనికి లేకుండా చేశారు. అంతేకాకుండా నిరుడు మొయినాబాద్ ఫాంహౌజ్ కేసులో బీజేపీ నేతలు నలుగురు ఎమ్మెల్యేలను కొనుగోలు చేస్తున్నట్లు వెలుగు చూసిన సంఘటనతో పైలెట్‌కు సీఎం భద్రత పెంచడమే కాకుండా తగిన ప్రాధాన్యత కల్పించారు. దాదాపు యేడాది క్రితమే రోహిత్‌కు టిక్కెట్ ఖారారు చేశారని పార్టీలోని అత్యంత విశ్వసనీయవర్గాల సమాచారం. పెండింగ్‌లో ఉన్న రోడ్లు, బ్రిడ్జీల పనులు చకచకా పూర్తి చేశారు. ఇక కొడంగల్ విషయానికి వస్తే పీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డిని ఓడించిన పట్నం నరేందర్ రెడ్డికి కూడా ముందుగానే టిక్కెట్ ఖరారు చేశారు. అయితే, ఇటీవల ఆయన సోదరుడు మహేందర్‌రెడ్డి కాంగ్రెస్‌లో చేరుదామని నరేందర్‌రెడ్డికి సూచించినట్లు సమాచారం. అందుకు నరేందర్ ససేమిరా అన్నారని తెలిసింది. గతంలో రెండుసార్లు ఎమ్మెల్సీగా పని చేసిన నరేందర్ 2018లో కొడంగల్ ఎమ్మెల్యేగా గెలుపొందిన తర్వాత నియోజకవర్గంలోనే ఎక్కువగా మకాం వేసి గ్రామాలను చుట్టేశారు. అనేక అభివృద్ధి పనులు చేపట్టారు. పరిగిలో సిట్టింగ్ ఎమ్మెల్యే కొప్పుల మహేశ్‌రెడ్డికు టిక్కెట్ అంశంపై నాటకీయ పరిణామాలు చోటు చేసుకున్నా చివరకు ఆయనకే దక్కింది. డీసీసీబీ చైర్మన్ బుయ్యని మనోహర్ రెడ్డి టిక్కెట్ కోసం శతవిధాల ప్రయత్నించారు. సీనియర్ మాజీ ఎమ్మెల్యే కొప్పుల హరీశ్వర్‌రెడ్డి తనయుడైన మహేష్‌రెడ్డికి మరోసారి అవకాశం కల్పించేందుకు సీఎం మొగ్గు చూపించారు. మాజీ మంత్రి పట్నం మహేందర్‌రెడ్డితో పాటు డీసీసీబీ చైర్మన్ మనోహర్‌రెడ్డిని కూడా సీఎం స్వయంగా బుజ్జగించారు. బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడైన వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్‌కు టిక్కెట్ రాదనిఊహాగానాలు వచ్చినా ఆయననే వరించడం గమనార్హం. పార్టీలో తీవ్ర అసంతృప్తి, వ్యతిరేకత ఎదుర్కొంటున్న ఆయనకు టిక్కెట్ రాదని ప్రచారం చేశారు. కానీ సీఎం అనూహ్యంగా ఆనంద్ వైపే మొగ్గు చూపించారు.

### ఫలించిన 'పైలెట్' యాగాలు !

నెల రోజుల క్రితం తాండూరు ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ చేసిన యాగాలు ఫలించాయని ప్రజలు అంటున్నారు. రాజశ్యామల, శతచండీ, సౌరలక్ష్మి, సుదర్శన సహిత అతిరుద్ర మహాయాగాలు 11 రోజుల పాటు జరిపించారు. మంత్రులు, వివిధ నియోజకవర్గాల ఎమ్మెల్యేలు, ప్రజలు హాజరైనారు. యాగం జరిపిన నెల రోజులకే టిక్కెట్ వరించడం సర్వత్రా చర్చనీయంగా మారింది. అత్యంత భారీ భద్రతల మధ్య పైలెట్ పర్యటనల పట్ల విపక్షాల నుంచి విమర్శలు ఎదురైనా టిక్కెట్ సాధించడం విశేషం. తాండూరు ప్రాంత అభివృద్ధి కోసం సీఎం మరో ఛాన్ ఇచ్చారని పైలెట్ అన్నారు. సీఎం దీవెనలు, మాజీ మంత్రి మహేందర్‌రెడ్డి సహకారం, ప్రజల ఆశీస్సులతో మరోసారి ఎమ్మెల్యేగా విజయం సాధిస్తానని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ప్రజలు కోరిన విధంగా అభివృద్ధి చేస్తానని అన్నారు.



సీఎంతో బేటీ అయిన ఎంపి రంజిత్, ఎమ్మెల్సీ మహేందర్.



సంబరాలు జరుపుకొంటున్న బీఆర్ఎస్ నేతలు.

# బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థులు మళ్లీ వారే

## - రంగారెడ్డి జిల్లాలో పాత వారికే మళ్లీ ఛాన్స్ ఇచ్చిన ముఖ్యమంత్రి కెసిఆర్

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు 21, (ప్రభాతవార్త) :**
రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థు లు సోమవారం ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించారు. అందులోభాగంగా రంగారెడ్డి జిల్లాలో ఉన్న 8 నియోజకవ ర్గాల్లో మళ్లీ వారికే టికెట్లు కేటాయించారు. మహేశ్వరం సబితాఇంద్రారెడ్డి, ఇబ్రహీంపట్నం మంచిరెడ్డి కిషన్‌రెడ్డి, షాద్‌నగర్ అంజయ్యయాదవ్, రాజేంద్రనగర్ ప్రకాష్‌గౌడ్, చేవేళ్ల కాలే యాదయ్య, శేరిలింగంపల్లి ఆర్కేపూడి గాంధీ, ఎల్‌బినగర్ సుధీర్‌రెడ్డి, కల్వకుర్తి జైపాల్ యాదవ్‌లను ప్రకటించడంతో జిల్లా వ్యాప్తంగా ఆయా నియోజకవర్గాలో బీఆర్ఎస్ పార్టీ అభిమానులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున సంబరాలు జరుపుకున్నారు. తొలి విడత ప్రకటించిన అభ్యర్థుల్లో కొంత మందిని తప్పించాలన్న ఇటీవల జరిగిన ప్రచారానికి తేరపడింది. కల్వకుర్తి జైపాల్ యాదవ్, షాద్‌నగర్ అంజయ్యయాదవ్‌ను, ఇబ్రహీంపట్నం మంచిరెడ్డి కిషాన్‌రెడ్డి, రాజేంద్రనగర్ ప్రకాష్‌గౌడ్ తదితరులను ఇద్దరు ముగ్గురికి టికెట్లు రావని జోరుగా ప్రచారం చేసినప్పటికి ఎలాంటి ఊహాగానాలకు ప్రచారాలకు ముఖ్యమంత్రి ప్రకటనతో ముగింపు పలికినట్లు అయింది. తిరిగి పాతవారికే టికెట్లు రావడంతో ఎమ్మెల్యేలు కూడా ఒక్కసారిగా ఆనందోత్సవాలను జరుపుకున్నారు. ప్రజాప్రతినిధులు, పార్టీ అభిమానులు స్వీట్లు తినిపించి శాలువలతో ఘనంగా సన్మానించారు. ఇక మిగిలింది ప్రచారం చేసుకొని గెలుపొందడమే ఎమ్మెల్యేల ముందున్న లక్ష్యం. రాబోయే రోజుల్లో టికెట్ గందరగోళం లేకుండా ప్రజల్లో మరింత చైతన్యవంతంగా తిరగడానికి ఈ ప్రకటనతో ఆయా నియోజకవర్గాలోన్ని ఎమ్మెల్యేలకు ఉపశమనం లభించినట్లయింది. పార్టీలో నెలకొన్న అసమ్మతిని సహితం బుజ్జగించుకొని తమ దారికి తీసుకొచ్చుకోవాల్సిన పనిలో నాయకులు నిమగ్నమై అంతిమంగా పార్టీ గెలుపుకు కృషి చేయనున్నారు.



బీఆర్ఎస్ పార్టీ రంగారెడ్డి జిల్లా ఎమ్మెల్యే అభ్యర్థులు వీరే

## లక్కీడ్రా ద్వారా వైన్ షాపుల కేటాయింపు



**ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి :** జిల్లా లక్కి డ్రా ద్వారా 59 వైన్ షాపులను కేటాయించడం జరిగిందని జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి తెలిపారు.సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో జిల్లా ఎస్పీ కోటిరెడ్డి,ఎక్సైజ్ సూపరింటెండెంట్ నవీన్ చంద్ర ,అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీనివాస్ రెడ్డిలతో కలిసి దరఖాస్తుదారుల సమక్షంలో వైన్‌షాపుల కేటాయింపు కొరకు లక్కీ డ్రా నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...జిల్లాలోని 59 వైన్‌షాపుల కేటాయింపు ప్రక్రియ లక్కీ డ్రా పద్ధతిన పూర్తిగా పారదర్శకంగా ,ప్రశాంతంగా నిర్వహించడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### మేడ్చల్ జిల్లాలో....

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 21, ప్రభాతవార్త :** మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా వ్యాప్తంగ మద్యం దుఖాణాలకు సోమవారం లక్కీ డ్రా నిర్వహించారు. రాష్ట్ర మహిళా,శిశు సంక్షేమ శాఖ కమిషనర్ భారతీ హోళీకేరి, మేడ్చల్ జిల్లా కలెక్టర్ అమోయ్‌కుమార్‌లు పాల్గొని మద్యం దుఖాణాలకు లక్కీ డ్రా తీశారు. జిల్లా పరిధిలోని నాగోల్‌లోని అనంతుల రాంరెడ్డి గార్డెన్స్‌లో నూతన ఎక్సైజ్ పాలసీ 2023-2025కు సంబంధించి లాటరీ పద్దతిన మద్యం దుఖాణాలను కేటాయించారు. మల్కాజ్‌గిరి సర్కిల్ (డివిజన్) పరిధిలోని మద్యం దుఖాణాలను రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ కమిషనర్ భారతీ హోళీ కేరి, మేడ్చల్ సర్కిల్ (డివిజన్) పరిధిలోని మద్యం దుఖాణాలకు సంబంధించి జిల్లా కలెక్టర్ అమోయ్‌కుమార్ ల ఆధ్వర్యంలో మద్యం దుఖాణాల కేటాయింపునకు లాటరీ డ్రా తీశారు. మేడ్చల్ ఎక్సైజ్ సర్కిల్‌కు సంబంధించి 114మద్యం దుఖాణాలు ఉండగ 7,519ధరఖాస్తులు రాగా, మల్కాజ్‌గిరి సర్కిల్ పరిధికి సంబంధించి 88మద్యం దుఖాణాలకు 6722ధరఖాస్తులు వచ్చినట్లు వివరించారు. ఈ సందర్భంగ జిల్లా కలెక్టర్ అమోయ్‌కుమార్ మాట్లాడుతూ మద్యం దుఖాణాల కేటాయింపుల ప్రక్రియ లక్కీ డ్రా పద్దతిని పూర్తిగ పారదర్శకంగ నిర్వహించటం జరిగిందని అన్నారు. దీనిలో ఎక్సైజ్ సూపరిండెంట్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



.మేడ్చల్ సర్కిల్‌లో మద్యం షాపుల కేటాయింపునకు లక్కీ డ్రా తీసిన జిల్లా కలెక్టర్ అమోయ్‌కుమార్, పాల్గొన్న సూపరిండెంట్ తదితరులు

## మోర్ సూపర్ మార్కెట్‌లో చోరీ.!

### - సెట్టర్‌ను ధ్వంసం చేసిన దుండగులు
### -రూ.2లక్షల అపహరణ

**తాండూరు, ఆగస్టు 21, ప్రభాతవార్త :** వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణంలోని మోర్ సూపర్ మార్కెట్‌లో చోరీ జరిగింది. గుర్తు తెలియని దుండగులు సెట్టర్‌ను ధ్వంసం చేసీ చోరీ చేశారు. రూ.2లక్షల నగదును అపహరించుకుపోయారు. ఈ సంఘటన సోమవారం ఉదయం వెలుగులోకి వచ్చింది. ఈ సంఘటన పట్టణంలోని పోలీస్టేషన్‌కు సమీపంలో ప్రధాన రోడ్డుపై చోటు చేసుకోవడం కలకలం రేపుతోంది. ఇందుకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పట్టణంలోని ఇందరిచౌక్ నుండి రైల్వేస్టేషన్ వెళ్లే ప్రధాన రోడ్డు మార్గంలోని పాత మున్సిపల్ కార్యాలయం పక్కన ఉన్న మోర్ సూపర్ మార్కెట్‌లో ఆదివారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు సెట్టర్ ధ్వంసం చేసి లోనికి ప్రవేశించి బిల్ కౌంటర్లలో ఉన్న రూ. 2లోల నగదును అపరించారు. సోమవారం ఉదయం సెట్టర్ ధ్వంసం చేసినట్లు గుర్తించిన నిర్వహకులు పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు సంగటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. సూపర్ మార్కెట్‌లోని సీసీపుటేజీని పరిశీలించగా ఇద్దరు గుర్తు తెలియని వ్యక్తులు ముసుగులు ధరించి చోరీకి పాల్పడినట్లు గుర్తించారు. సూపర్ మార్కెట్ మేనేజర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తు న్నట్లు సీఐ రాజేందర్‌రెడ్డి తెలిపారు.



చోరీ జరిగిన సూపర్ మార్కెట్

## దేశంలో సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ నెంబర్‌వన్

### -మంత్రి మల్లారెడ్డి
### -సంస్కృతి టౌన్‌షిప్‌లో రూ.70 లక్షల అభివృద్ధి పనులు



పోచారం మున్సిపల్ సంస్కృతి టౌన్‌షిప్‌లో ఆక్సిజన్ పార్కుకు శిలాఫలకం ఆవిష్కరించి ప్రారంభోత్సవం చేసిన మంత్రి మల్లారెడ్డి.

**ఘట్‌కేసర్ రూరల్, ఆగస్టు 21, ప్రభాతవార్త:**
దేశంలో ఎక్కడ లేని విధంగా సంక్షేమ కార్యక్రమాలతో పాటు అభివృద్ధి పనులు చేపడుతున్నామని రాష్ట్ర కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డి అన్నారు. పోచారం మున్సిపల్ పరిధిలోని 12 వ వార్డు సంస్కృతి టౌన్‌షిప్ కాలనీలో ఆదివారం దాదాపు 40 లక్షల నిధులతో ఏర్పాటు చేసిన ఆక్సిజన్ పార్కుకు ప్రారంభోత్సవంతో పాటు మరో 30 లక్షల నిధులతో నిర్మించే షాపింగ్ కాంప్లెక్సుకు మంత్రి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సంస్కృతి టౌన్‌షిప్‌లో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. టౌన్‌షిప్‌లో మంచి ఆహ్లాదకర వాతావరణం ఉండే విధంగా స్థానిక కౌన్సిలర్ బి. హరిప్రసాద్‌రావు కృషి చేయడాన్ని మంత్రి అభినందించారు. టౌన్‌షిప్‌లో దేవాలయ నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు గతంలో విరాళంగా అందజేసినట్లు మంత్రి వెల్లడించారు. కాలనీవాసులకు మంచి రోడ్లు, పార్కులతో పాటు షాపింగ్ కాంప్లెక్సు ఏర్పాటుకు తన వంతు సహకారం అందిస్తున్నట్లు తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వం దేశంలో ఎక్కడా లేని విధంగా అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు కొనసాగిస్తుందని అన్నారు. చైర్మన్ బి. కొండల్ రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో వైస్ చైర్మన్ రెడ్యానాయక్, కమిషనర్ వేమన రెడ్డి, స్థానిక కౌన్సిలర్ బి. హరిప్రసాద్‌రావు, చింతల రాజశేఖర్, మెట్టు బాల్‌రెడ్డి, ఎస్. రవీందర్, కో ఆప్షన్ మెంబరు ఎండీ. అక్రం అలీ, దాసరి శంకర్, ఏఈ. నరేశ్, నాయకులు బద్దం జగన్‌మోహన్ రెడ్డి, అబ్బువతి నర్సింహ, కేఎం. రెడ్డి, బి. రాజేశ్వర్ రెడ్డి, అర్జున్ యాదవ్, నల్లవెల్లి మురళి, ప్రగతి, ప్రతిభ, నాగేశ్వర్‌రావు, భగవాన్, ప్రేమ్ సాగర్‌రావు, రంగారెడ్డి, ప్రసాద్, బి. సత్తిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## భక్తి, శ్రద్ధలతో నాగులచవితి పూజలు



ఎదులాబాద్ భ్రమరాంబమల్లికార్జునస్వామి ఆలయంలో నాగదేవతకు వెండిశం తొడుగు ఏర్పాటు చేసిన వరదరాజులు

**ఘట్‌కేసర్, ఆగస్టు 21, ప్రభాతవార్త:**
ఘట్‌కేసర్ మండలంలో సోమవారం నాగులపంచమి పూజలు భక్తి, శ్రద్ధలతో నిర్వహించారు. శ్రావణమాసంలో నాగుల పంచమి సందర్భంగా మహిళలు ఆయా గ్రామాల్లో పుట్టలకు ఆవుపాలు పోసి ప్రత్యేక పూజలు చేశారు. ఎదులాబాద్‌లోని శ్రీభ్రమరాంబమల్లికార్జునస్వామి దేవాలయంలో అర్చకులు అంబారీపేట వరదరాజులు ఆధ్వర్యంలో లక్ష రుపాయల విలువైన వెండితో చేయించిన నాగపడిగెకు తొడుగును అందించారు. ఆలయ ధర్మకర్తల సమక్షంలో ఆయన నాగదేవత పడిగెకు వెండితో చేయించి ప్రత్యేక పూజలు నిర్వహించి ఏర్పాటు చేశారు. ఘట్‌కేసర్, శివారెడ్డిగూడ, కొండాపూర్, ఎదులాబాద్, ఎన్ఎఫ్‌సీనగర్, చౌదరిగూడ, మక్తా, ఘణాపూర్, మర్రిపల్లిగూడ తదితర గ్రామాల్లో మహిళలు నాగులపంచమి పర్వదినాన్ని సాంప్రదాయ బద్ధంగా చేసుకొని నాగదేవతను కొలిచారు.

## జిల్లాలో ముసాయిదా ఓటర్ల జాబితా ప్రదర్శన

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 21, ప్రభాతవార్త**
మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా పరిధిలోని ఐదు అసెంబ్లీ నియోజకవర్గాల ముసాయిదా ఓటర్ల జాబితాను మేడ్చల్ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అమోయ్ కుమార్ ప్రకటించారు. సోమవారం ముసాయిదా ఓటర్ల జాబితాను జిల్లాలో ప్రదర్శించారు. మేడ్చల్ నియోజకవర్గంలో 5,67,711మంది ఓటర్లు, మల్కాజ్‌గిరి నియోజకవర్గంలో 4,51,199మంది ఓటర్లు ఉన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో 6,39,548మంది ఓటర్లు ఉన్నారు. కూకట్‌పల్లి నియోజకవర్గంలో 4,32,810మంది ఓటర్లు ఉన్నారు. ఉప్పల్ నియోజకవర్గంలో 4,98,877మంది ఓటర్లు ఉన్నారు. జిల్లా వ్యాప్తంగ ఐదు అసెంబ్లీ నియోజకవర్గాల్లో 25,90,145మంది ఓటర్లు జిల్లా వ్యాప్తంగ ఉన్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు.

# కలెక్టరేట్ ఎదుట ఎస్ఎఫ్ఐ విద్యార్థుల ధర్నా

## -ముట్టడికి యత్నం..ఉద్రిక్తత..అరెస్టులు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 21, ప్రభాతవార్త**
మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ వద్ద ఎస్ఎఫ్ఐ విద్యార్థులు విద్యారంగ సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలంటూ ఆందోళన వ్యక్తం చేస్తూ ధర్నా చేసి కలెక్టరేట్ ముట్టడికి యత్నించటంతో పోలీసులు అడ్డుకున్నారు. సోమవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ వద్ద ఎస్ఎఫ్ఐ విద్యార్థి నాయకులు, విద్యార్థులు పెద్ద ఎత్తున చేరుకుని రాష్ట్ర ఎస్ఎఫ్ఐ కమిటీ పిలుపు మేరకు కలెక్టరేట్ ముట్టడికి దిగారు. అయితే వెంటనే పోలీసులు స్పందించి అడ్డుకుని ఎస్ఎఫ్ఐ విద్యార్థి నాయకులను వాహనాల్లో శామీర్‌పేట పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగ జిల్లా ఎస్ఎఫ్ఐ అధ్యక్ష,కార్యదర్శులు కార్తీక్, రాథోడ్ సంతోష్‌లు మాట్లాడుతూ రాష్ట్రంలో మూడున్నర ఏళ్ల నుంచి విద్యార్థుల స్కాలర్‌షిప్స్, ఫీజురియంబర్స్‌మెంట్స్ విడుదల చేయలేదని పెండింగ్‌లో పెట్టారని, అదే విధంగ గురుకులాలు, కెబివిపిలు, మోడల్ స్కూల్స్‌లోనూ సమస్యలు అధికంగ ఉన్నాయన్నారు. మెస్‌బిల్లులు కూడ విడుదల చేయటం లేదని వారు విమర్శించారు. యూనివర్సిటీలలో ఫీజులు పెంచి ఉన్నత విద్యకు దూరం చేస్తుందని ప్రైవేట్ కార్పోరేట్ విద్యాసంస్థల్లో భారీగ పెంచి ఫీజులను తగ్గించాలని, విద్యారంగంలో ఖాళీగ ఉన్న పోస్టుల భర్తీ తగ్గిన నిధులు కేటాయింపు, గురుకులాలకు సొంత భవనాలు నిర్మాణాలు చేయాలన్నారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని వారు డిమాండ్ చేశారు. సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థులకు గుడ్లు, పండ్లు, కూరగాయలు కూడ సరిగ్గా పెట్టలేదన్నారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో అనేక రకాల పోస్టులు భర్తీ చేయాలన్నారు. విద్యార్థుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించకుంటే ప్రగతిభవన్‌ను ముట్టడిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు సుమంత్, చంద్రకాంత్, కిరణ్, జిల్లా సహాయ కార్యదర్శిలు అరుణ్, వంశీ, జిల్లా కమిటీ సభ్యులు కార్తీక్, ఎండి అదిల్, ఎస్ఎఫ్ఐ నాయకులు ఎండి అలీ, ప్రసాద్, నిఖిల్, మహేశ్వర్, సతీష్, పవన్, తదితరులు పాల్గొన్నారు.



మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ ముందు ఎస్ఎఫ్ఐ విద్యార్థులు ధర్నా చేసి ముట్టడికి యత్నించటంతో పోలీసులు అడ్డుకుంటున్న దృశ్యం

# మేడ్చల్ బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా మంత్రి మల్లారెడ్డి

## -హర్షం వ్యక్తం చేసిన గులాబి శ్రేణులు



బిఆర్ఎస్‌లో చేరికల కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి మల్లారెడ్డి (ఫైల్‌ఫోటో)

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 21, ప్రభాతవార్త :** మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గ బిఆర్ఎస్ అభ్యర్థిగ సిట్టింగ్ ఎమ్మెల్యే,రాష్ట్ర మంత్రి మల్లారెడ్డికి సిఎం కెసిఆర్ బిఆర్ఎస్ టికెట్ ఖరారు చేశారు. సోమవారం శాసనసభ ఎన్నికల్లో పోటీ చేయటానికి బిఆర్ఎస్ అభ్యర్థులను సిఎం కెసిఆర్ ప్రకటించారు. దీనిలో మేడ్చల్ ఎమ్మెల్యే బిఆర్ఎస్ అభ్యర్థిగా మంత్రి మల్లారెడ్డికి బిఆర్ఎస్ టికెట్ ఖారారు చేశారు. దీంతో మేడ్చల్ నియోజకవర్గంలోని బిఆర్ఎస్ శ్రేణులు, నాయకులు అంత సంబరాలు జరుపుని హర్షం వ్యక్తం చేశారు. మంత్రి మల్లారెడ్డిని కలిసి పలువురు నాయకులు అభినందనలు తెలియజేశారు. మేడ్చల్ నుంచి మరో సారి ఎమ్మెల్యేగా మంత్రి మల్లారెడ్డి గెలుపు ఖాయమని ధీమాను వ్యక్తం చేశారు. ఇక ఎన్నికల ముందస్తు ప్రచారానికి టికెట్ ఖరారు దోహదపడనుందని బిఆర్ఎస్ నాయకులు పేర్కొంటున్నారు. ఇప్పటికే మంత్రి మల్లారెడ్డి మేడ్చల్ నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో, గ్రామాల్లో, మున్సిపాల్టీల్లో విస్తృతంగ పర్యటిస్తూ స్వంత నిధులతోనూ సిసి రోడ్లు, ఆలయాల నిర్మాణాలకు శ్రీకారం చుట్టటం జరిగింది. ఇక ఎన్నికల స్టంట్ ఆరంభమైనట్లు అని అంతా భావిస్తున్న సమయంలో ముందుగానే బిఆర్ఎస్ అభ్యర్థుల ఖరారు బిఆర్ఎస్ గెలుపునకు మంచి అవకాశం ఇచ్చారని పలువురు నాయకులు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు.

# అధికారుల పనితీరుపై ప్రజాప్రతినిధుల అసహనం

**-సమస్యలు పరిష్కారం కాని మండల సభ ఎందుకు..?**
**-నిధుల కేటాయింపు ప్రభుత్వ నిర్లక్ష్యం: ఎంపిపి**

**ఘట్‌కేసర్, ఆగస్టు 21, ప్రభాతవార్త:** ప్రభుత్వం స్థానిక సంస్థలకు నిధులు విడుదల చేయడంలో నిర్లక్ష్యధోరణి అవలంభిస్తుందని ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ మండల పరిషత్ సర్వసభ్య సమావేశం సోమవారం ఎంపిపి సుదర్శన్‌రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈసందర్భంగా ప్రజాప్రతినిధులు ఎజెండాలోని అంశాలతో పాటు ప్రజా సమస్యలపై అధికారులను నిలదీశారు. సభ ప్రారంభం కాగానే ఎంపిటిసి భాస్కర్‌రెడ్డి లేచి నిధులు మంజూరు చేయలేనిది సభ ఎందుకని అధికారులకు పలుసార్లు చెప్పినా సమస్యలు పరిష్కారం కావడం లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. పక్క మండలాల్లో హెచ్‌ఎండిఏ నుంచి ఎమ్మెల్యే నిధులు విడుదల చేయించగా మేడ్చల్‌లో మాత్రం నిధులు లేక ప్రజాప్రతినిధులు ఇబ్బందులు పడుతున్నారని విమర్శించారు. గృహలక్ష్మి పథకంపై అధికారులు గ్రామపంచాయతీలకు సమాచారం ఇవ్వలేదని, పేదలు ధరఖాస్తు చేసుకోవడానికి మూడు రోజుల సమయం ఇచ్చి ఇబ్బందులకు గురిచేశారని ప్రజాప్రతినిధులు తహశీల్దార్ కృష్ణను ప్రశ్నించగా నిరంతరం ధరఖాస్తులు స్వీకరిస్తామని ఇప్పటి వరకు 915 ధరఖాస్తులు అందాయని తెలిపారు. మొదటి విడతగా ఈనెల 12వ తేదీ వరకు అందిన ధరఖాస్తులను గ్రామాల్లో విచారణ జరుపుతున్నామని అర్హులను ఎంపిక చేస్తామన్నారు. గృహలక్ష్మి పథకానికి లబ్దిదారుల ఎంపిక గులాబి చొక్కాల ద్వారా జరుగుతున్నట్లు ప్రచారం చేస్తున్నారని సర్పంచ్ గోపాల్‌రెడ్డి ఆరోపించారు. అవుషాపూర్‌లో డబ్బులు వెచ్చించి అభివృద్ధి పనులు చేయగా బిల్లులు చెల్లించడంలో అధికారులు జాప్యం చేస్తున్నారని సర్పంచ్ కావేరి వాపోయారు. పల్లె దవాఖానాల్లో వైద్యులు అందుబాటులో ఉండటం లేదని ఈవిషయమై కలెక్టర్‌కు తెలియజేసినా మార్పు రాలేదని ఎంపిపి అసహనం వ్యక్తం చేశారు. మిషన్ భగీరథ ద్వారా నీరు ప్రజలకు సక్రమంగా సరఫరా కావడం లేదని, విద్యుత్ సమస్యలు ఎన్నిసార్లు చెప్పినా తీరడం లేదని, పాఠశాలలల్లో టీచర్ల కొరత, సమస్యలపై డిఈఓకు తెలియజేసినా ఫలితం లేదని ఆయన పేర్కొన్నారు. గత 4 సంవత్సరాలుగా మంత్రి మల్లారెడ్డి నిధులు అడుగుతారని మండల సభకు రావడం లేదని హెచ్‌ఎండిఏ నుంచి టీడీలు విడుదల చేయించడంలో ఆయన విఫలమయ్యారని దుయ్యబట్టారు. మండల సమావేశానికి 35 మంది అధికారులకు గాను 13 మంది మాత్రమే హజరు కావడం సరికాదని సమస్యలు ఏలా తీరుతాయని ప్రశ్నించారు. పల్లె దవాఖానాల్లో ప్రజలకు వైద్య సేవలు సరిగ్గా అందక ప్రైవేటుకు వెళ్తున్నారని ఎంపిపి అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈసమావేశంలో వైఎస్ ఎంపిపి కర్రె జంగమ్మ, ఎంపిడిఓ వై. అరుణ, తహశీల్దార్ జి.కృష్ణ, ఎంపిఓ నందకిషోర్, ఎంపిటీసీలు కొమ్మిడి శోభారాణి, పుల కంటి భాస్కర్‌రెడ్డి, నిరుడి రామారావు, కందుల సరళ, బొడ్డు వినోద, గట్టగల్ల రవి, సర్పంచులు కొంతం వెంకట్‌రెడ్డి, ఏనుగు కావేరి, కొమ్మిడి జలజ , బద్దం గోపాల్‌రెడ్డి, ఎంఈఓ శశిధర్, సూపరింటెండెంట్ పద్మలత, పశువైద్యాధికారులు పద్మిని, కాత్యాయిని, వైధ్యాధికారిణి శోభన, ఉద్యానవన అధికారిణి రేణుక, డిఆర్‌డిఏ ఏపీఎం తావుర్యానాయక్, ఏఇలు వెంకట్‌రెడ్డి, జగపతి, సతీష్, సత్యనారాయణరెడ్డి, ఏఈఓ జగదీష్, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



ఘట్‌కేసర్ మండల సభలో మాట్లాడుతున్న ఎంపిపి సుదర్శన్‌రెడ్డి

## కస్టోడియన్ భూములను కాపాడాలని కలెక్టర్‌కు ఫిర్యాదు

**మేడ్చల్, ఆగస్టు 21, ప్రభాతవార్త ః** మేడ్చల్ మున్సిపాలిటి పరిధిలోని అత్వెల్లి గ్రామంలో కస్టోడియన్ భూములను కాపాడాలని కోరుతూ మున్సిపల్ 1వ వార్డు కౌన్సిలర్ మానస శ్రవణ్ కుమార్ సోమవారం కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. అత్వెల్లి గ్రామ పరిధిలో కస్టోడియన్ భూములు ఇటీవల కబ్జాలకు గురై అన్యాక్రాంతమైయ్యాయని, అంతటితో ఆగకుండా రిజిస్ట్రేషన్‌లు కూడ జరిగాయని ఫిర్యాదులో పేర్కొన్నారు. పట్టించుకునే వారు లేక కబ్జాదారులు ఆడిందే ఆటగా మారిందని, ఈ భూములపై వెంటనే సర్వే నిర్వహించి వాటిని కాపాడాలని కోరారు.

## అర్హులైన పేదలకు డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లు కేటాయించాలి


తహశీల్దార్ కృష్ణకు 2బిహెచ్‌కె ధరఖాస్తులను అందజేస్తున్న బిజెపి నాయకులు

**ఘట్‌కేసర్, ఆగస్టు 21, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మండలం కాచవానిసింగారం గ్రామంలో అర్హులైన నిరుపేదలకు డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లు కేటాయించాలని బిజెపి నాయకులు కోరారు. ఘట్‌కేసర్ మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం బిజెపి మండలశాఖ అధ్యక్షులు చలువాది ప్రవీణ్ రావు ఆధ్వర్యంలో నాయకులు ఎంపిపి సుదర్శన్‌రెడ్డి సమక్షంలో తహశీల్దార్ కృష్ణను కలిసి ధరఖాస్తులు అందజేశారు. ప్రతాపసింగారంలో నిర్మించిన డబుల్‌బెడ్‌రూమ్ ఇళ్లు లబ్దిదారులకు కేటాయించకపోవడంతో ఇటీవల కాచవానిసింగారంలో ఇళ్లులేని నిరుపేదల నుంచి బిజెపి నాయకులు ధరఖాస్తులను స్వీకరించారు. ఈమేరకు పేదల నుంచి అందిన 2బిహెచ్‌కె ధరఖాస్తులను తహశీల్దార్‌కు ఇచ్చారు. ఈకార్యక్రమంలో ఎంపిటిసి శోభారాణి, మండల ప్రధానకార్యదర్శి కొటగిరి ప్రభంజన్‌గౌడ్, నాయకులు బసవరాజుగౌడ్, కాచవానిసింగార ం గ్రామ అధ్యక్షులు అశోక్, సాయిలు పాల్గొన్నారు.

## దమ్మాయిగూడ మున్సిపాలిటీని మంత్రి సొంత నిధులతో అభివృద్ధి చేస్తా


సీసీ రోడ్డు పనులను పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్మన్ వసుపతి ప్రణీత శ్రీకాంత్‌గౌడ్

**కీసర, ఆగస్టు21, ప్రభాతవార్తః** దమ్మాయిగూడ మున్సిపాలిటీని మంత్రి తన సొంత నిధులతో అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారని మున్సిపల్ చైర్మన్ వసుపతి ప్రణీత శ్రీకాంత్‌గౌడ్ అన్నారు. సోమవారం మున్సిపాలిటీ పరిధిలోని 5వ వార్డులో సీసీ రోడ్డు పనులను కౌన్సిలర్ కొత్త సురేఖ భాస్కర్‌గౌడ్‌తో కలిసి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ సీసీ రోడ్డు పనులు నాణ్యతగా వేగవంతంగా పూర్తిచేయాలని సూచించారు. కౌన్సిలర్‌లు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ ప్రజల సమస్యలను పరిష్కరించాలని ఆమెకోరారు. ప్రజాప్రతినిధులు ప్రజల నమ్మకంతో పనిచేయాల న్నారు. నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజలకు కావా ల్సిన మౌళిక సదుపాయాలు కల్పించాలని ఆయన కోరారు. దశల వారిగా అన్ని వార్డుల్లో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు.

## విద్యార్థులు ఉన్నత చదువులు చదవాలి



విద్యార్థులకు ఆర్టీసి బస్ పాసులను అందజేస్తున్న సర్పంచ్ ఆకిటి మహేందర్‌రెడ్డి

**కీసర, ఆగస్టు21, ప్రభాతవార్తః** విద్యార్థులు ఉన్నత చదువులు చదవాలని సర్పంచ్ ఆకిటి మహేందర్‌రెడ్డి అన్నారు. సోమవారం గోదుమకుంట గ్రామ పంచాయతీ పరిధిలోని కుందన్‌పల్లి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు తన సొంత నిధులతో ఆర్టీసి బస్ పాసులను అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలన్నారు. విద్యార్థులు తన వంతు సహయం ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కుషాయిగూడ డిపో మేనేజర్ చంద్రశేఖర్, వార్డు సభ్యులు పుట్ట బాలరాజుగౌడ్, బస్సు కండక్టర్ రాఘవేంద్రరావు, శ్రీనివాస్, సాయి, హరీష్, లక్ష్మయ్య, శ్రావణ్, విబిఏ శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణతోనే మాదిగ జాతికి మేలు

**-ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగ**

**కొడంగల్ రూరల్, ఆగస్టు 21 ప్రభాతవార్తః** ఎస్సీ వర్గీకరణ సాధనతోనే మాదిగ జాతికి మేలు జరుగుతుందని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ అన్నారు. సోమవారం ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు సోమశేఖర్ ఆధ్వర్యంలో కొడంగల్ పట్టణంలోని కేఎస్‌వీ ఫంక్షన్ హాలులో నిర్వహించిన సన్నాహక సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. గత 19 ఏళ్లుగా ఎస్సీ వర్గీకరణ కోసం పోరాటం చేస్తున్నా అమలుకు నోచుకోవడం లేదన్నారు. వర్గీకరణ కోసం అన్నీ రాజకీయ పార్టీలకు మద్దతు తెలిపినా పట్టించుకోలేదన్నారు. 1999లో ఎస్సీ వర్గీకరణ జరిగి ఐదేళ్ల పాటు అమలులో ఉండగా 2004లో సుప్రీం కోర్టులో కేసు వేయడంతో నిలిచిపోయిందన్నారు. ఎస్సీ వర్గీకరణ అమలులో ఉండగా 5 ఏళ్లలో 20 వేల ఉద్యోగాలు వస్తే గత 50 ఏళ్లలో కేవలం 22 వేల ఉద్యోగాలు వచ్చాయని ఆయన గుర్తు చేశారు. ఎస్సీ వర్గీకరణ సాధనే ధ్యేయంగా త్వరలో హైదరాబాద్‌లో తలపెట్టిన మాదిగల విశ్వరూప సభతో తమ సత్తా నిరూపిస్తామని తెలిపారు. సమావేశంలో ఎమ్మార్పీఎస్ కొడంగల్, వికారాబాద్ నియోజవకర్గాల నాయకులు కోళ్ల శివ, ఆనంద్, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ

# అంగరంగవైభవంగా గోదారంగమన్నార్ రథోత్సవం

**-పాల్గొన్న మంత్రి, ప్రముఖులు, భక్తులు**

**ఘట్‌కేసర్, ఆగస్టు 21, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మండలం ఎదులాబాద్‌లో సోమవారం రాత్రి గోదారంగమన్నార్ నాయకస్వామి విమాన రథోత్సవం వైభవంగా జరిగింది. బ్రహ్మోత్సవాలో భాగంగా ప్రతియేటా శ్రావణమాసంలో నాగులపంచమి రోజున స్వామి జాతర, రథోత్సవం నిర్వహించడం అనవాయితీగా వస్తోంది. జాతర సందర్భంగా గ్రామంలో పండగ వాతావరణం నెలకొంది. పలువురు రాజకీయ ప్రముఖులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, భక్తులు పెద్దసంఖ్యలో విచ్చేసి ఆలయంలో అండాల్ అమ్మవారిని, రంగనాయకస్వామిలను దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ప్రాంగణంలో ప్రత్యేకంగా పూలు, విద్యుత్ లైట్లతో అలంకరించిన స్వామి రథానికి రాష్ట్ర కార్మికశాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి పూజ చేసి కొబ్బరికాయ, గుమ్మడికాయలు కొట్టి ప్రారంభించారు. భక్తుల గోవిందనామ స్మరణ, కేరళ సాంప్రదాయ వాయిద్యాల శబ్దాలు, మిరుముట్లుగొలుపే లైట్లు, కళాకారుల నృత్యాలతో రథోత్సవం వేడుకగా కొనసాగింది. ఆలయ శంశపారంపర్య ధర్మకర్తలు మంత్రితో పాటు ప్రజాప్రతినిధులు, నాయకులను శాలువాలతో సన్మానించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. మేడ్చల్, హైదరాబాద్, రంగారెడ్డి, యాదాద్రి, నల్లగొండ, సిద్దిపేట్‌ల జిల్లాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. జాతర సందర్భంగా ఘట్‌కేసర్ పోలీసులు వాహనాల నియంత్రణ చర్యలు చేపట్టి గట్టి మల్కాజ్‌గిరి ఏసీపీ నరేశ్‌రెడ్డి పర్యవేక్షణలో ఘట్‌కేసర్ సీఐ మహేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమంలో మేడ్చల్ జడ్పీచైర్మన్ మలిపెద్ది శరత్‌చంద్రారెడ్డి, సీఎంఆర్ హెల్త్‌సిటి చైర్మన్ చామకూర భద్రారెడ్డి, ఘట్‌కేసర్ ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డి, మేయర్ కావ్య, టీపీసీసీ ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేశ్‌యాదవ్, సీనియర్ అధికార ప్రతినిధి సింగిరెడ్డి హరివర్ధన్‌రెడ్డి, మేడ్చల్ ఇంచార్జ్ సింధూజ రాణి, తరుణ్‌గౌడ్, మున్సిపల్ వైస్‌చైర్మన్ పలుగుల మాధవరెడ్డి, ఆర్‌బిఎస్ సమన్వయకర్త కొంతం అంజిరెడ్డి, జిల్లా సభ్యులు దొంకెన బిక్షపతిగౌడ్, చిలుగూరి మంకయ్య, మాజీ ఎంపిపి బండారి శ్రీనివాస్‌గౌడ్, సర్పంచ్ కాలేరు సురేశ్, సర్పంచ్ బద్దం గోపాల్‌రెడ్డి, మేడ్చల్ బిబ్లాక్ అధ్యక్షులు వేముల మహేశ్‌గౌడ్, మాజీ సర్పంచ్ బట్టె శంకర్, ఎంపిటిసిలు కందుల సరళ, గట్టగల్ల రవి, మేకల నర్సింగ్‌రావు, ఉపసర్పంచ్ ఉప్పు లింగేశ్వరరావు, మాజీ ఎంపిటిసి కందుల కుమార్, మంకం రవి, మండల బీఆర్‌ఎస్ అధ్యక్షులు ఎన్.రమేశ్, ప్రధాన కార్యదర్శి పన్నాల కొండల్‌రెడ్డి, సొసైటీ డైరక్టర్లు, చందుపట్ల ధర్మారెడ్డి, గ్యార వెంకటేశ్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కర్రె రాజేశ్, మాజీ ఉపసర్పంచ్ అకిటి సుధాకర్‌రెడ్డి, కీసరగుట్ట డైరక్టర్ మెరుగు మాజీ నరేశ్‌గౌడ్, గ్రామ బీఆర్‌ఎస్ అధ్యక్షులు అల్లం శంకర్, వార్డుసభ్యులు అంజనేయులు, శ్రీనివాస్, గణేశ్, రాంచందర్, ఆలయ ధర్మకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## ముసాయిదా ఓటర్ల జాబితా ప్రదర్శన


తూంకుంటలోని మున్సిపల్ కార్యాలయంలో ముసాయిదా ఓటర్ల జాబితాను నోటీస్‌బోర్డుపై ఏర్పాటు చేసి పాల్గొన్న మేనేజర్ శ్రావణ్‌కుమార్, సిబ్బంది

**శామీర్‌పేట, ఆగస్టు 21, ప్రభాతవార్త** తూంకుంట మున్సిపాల్టీ కార్యాలయంలో ముసాయిదా ఓటర్ల జాబితాను నోటీస్‌బోర్డుపై ఏర్పాటు చేసినట్లు, ఏమైనా ఆక్షేపణలు ఉంటే సవరించుకోవటానికి బిఎల్‌ఓలను సంప్రదించాలని తూంకుంట మున్సిపల్ కమిషనర్, సహాయ ఎన్నికల అధికారి డి.జైతురామ్ సూచించారు. సోమవారం శామీర్‌పేట మండలం తూంకుంట పురపాలక సంఘం కార్యాలయంలో ముసాయిదా ఓటర్ల జాబితానే నోటీస్‌బోర్డుపై అధికారులు ఏర్పాటు చేశారు. ఓటర్ల జాబితాలో ఏమైనా సవరణలు ఉంటే వెంటనే బిఎల్‌ఓలను సంప్రదించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ శ్రావణ్‌కుమార్, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి మల్లారెడ్డికి బిఆర్‌ఎస్ టికెట్ ఖరారు పట్ల హర్షం


మంత్రి మల్లారెడ్డికి బిఆర్‌ఎస్ టికెట్ ఖరారు పట్ల మంత్రిని కలిసి హర్షం వ్యక్తం చేసిన మండల బిఆర్‌ఎస్ నాయకుల దృశ్యం

**శామీర్‌పేట, ఆగస్టు 21, ప్రభాతవార్త** మేడ్చల్ ఎమ్మెల్యే, రాష్ట్ర మంత్రి సిహెచ్ మల్లారెడ్డికి మేడ్చల్ నుంచి మరోసారి ఎన్నికల్లో పోటీ చేయటానికి బిఆర్‌ఎస్ టికెట్ ఖారారు చేయటం పట్ల శామీర్‌పేట మండల బిఆర్‌ఎస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. సోమవారం సాయంత్రం ఆయనను కలిసి మంత్రి మల్లారెడ్డిని సన్మానించి అభినందనలు తెలిపారు. సిఎం కెసిఆర్ మంత్రి మల్లారెడ్డికి బిఆర్‌ఎస్ టికెట్ ఖారారు చేయటం పట్ల నాయకులు దన్యవాదాలు తెలిపారు. దీనిలో మండల బిఆర్‌ఎస్ నాయకులు వంగ వెంకట్‌రెడ్డి, బి.నర్సింహ్మారెడ్డి, సర్పంచు మోహన్‌రెడ్డి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆహ్లాదకరంగా ధారుర్ పోలీస్ స్టేషన్

**-పచ్చటి చెట్లతో వనందనైనా వాతావరణం**
**-దశబ్ధాకాలంగా జరగని కార్యక్రమాలు**
**-ఎస్ఐ సంతోష కుమార్ నేతృత్వంలో సుందరికరణ పనులు**

**ధారుర్ ఆగస్టు21, ప్రభాతవార్త :** ఒకప్పుడు ధారుర్ పోలీస్ స్టేషన్ అంటేనే కంపు కంపుగా..కళతప్పిగా పోలీస్‌స్టేషన్‌గా ఉండేది. స్టేషన్‌కు వెళ్లే కనీసం కూర్చునే పరిస్థితులు లేకుండా ఉండేది ఇదంతా ఒకప్పుడు అని చెప్పుకోవచ్చు ఎస్ఐ సంతోష్ కుమార్ బాధ్యతలు స్వీకరించిన తర్వాత పోలీస్ స్టేషన్ రూపురేఖలు మారిపోయాయి. సబ్ డివిజన్ పరిధిలో ఇతర పోలీస్ స్టేషన్‌లో లేనివిధంగా సుందరికరణ పనులు ఎస్ఐ సంతోష్ కుమార్ చేపడుతున్నారు.

**పిఎస్ ఆహ్లాదకరమైన వాతారణం**

పోలీస్ స్టేషన్‌లో ఆహ్లాదకరమైన వాతావరణం అందించేందుకు ఎస్ఐ సంతోష్ కుమార్ వడివడిగా అడుగులేసి...సుందరికరణ పనులు పూర్తి చేయించారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితులకు ప్రశాంతమైన వాతావరణం అందుతుంది. సర్కిల్ ఆఫీస్ ఇక్కడే ఉండటంతో పోలీస్ స్టేషన్‌ను ఇప్పటికే పలు పనులను పూర్తి చేశారు. స్టేషన్‌లో సిసి రోడ్డు, చెట్లు నాటడం, పిఎస్ చుట్టు ఫెన్సింగ్ ఏర్పాటు చేశారు. ఒకప్పుడు సిఐ గది ఇరుకుగా ఉండేది, నూతనంగా సర్కిల్ ఆఫీస్ గదిని ఏర్పాటు చేయడం ,ప్రత్యేక క్యాబిన్ చేయడం ద్వారా ఎంతో మేలవుతుంది. స్టేషన్‌కు వచ్చే బాధితులకు ఆహ్లాదకరమైన వాతావరణం అందుతుంది.

**ప్రతి నిత్యం...పరిరక్షణ**

ప్రజలకు మాత్రమే భద్రతను కల్పించడమే కాదు పర్యావరణాన్ని పరిరక్షించేందుకు పచ్చటి వనాలను తీర్చిదిద్దేందుకు ముందున్నామని చెప్పుకునేందుకు అనునిత్యం ప్రతి మొక్క పరిరక్షణ కోసం ఎస్సై సంతోష్ కుమార్ దోహదపడుతున్నారు. ప్రతి మొక్కను ప్రత్యేకంగా రక్షణ కల్పించడం ద్వారా ఇప్పుడు అందులో ఉన్న మొక్కలు చూపరులను ఆకట్టుకుంటున్నాయి.



**భారీ మార్పులు వచ్చాయి**
**-అవుసుపల్లి అంజయ్య**

పోలీస్ స్టేషన్ ఒకప్పటికి ఇప్పటికి చాలా మారింది. అప్పుడు కనీస సౌకర్యాలు కూడా లేవు. పోలీస్ స్టేషన్‌లో మొక్కలు పెంచి, పచ్చటి పోలీస్ స్టేషన్‌గా తీర్చిద్దారు. వచ్చిన వారికి కూర్చొని మాట్లాడుకోవడానికి చెట్ల కింద ఏర్పాటు చేశారు. పోలీస్ స్టేషన్‌లో ఇంత భారీ మార్పులు వస్తాయని అనుకోలేను.

**పచ్చధనంతో ప్రశాంత వాతావరణం**
**-ఎస్సై సంతోష్ కుమార్**

పచ్చదనంతో ప్రశాంత వాతావరణం ఉంటుందని అంటున్నారు. ఎస్సై సంతోష్ కుమార్ ఆయన వార్తతో మాట్లాడుతూ...చెట్ల నీడన చేరితే మన అలసట తీరుతుంది. పచ్చ చెట్లు ఆహ్లాదాన్నిస్తాయి. ఆలోచనలపై సానుకూల ప్రభావం చూపుతాయని భాద, కోపం, ఆవేశంతో ఎన్నో గ్రామాల నుంచి వచ్చే ప్రజలకు ఆహ్లాద వాతావరణంలో మంచి ఆలోచనలు ,మనుషుల్లో మార్పు రావడానికి ఇక్కడి పచ్చదనం కొంత దోహదపడుతోందని అన్నారు. ఉన్నత అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు సహకారంతోనే పోలీస్ స్టేషన్ అభివృద్ధి పనులను తీర్చిదిద్దాము. త్వరలోనే మరిన్ని సదుపాయాలను కల్పిస్తాను, పోలీస్ స్టేషన్ అభివృద్ధి పనులను సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు.

## సిఎం పర్యటనకు పటిష్టమైన పోలీసు బందోబస్తు

**-జిల్లా ఎస్పీ రోహిణి ప్రియదర్శిని**

**మెదక్ అర్బన్, ఆగస్టు 21 ప్రభాతవార్త:** మెదక్ జిల్లా కేంద్రంలో ఈ నెల 23వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రశేఖరరావు పర్య టించి నూతనంగా నిర్మించిన జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయం, సమీకృత కలెక్టర్ కార్యాలయాల సముదాయం, బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయం భవనాలను ప్రారం భించనున్న నేపథ్యంలో జిల్లా ఎస్పీ రోహిణి ప్రియదర్శిని పర్యవేక్షణలో పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. సెక్టార్ల వారిగా ఇంచార్జి అధికారులను నియమించి పోలీసు లైజనింగ్ ఆఫీసర్‌గా జిల్లా అదనపు ఎస్పీ అడ్మిన్ మహేందర్ ఏర్పాట్లను పరిశీలించనున్నారు. మెదక్‌లో సిఎం కెసిఆర్ పర్యటన సందర్భంగా ట్రాఫిక్ నియంత్రణలో భాగంగా మెదక్‌లో, పట్టణంలోకి వచ్చే మార్గాల్లో ట్రాఫిక్ ఆంక్షలు అమలులో ఉంటాయని, అలాగే ముఖ్యమంత్రి పర్యటన మార్గలో ఆంక్షలు ఉంటాయని, ఆ సమయంలో ఆ మార్గలో వెళ్లే వాహనాలను ముందుగా ఏర్పాటు చేసిన వేరే మార్గాల మీదుగా తరలిస్తామని జిల్లా ఎస్పీ రోహిణి ప్రియదర్శిని తెలిపారు. కావున భారీ వాహనాలకు మెదక్ పట్టణంలోకి అనుమతి లేదని, అలాగే ప్రజలు, వాహనదారులు పోలీసులకు సహకరించి ట్రాఫిక్ నియమాలను పాటించాలని కోరారు.

## నర్సాపూర్ బిఆర్‌ఎస్ టికెట్ పెండింగ్‌తో నేతల్లో ఉత్కంఠ

**నర్సాపూర్, ఆగస్టు 21, ప్రభాతవార్త:** నర్సాపూర్ నియోజకవర్గ బిఆర్‌ఎస్ టికెట్టును పెండింగ్‌లో పెట్టినందున ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలోని నాయకుల్లో ఉత్కంఠ నెలకొంది. సోమవారం ఉదయం క్యాంపు కార్యాలయానికి ఎమ్మెల్యే మదన్‌రెడ్డి చేరుకోగా నాయకులు పెద్ద ఎత్తున తరిలివచ్చారు. నర్సాపూర్ టికెట్‌ను ఎందుకు కేటాయించడం లేదని పలువురు చర్చించుకుంటున్నారు. అటు తర్వాత కొద్ది సేపటికి రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీతారెడ్డి అక్కడికి చేరుకొని ఎమ్మెల్యే మదన్‌రెడ్డితో కలిసి క్యాంపు కార్యాలయంలో ఉన్నారు. బిఆర్‌ఎస్ టికెట్ల కేటాయింపుపై సిఎం కెసిఆర్ ప్రకటన మధ్యాహ్నం 2.30 గంటలకు ఉండటంతో అప్పటివరకు వారు నిరీక్షించారు. సిఎం కెసిఆర్ ప్రెస్‌మీట్ అనంతరం టికెట్లు ఖరారు చేయడంలో నర్సాపూర్ అసెంబ్లీ స్థానంతోపాటు నాలుగు స్థానాలను పెండింగ్‌లో ఉంచడం జరిగింది. రాష్ట్రమంతటా అన్ని నియోజకవర్గాల్లో టికెట్లు కేటాయించగా నర్సాపూర్ టికెట్టును కేటాయించకపోవడం పట్ల నాయకులందరు అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ నెల23 న మెదక్ లో సిఎం కెసిఆర్ బహిరంగ సభ ఉన్నందున నర్సాపూర్ అసెంబ్లీ సీటు వాయిదా వేయడం చేశారంటు పలువురు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మదన్‌రెడ్డి మాట్లాడుతూ అధిష్టాణం అభీష్టం మేరకు నడుచుకుంటానని సిఎం కెసిఆర్ ఏది చెబితే అది చేస్తానని అన్నారు. చివరి వరకు వేచి చూస్తామని ఎవరికి టికెట్టు వచ్చినా పార్టీ కోసం పని చేస్తానని సిఎం కెసిఆర్ వెంటే ఉంటానని పార్టీ కోసం పని చేస్తానని ఆయన వెల్లడించారు. ఈ మేరకు మొదటగా ఈ నెల 23 న జరిగే సిఎం కెసిఆర్ భహిరంగ సభను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే మదన్‌రెడ్డి నాయకులకు కార్యకర్తలకు పిలుపునిచ్చారు

## నాగుల పంచమి సందర్భంగా దేవాలయాలకు పోటెత్తిన భక్తులు

**మెదక్ అర్బన్, ఆగస్టు 21 ప్రభాతవార్త:** నాగుల పంచమి సందర్భంగా మహిళలు పెద్దఎత్తున మెదక్ పట్టణంలోని కట్ట కింద హనుమాన్ పుట్ట వద్ద పాలు పోసి, పాదాలు వదిలి నాగదేవతను పూజించారు. అలాగే అనేక దేవాలయాల్లోనూ భక్తులు పెద్దఎత్తున దర్శనాలు చేసుకున్నారు.

## ప్రత్యేక చిత్రాలను పంచుకోవడానికి ఆహ్వానం

**శామిర్ పేట ఆగస్టు21, ప్రభాతవార్త :** ఆసక్తిగా ఎదురుచూస్తున్న తన ఫోటోగ్రఫీ పోటీ ఎర్త్ ఇన్ ఫోకస్ మూడవ ఎడిషన్‌ను సోనీ బిబిసి ప్రారంభించింది. ప్రతి ఛాయాచిత్రం ఆక ట్టుకునే కథను చెబుతుందనే నమ్మకంతో ఈ సంవత్సరం థీమ్ ప్రైడ్ ఆఫ్ ఇండియా పేరుతో వాస్తుశిల్పం, సంస్కృతులు, వ్యక్తుల గొప్ప చిత్రణను వేడుక చేస్తోంది. ఎర్త్ ఇన్ ఫోకస్ అన్ని స్థాయిల ఫోటోగ్రాఫర్‌లను వన్యప్రాణులు, పోర్ట్రెయిట్‌లు, స్మారక చిహ్నాల ఉపవిభాగాలలో పాల్గొనడానికి, వారి ప్రత్యేక దృక్కోణాలను పంచుకోవడానికి ఆహ్వానిస్తోంది. ఆగస్టు21న ప్రారంభమై, నెల రోజుల పాటు జరిగే ఈ పోటోలో ప్రజలు సమర్పించిన వాటిలో తమకు ఇష్టమైన ఫోటోలకు ఓటు వేయవచ్చు. ఈ పోటీకి బర్డ్ వాచర్ ఉష్ణమండల పక్షుల ఫోటోగ్రఫీలో ప్రత్యేకతో అవార్డులు గెలుచుకున్న ఫోటోగ్రాఫర్ అయిన సుప్రిత్ సాహూ న్యాయనిర్ణేతగా వ్యవహరిస్తారని వెల్లడించింది.

# రాష్ట్రంలో రాబోయే ఎన్నికల్లో బిజెపి గెలుపు ఖాయం


ఎమ్మెల్యే ప్రవాస్ మోజన సమావేశంలో మాట్లాడుతున్న మహారాష్ట్ర జింటూరు ఎమ్మెల్యే మేఘన సరోకే బోర్డికర్

**కీసర, ఆగస్టు21, ప్రభాతవార్తః** రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి గెలుపు ఖాయమని మహారాష్ట్ర జింటూరు అసెంబ్లీ ఎమ్మెల్యే మేఘన సరోకే బోర్డికర్ అన్నారు. సోమవారం నాగారం మున్సిపాలిటీ పరిధిలోని మారుతీ గార్డెన్స్‌లో " ఎమ్మెల్యే ప్రవాస్ యోజన" సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆమే మాట్లాడుతూ మేడ్చల్ నియోజకవర్గంలో బిజెపి పార్టీ ఎంతో పటిష్టంగా ఉన్నద ని, కేసీఆర్ ప్రభుత్వం ఎన్నో అవినీతికి పాల్పడి వాటి అన్నింటిని ప్రజాక్షేత్రంలోకి తీసుకెళ్లి ప్రజలకు అవగాహన కల్పించాలని తెలియజేశారు. మనం ఎప్పుడైనా అవినీతిని ప్రశ్నిస్తేనే స్థానికంగా మనం ప్రజల పట్ల మనకు విశ్వాసం మన పైన ఏర్పడుతుందని ఈ దురఅ హంకార ప్రభుత్వాన్ని రూపుమాపేందుకు ప్రతి ఒక్క బీజేపి కార్యకర్త నడుం బిగించాలని వారు ఉద్ఘాటించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన పథకాలు దేశ అభివృద్ధి కోసం దేశ సంరక్షణ కోసం ఉంటాయని పేర్కొన్నారు. వారిని సూర్తిగా తీసుకుని మనం మన నియోజకవర్గంలో నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన పథకాలను కింది స్థాయిలోకి తీసుకెళ్లి వారికి అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు కొంపల్లి మోహన్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి జిల్లాల తిరుమల్‌రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ అమరం మోహన్‌రెడ్డి, బోగారం ఎంపిటిసి సింగిరెడ్డి వెంకట్‌రెడ్డి, జిల్లా కార్యదర్శులు శ్యాం సుందర్‌శర్మ, రవీందర్‌గౌడ్, జిల్లా కిసాన్‌మోర్చ అధ్యక్షులు ఏనుగు రాజిరెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్ బుదవరం లక్ష్మీ, మున్సిపల్ అధ్యక్షులు వేణుగోపాల్, దమ్మాయిగూడ అధ్యక్షులు నాగమల్లారెడ్డి, వివిద మున్సిపాలిటీల పదాధికారులు, శక్తి కేంద్రం ఇంచార్జిలు బూతు అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తీజ్ వేడుకలు


తీజ్ వేడుకలలో మాజీ ఎంపీపీ జైపాల్‌నాయక్

**మాడ్గుల, ఆగస్టు21, ప్రభాతవార్త:-** మాడ్గుల మండలంలోని జర్పుల తాండలో ఘనంగా తీజ్ వేడుకలు నిర్వహించారు. గిరిజనలు తన ఆరాధ్య దైవం అయిన సేవాలాల్, జగదాంబ అమ్మవార్లుకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గిరిజన సాంప్రదాయ నృత్యాలతో ఆడి పాడారు. అనంతరం తొమ్మిది రోజుల క్రితం కుదుళ్లలో గోధుమ విత్తనాలు మొలకెత్తిన బుట్టలను యువతుల తలపై ధరించి ఊరేగింపుగా వెళ్లి నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జర్పుల హీరాదేవిజైపాల్‌నాయక్, మాజీ ఎంపిపి జైపాల్‌నాయక్, విజయ్‌కుమార్‌నాయక్, లక్యనాయక్, బధ్యనాయక్, రాజునాయక్, బాలునాయక్, శ్రీను, జాని, జమీల్, రాములు పాల్గొన్నారు.

## జిల్లాలో ఎన్నికలకు రాజకీయ నాయకులు సహకరించాలి

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 21, ప్రభాతవార్త :** జిల్లాలో ఎన్నికలకు సంబంధించి అన్ని విషయాల్లో రాజకీయ పార్టీల నాయకులు సహకరించాలని, ఎన్నికల ముసాయిదా జాబితాలపై సమీక్షించటం జరిగిందని మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలోని జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి, డిఆర్‌ఓ హరిప్రియలతో కలిసి ఎన్నికల రిటర్నింగ్ అధికారుల, రాజకీయ పార్టీల నాయకులతో సమావేశంను నిర్వహించారు. ఈ సందర్భంగ ఆయన మాట్లాడుతూ ఆగస్టు 21నుంచి 2023అక్టోబరు 19వ తేదీ వరకు ప్రచురణలో భాగంగ ఏమైనా అభ్యంతరాలు, వాదనలు ఉన్నట్లైతే తెలియజేయాలన్నారు. ఈ నెల 26, 27తేదీల్లో, వచ్చె నెల 2, 3తేదీలలో స్పెషల్ క్యాంపులు నిర్వహించనున్నట్లు వివరించారు. అభ్యంతరాలు, మార్పులు, చేర్పులు ఉంటే వినియోగించుకోవాలన్నారు. సెప్టెంబరు 28న ముగించటం జరుగుతుందన్నారు. అక్టోబరు 4న ప్రచురించటం జరుగుతుందని, ఎన్నికల కమిషన్ సూచనల మేరకు నియోజకవర్గాల్లో పోలింగ్ కేంద్రాల మార్పులు, చేర్పులు, చేయటంలో అవసరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సమావేశంలో రాజకీయ నాయకులు, ఎన్నికల రిటర్నింగ్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రాజేంద్రనగర్‌పై బిజెపి జెండా ఎగురవేస్తాం

**-కర్ణాటక ఎమ్మెల్యే గోపాలయ్య**



**శంషాబాద్ ఆగస్టు21,ప్రభాతవార్త :**
తెలంగాణ రాష్ట్రంలో బిజెపికి అనుకూలమైన వాతావరణం ఉన్నదని రాబోయే ఎన్నికల్లో రాజేంద్రనగర్ నియోజకవర్గంలో బిజెపి జెండా ఎగురవేయాలని కర్ణాటక మహాలక్ష్మి వెంచర్ ఎమ్మెల్యే గోపాలయ్య పేర్కొన్నారు.ఎమ్మెల్యే ప్రభాస్ యోజన కార్యక్రమంలో భాగంగా రెండవ రోజు శంషాబాద్‌లోని బేగం ఫంక్షన్ హాల్‌లో జరిగిన రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని శంషాబాద్‌లోని బేగం ఫంక్షన్ హాల్‌లో జరిగిన రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని శంషాబాద్ మండల మున్సిపల్ స్థాయి ముఖ్యనాయకులు సమావేశానికి హాజరైన ఆయన మాట్లాడుతూ...నరేంద్రమోడీ నాయకత్వంలో భారత దేశం అభివృద్ధి పథంలో నడుస్తున్నదని పేర్కొన్నారు.తెలంగాణలో కూడా బిజెపి ప్రభుత్వం అధికారంలోకి రావాలని ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు.పార్టీ విజయం కోసం నాయకులు కార్యకర్తలు అనుసరించాల్సిన వ్యూహాలను సలహాలు సూచనలను ఆయన నాయకులకు అందజేశారు.సమావేశానికి విచ్చేసిన గోపాలయ్యను బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బుక్క వేణుగోపాల్ శాలువాతో సన్మానించి స్వాగతం పలికారు.కార్యక్రమం బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డాక్టర్ ప్రేమ్ రాజ్ నియోజకవర్గం నాయకులు వై శ్రీధర్, అసెంబ్లీ కన్వీనర్ మల్లేష్ యాదవ్,కొమురయ్య,నందకిషోర్ ,నాన్న వాళ్ల కుమారి యాదవ్,వేణురెడ్డి,సునిగంటి సిద్ధులు,దేవేందర్ ,కొలను గురువారెడ్డి,చంద్రయ్య,మునగాల రాజిరెడ్డి,మహిపాల్ రెడ్డి, బుక్క ప్రవీణ్,కనకమామిడి కిట్టు,మండే కుమార్ యాదవ్,కట్ట వెంకటేష్ గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

## హెచ్‌ఆర్‌సి జిల్లా కో ఆర్డినేటర్‌గా కోలన్ గోవింద్‌రెడ్డి



మానవ హక్కుల పరిరక్షణ సంస్థ రంగారెడ్డి జిల్లా కో ఆర్డినేటర్‌గా ఏకగ్రీవంగా ఎన్నికైన కోలన్ గోవింద్‌రెడ్డిని సన్మానిస్తున్న గ్రామస్తులు

**శంకర్‌పల్లి, ఆగస్టు 21 ప్రభాతవార్త:**
మానవ హక్కుల పరిరక్షణ సంస్థ రంగారెడ్డి జిల్లా కో ఆర్డినేటర్‌గా శంకర్‌పల్లికి చెందిన ప్రముఖుడు కోలన్ గోవింద్‌రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని హెచ్‌ఆర్సీ సంస్థ ప్రతినిధులు తెలిపారు. ఈ సందర్భంగా కాలనీవాసులు అందరు గోవింద్‌రెడ్డిని శాలువాతో సత్కరించి పూలమాలలు వేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గోవింద్‌రెడ్డి మాట్లాడుతూ దేశంలో ప్రతి ఒక్కరూ సమానంగా జీవించే హక్కును మనకు రాజ్యాంగం కల్పించిందని అన్నారు. రాజ్యాంగానికి లోబడే మనమంతా నడుచుకోవాలని అన్నారు. కొన్ని సార్లు మానవ హక్కులరు భంగం కలిగించే విధంగా సంఘటనలు జరుగుతుంటాయని, అలాంటి సమయంలో అటువంటి సమయంలో హెచ్‌ఆర్‌సి సంస్థ కుల మత భేధాలు లేకుండా వారికి న్యాయం చేయడంలో ఎల్లవేళలా అందుబాటులో ఉంటుందని అన్నారు. తనను అభినందించిన ప్రతి ఒక్కరికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఆర్‌సి ప్రతినిధులు మల్లేశం, నాయకులు విఠలయ్య, కాలనీవాసులు పాల్గొన్నారు.

## ఓపెన్ జిమ్‌లను పరిశీలించిన మున్సిపల్ కమిషనర్



**శంషాబాద్ ఆగస్టు21,ప్రభాతవార్త :**
శంషాబాద్ పురపాలక సంఘం పరిధిలో ప్రభుత్వపరంగా ఏర్పాటు చేసిన ఓపెన్ జీమ్‌లను మున్సిపల్ కమిషనర్ భోగేశ్వర్లు సోమవారం ఉదయం పరిశీలించారు.మున్సిపల్‌లోని 25 వార్డులలో ప్రభుత్వం ఆయా కాలనీల ప్రజల సౌకర్యార్థం ఓపెన్ జీమ్‌లను ఏర్పాటు చేసింది.వాటి నిర్వహణ ఏ విధంగా ఉన్నది ప్రజలు ఏ విధంగా ఉపయోగిస్తున్నారు.అనేదాన్ని ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా శంషాబాద్ ఎయిర్‌పోర్టు కాలనీ వదనద ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్‌లో మార్నింగ్ వాకింగ్‌కు వచ్చిన వారితో ఆయన మాట్లాడి పలు సమస్యలను అడిగి తెలుసుకున్నారు.పాలమాకుల సింగిల్ విండో వైస్ ఛైర్మన్ పోరెడ్డి,చంద్రశేఖర్ రెడ్డి,పార్కులో ఓపెన్ జిమ్ వద్ద ఉన్న పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు.వాటి పరిష్కారానికి కృషి చేస్తానని భోగేశ్వర్లు వారికి హామీ ఇచ్చారు.

## 675 మందికి వైద్యపరీక్షలు..మందుల పంపిణీ

**ఘట్‌కేసర్, ఆగస్టు 21, ప్రభాతవార్త:**
గ్రామీణ ప్రాంతాల్లో నిర్వహిస్తున్న ఆరోగ్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ నిరుడి గీత శ్రీనివాస్ అన్నారు. ఘట్‌కేసర్ మండలం వెంకటాపూర్‌లో నీలిమ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈసందర్భంగా సర్పంచ్ గీతా శ్రీనివాస్ విచ్చేసి శిభిరాన్ని ప్రారంభించి మాట్లాడుతూ గ్రామాల్లో నీలిమ ఆసుపత్రి ప్రతివారం శిభిరాలను నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈఉచిత వైద్య శిభిరంలో 675 మందికి వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. బీపీ, షుగర్, కోలెస్ట్రార్, గుండె, కంటి, దంత పరీక్షలు చేసి మందులు ఇచ్చారు. 50 శాతం రాయితీపై నీలిమ ఆసుపత్రిలో వైద్యం అందించేందుకు ఆరోగ్య కార్డులను అందజేశారు. ఈకార్యక్రమంలో నీలిమ ఆసుపత్రి సీఓఓఎస్.నీలిమ, ఉపసర్పంచ్ కట్ట సత్యనారాయణ గౌడ్, మాజీ సర్పంచులు ఉదారి వేణుగోపాల్, దేశం బాల్‌రాజ్‌గౌడ్, ఆలయ మాజీ చైర్మన్ అశోక్, మత్స్యకార సంఘం మాజీ అధ్యక్షులు శంకర్, సొసైటీ మాజీ డైరక్టర్ మహంకాళీ,వార్డుసభ్యులు,నాయకులు పాల్గొన్నారు.

## గాలికుంటు టీకాలు సద్వినియోగం చేసుకోవాలి

**శంకర్‌పల్లి, ఆగస్టు 21 ప్రభాతవార్త :**
రైతులంతా తమ పశువులకు గాలికుంటు టీకాలు వేయించి ఆ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని శంకర్‌పల్లి మండలం మాసాన్ని గూడ సర్పంచ్ కొత్తపల్లి రాములు పేర్కొన్నారు. మాసాను గూడ గ్రామంలో సోమవారం పశువులకు నట్టల నివారణ మందులు వేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ రాములు మాట్లాడుతూ గాలికుంటు టీకాల క్యాంపును గ్రామంలోని రైతులు అందరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నట్టల మందు పంపిణీ చేసిన డాక్టర్లు మాట్లాడుతూ గాలికుంటు వ్యాధి సోకిన పశువుల్లో తీవ్ర నీరసం, నోట్లో పుండ్లు వంటి లక్షణాలు కనిపిస్తాయని తెలిపారు.



శంకర్‌పల్లి మండలం మాసాన్ని గూడలో పశువులకు నట్టల నివారణ మందులు వేస్తున్న పశువుల డాక్టర్లు

# షాద్‌నగర్ గడ్డ... ఎమ్మెల్యే అంజన్న అడ్డా

**- బీఆర్ఎస్ అభిమానులు, కార్యకర్తల సంబరాలు**



. సంబరాలు జరుపుకుంటున్న బీఆర్ఎస్ అభిమానులు కార్యకర్తలు.

**షాద్‌నగర్, ఆగస్టు 21, (ప్రభాతవార్త) :**
షాద్‌నగర్ గడ్డ ఎమ్మెల్యే అంజన్నా అడ్డా అంటూ అభిమానులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున్న సంబరాలు జరుపుకున్నారు. అంజన్నా... ఇదీ మీ ఆస్థానం... ఎందుకంటే మీది ఉద్యమ ప్రస్థానం... ఎవరికీ సాధ్యం కానిది ఈ మహాప్రస్థానం... ఎప్పటికైనా ఇదే మీ సంస్థానం... ఎప్పటికీ మీరే ఉండాలి... ఎన్నటికీ మా గుండెలు నిండాలి అంటూ అభిమానులు, కార్యకర్తలు షాద్‌నగర్ ముఖ్యకూడలీకి చేరుకొని పెద్ద ఎత్తున టపాసులు కాల్చుతూ డీజే పాటలతో ధూం ధాం నిర్వహించారు. సోమవారం ముఖ్యమంత్రి కేసీఆర్ ఎమ్మెల్యే టికెట్ల కేటాయింపు ప్రకటించడంతో ఎమ్మెల్యే అంజయ్యయాదవ్‌కే మళ్లీ షాద్‌నగరన బీఆర్ఎస్ పార్టీ టికెట్ రావడంతో ఒక్కసారిగా బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు భారీ స్థాయిలో షాద్‌నగర్ పట్టణ ముఖ్యకూడలీకి చేరుకున్నారు. అక్కడి నుంచి పట్టణ పురవీధుల్లో ర్యాలీలు నిర్వహిస్తూ ఒకరిక ఒకరు శుభాకాంక్షలు తెలుపుకుంటూ ఆంజన్న గెలుపుకు కృషి చేద్దాం... షాద్‌నగర్‌ను అభివృద్ధి చేద్దాం అంటూ నినాదాలు చేశారు. అనంతరం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి చేరుకొని అక్కడికి వచ్చిన ఎమ్మెల్యే అంజయ్యయాదవ్‌కు శుభాకాంక్షలు తెలిజేశారు. నియోజకవర్గంలోని వివిధ మండలాల నుంచి భారీ స్థాయిలో నాయకులు క్యాంపు కార్యాలయానికి చేరుకొని ఎమ్మెల్యేను శాలువాలతో సత్కరించి స్వీట్లు తినిపించారు. ఈ కార్యక్రమంలో మున్సిపాల్ వైస్ ఛైర్మన్ నటరాజన్ ఆయా వార్డుల కౌన్సిలర్లు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే అంజయ్యకు టికెట్ ఖరారుపై కొత్తూర్‌లో సంబరాలు



సంబరాలు జరుపుకుంటున్న బీఆర్ఎస్ నాయకులు

**-హ్యాట్రిక్‌తో అభివృద్ధిలో భాగస్వాములవుదాం**
**-జడ్పీటీసీ ఎమ్మె శ్రీలతసత్యనారాయణ**

**కొత్తూర్, ఆగస్టు 21. ప్రభాతవార్త :**
షాద్‌నగర్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ తరపున ఎమ్మెల్యే అభ్యర్థిగా పార్టీ టికెట్‌ను ముఖ్యమంత్రి కేసీఆర్ మరోమారు ఎమ్మెల్యే అంజయ్యయాదవ్‌కు అప్పగించారు. మొదటి విడత జాబితాను సోమవారం తెలంగాణ భవన్‌లో ముఖ్యమంత్రి కేసీఆర్ విడుదల చేసిన విషయం తెలిసిందే. ఈ జాబితాలో అంజయ్యయాదవ్‌కు చోటు దక్కడంతో అభిమానుల్లో ఆనందం ఉరకలెత్తింది. కొత్తూర్ పురపాలక కేంద్రంలో పాత జాతీయ రహదారిపై నేతలు, కార్యకర్తలు టపాసులు పేల్చీ సంబురాలు జరుపుకున్నారు. డప్పుల దరువుల మధ్య చిందులు వేశారు. అంతకుముందు అంబేద్కర్, పూలే విగ్రహాలకు ర్యాలీగా తరలివెళ్లి నివాళులర్పించారు. ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ నిరంతర శ్రమ ప్రజాసంక్షేమంపై ఆయన చూపిన చొరవే నేడు మొదటి జాబితాలో పేరు దక్కడానికి కారణమని మున్సిపల్ చైర్‌పర్సన్ లావణ్యదేవేందర్‌యాదవ్ తెలిపారు. నిరంతర శ్రామికుడికి సీంఎ కేసీఆర్ షాద్‌నగర్ కారు స్టీరింగ్ అప్పగించడంపై ఆమె కృతజ్ఞతలు తెలియజేశారు. ఎమ్మెల్యే అంజయ్యయాదవ్‌కు ముచ్చటగా మూడోసారి గెలిపించుకుని షాద్‌నగర్ నియోజకవర్గం అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కొత్తూర్ జడ్పీటీసీ ఎమ్మె శ్రీలతసత్యనారాయణ పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. అంజయ్యయాదవ్‌కు టికెట్ ఖరారుపై ఆమె హర్షం వ్యక్తం చేశారు. సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో కొత్తూర్ మున్సిపల్ పట్టణ పార్టీ అధ్యక్షురాలు కొస్గి భగవద్గీత శ్రీనివాస్, మండల అధ్యక్షులు కృష్ణ యాదవ్, మాజీ అధ్యక్షులు యాదగిరి, మున్సిపల్ వైస్ చైర్మెన్ డోలి రవీందర్, ఎంపీటీసీలు రాజేందర్‌గౌడ్, రవీందర్ గౌడ్, సర్పంచ్ రవినాయక్, అరుణరమేష్‌నాయక్, మాజీ సర్పంచ్ జనార్దన్‌రెడ్డి, రైతు సమన్వయ సమితి నరసింహ్మారెడ్డి, జంగయ్యయాదవ్, శివకుమార్, శ్రవణ్‌కుమార్‌యాదవ్, సిటీ కేబుల్ వెంకటేష్, కరోళ్ల లక్ష్మయ్య, కుమ్మరి వెంకటేష్, రాఘవేందర్‌యాదవ్, బండి అనిల్‌యాదవ్, రాముయాదవ్, ప్రవీణ్, గణేష్ యాదవ్, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# కాంగ్రెస్, బిజెపిల నుంచి బీఆర్ఎస్‌పార్టీలో చేరికలు

**-ప్రభుత్వ సంక్షేమ పథకాలకు ఆకర్షితులై: మంత్రి**



ఎదులాబాద్‌లో మంత్రి మల్లారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌పార్టీలో చేరుతున్న నవీన్ తదితరులు

**ఘట్‌కేసర్, ఆగస్టు 21, ప్రభాతవార్త:**
రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పలు అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ఇతర పార్టీల నుంచి బీఆర్ఎస్‌పార్టీలో చేరుతున్నారని రాష్ట్ర కార్మి, ఉపాధి కల్పనాశాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ మండలం ఎదులాబాద్ గ్రామంలో కాంగ్రెస్, బిజెపిల నుంచి సుబాష్‌యూత్ సభ్యులు అధికారపార్టీ తీర్థం పుచ్చుకున్నారు. సామల నవీన్‌తో పాటు బట్టె రాజు, విజయ్‌పాల్, కృష్ణదాస్, రంజిత్, కుమార్, భవాని, భాను, సాయితేజ, భారతిలతో పాటు వంద మంది మంత్రి మల్లారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌పార్టీలో చేరగా వారికి గులాబి కండువాలు కప్పి ఆహ్వానించారు. బట్టె నగేశ్, రత్న శ్యామ్, శేఖర్, రాంచందర్, నెహ్రు, ప్రణయ్, పాండు, సాయికిరణ్, సంతోష్, నందు, దేవేందర్, శ్రీకాంత్, ఉదయ్, వరణ్, గిరిజ, బాలమ్మ, బుజ్జి, శైలజ, రమాదేవి, పద్మమ్మ, రోహిణిలు చేరిలో వారిలో ఉన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, మంత్రి మల్లారెడ్డి చేస్తున్న అభివృద్ధికి ఆకరక్షితులై బీఆర్ఎస్‌లో చేరినట్లు వారు తెలిపారు. ఈకార్యక్రమంలో సీఎంఆర్ హెల్త్‌సిటి చైర్మన్ చామకూర భద్రారెడ్డి, సర్పంచ్ కాలేరు సురేశ్, ఘట్‌కేసర్ మున్సిపల్ వైఎస్‌చైర్మన్ పలుగుల మాధవరెడ్డి, మున్సిపల్ బీఆర్ఎస్ అధ్యక్షులు బండారి శ్రీనివాస్‌గౌడ్, కౌన్సిలర్లు బండారి అంజనేయులు, మాజీ సర్పంచ్ బట్టె శంకర్, మాజీ ఎంపిటిసిలు మంకం రవి, కందుల కుమార్, మేకల నర్సింగ్‌రావు, ఉపసర్పంచ్ ఉప్పు లింగేశ్వర్ రావు, మండల బీఆర్ఎస్ అధ్యక్షులు ఎన్.రమేశ్, ప్రధానకార్యదర్శి పన్నాల కొండల్‌రెడ్డి, సొసైటీ డైరక్టర్లు చందుపట్ల ధర్మారెడ్డి, గ్యార వెంకటేశ్, కీసరగుట్ట డైరక్టర్ మెరుగు నరేశ్‌గౌడ్, వార్డుసభ్యులు గుండ్ల అంజనేయులు, ఎర్రోళ్ల శ్రీనివాస్, గ్రామ బీఆర్ఎస్ అధ్యక్షులు అల్లం శంకర్, కోఆప్షన్ సభ్యులు ఎంకె.నాగరాజు, నాయకులు పి.మల్లికార్జున్‌రాజు,బట్టె లక్ష్మణ్‌రావు,దుర్గేశ్, చిరంజీవి పాల్గొన్నారు.

## రేవంత్ రెడ్డిని కలిసిన కాంగ్రెస్ వీరాభిమాని




టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ రేవంత్ రెడ్డిని సన్మానిస్తున్న కాంగ్రెస్ అభిమాని వినోద్ నాయక్

**నందిగామ ఆగస్టు21,ప్రభాతవార్త :** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ రేవంత్ రెడ్డిని సోమవారం నందిగామ మండలం తాటిగడ్డ తండాకు చెందిన కాంగ్రెస్ పార్టీ యువనాయకుడు జెట్టావత్ వినోద్ నాయక్ కలిశారు. జూబ్లీహిల్స్‌లోని రేవంత్ స్వగృహంలో కలిసిన వినోద్ నాయక్ అభిమాన నేతను శాలువాతో సన్మానించారు.పవిత్ర శ్రావణమాసం నాగుల పంచామి పర్వదినాన్ని పురస్కరించుకొని జూబ్లీహిల్స్‌లోని పెద్దమ్మ గుడి అమ్మవారిని సందర్శించుకున్న అనంతరం మాన నేత రేవంత్ రెడ్డిని,ఎమ్మెల్యే సీతక్కను కలిసి సన్మానించినట్లు వినోద్ నాయక్ తెలిపారు.కాంగ్రెస్ పార్టీని గెలిపించేందుకు కృషి చేయాలని సూచించినట్లు పేర్కొన్నారు.

## చుక్కాపూర్ గ్రామంలో మెగా హెల్త్ క్యాంపు

**తలకొండపల్లి ఆగస్టు21,ప్రభాతవార్త :**
తలకొండపల్లి మండల పరిధిలోని చుక్కాపూర్ జడ్పిహెచ్ఎస్ ఉన్నత పాఠశాల ఆవరణలో 22వ తేది మంగళవారం రోజున ఉదయం 8 గంటలకు కీర్తిశేషులు ఏమిరెడ్డి భారతమ్మ మరియు మాధవరెడ్డి గార్ల జ్ఞాపకార్థం వారి కుమారులు ఏమిరెడ్డి పాండురంగారెడ్డి,శ్రీనివాస్ రెడ్డి మెగా హెల్త్ క్యాంపును ఏర్పాటు చేయుటకు తేదిని ఖారారు చేశారు.మెగా హెల్త్ క్యాంప్‌లో బిపి,షుగర్ ,రక్త పరీక్షలు కంటి సమస్యలు బొక్కలకు సంబంధించిన నిపుణులు ,జనరల్ ఫిజీషియన్ తదితర దీర్ఘకాలిక మరియు అనారోగ్యంగా ఉన్న ప్రజలకు ఉచిత పరీక్షలు నిర్వహించి వారికి కావలసిన మందులను ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతంది కంటి సమస్యలపైన ప్రత్యేక నిపుణులచే పరీక్షించి అపరేషన్‌ను ప్రొవైడ్ చేయడం జరుగుతుంది.కావున ఇట్టి గొప్ప సదవకాశాన్ని చుక్కాపూర్ ఓల్డ్ గ్రామపంచాయతీ ప్రజలందరూ వినియోగించుకోవాలని ఏమిరెడ్డి పాండురంగారెడ్డి ఏమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.

## జైపాల్ యాదవ్‌కు టికెట్ రావడంతో సంబరాలు



మాడ్గులలో టపాసులు కాలుస్తున్న నాయకులు

**మాడ్గుల ఆగస్టు21,ప్రభాతవార్త :**కల్వకుర్తి ఎమ్మెల్యే అభ్యర్థిగా గుర్క జైపాల్‌యాదవ్‌కు మూడవ సారి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేకరరావు బిఫారం ఇవ్వడంతో మాడ్గుల మండల కేంద్రంలో బిఆర్ఎస్ కార్యకర్తలు టపాసులు కాలుస్తు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మన్నవిష్ణునేత,శివరాజ్,యాదయ్య,కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కందుకూరు గౌడ సంఘం ప్రత్యేక సమావేశం

**-25 న ప్రస్తుత కమిటీ అధ్యక్షుడు సిద్దేశ్వర్‌గౌడ్**

**కందుకూరు, ఆగస్టు 21, ప్రభాతవార్త:**
ఆదివారం కందుకూరు మండలంలో జరిగిన మండల గౌడ సంఘం నూతన కమిటీకి గుర్తింపు లేదని మండల గౌడసంఘం ప్రస్తుత కమిటీ అధ్యక్షులు సిద్దేశ్వర్‌గౌడ్ తెలిపారు. సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అయన మాట్లాడుతు మండల కమిటీకి తెలియకుండా కొంతమంది ఆదివారం హడావుడిగా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నట్లు ప్రకటించుకోవడం జరిగిందన్నారు. ఇటీవల సర్వాయి పాపయ్యగౌడ్ విగ్రహవిష్కరణ సమయంలో మండల వ్యాప్తంగా ఉన్న గౌడ కులస్తులను కలుపుకుని కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని మళ్లి మండల నూతనకార్యవర్గాన్ని ఏర్పాటు చేయడానికి నిబంధనల ప్రకారం చేస్తే బాగుంటుందని కాని మండల కమిటీకి తెలియకుండా కొంత మంది కూర్చుని నూతన కమిటీని ఏర్పాటు చేసినట్లు ప్రకటించుకోవడం మండలంలోని గౌడ కులస్తులను అవమానించినట్లేనన్నారు. దానికోసం ఈ నెల 25 వ తేదీనమండల కేంద్రంలో మండల గౌడ సంఘం సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందని మండలంలోని సమస్త గ్రామాల గౌడకులస్తులు హజరై చర్చలు జరిగి తగునిర్ణయం తీసుకోవడానికి అహ్వానం పంపడం జరుగుతుందన్నారుఈ కార్యక్రమంలో సరికొండ వెంకటేష్‌గౌడ్, కె దేవేందర్‌గౌడ్, ఎ దామోదర్‌గౌడ్, పి వెంకటేష్‌గౌడ్, జి శివ శంకర్‌గౌడ్ ,ఐ రాకేష్‌గౌడ్, బి సియికిరణ్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

### ఓపెన్ జిమ్‌ను గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలి : ఎంపిపి



అవుశాపూర్‌లో ఓపెన్ జిమ్‌ను ప్రారంభిస్తున్న ఎంపీపీ వై. సుదర్శన్ రెడ్డి

**ఘట్‌కేసర్ రూరల్, ఆగస్టు 21, ప్రభాతవార్త:**
పాలకవర్గం సహకారంతో గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధిలో ముందుంచుతున్నామని ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ మండలం అవుశాపూర్‌లో జిల్లా కలెక్టర్ నిధులతో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్‌ను సోమవారం ఎంపీపీ వై. సుదర్శన్ రెడ్డి పాల్గొని ప్రారంభోత్సవం చేశారు. తమ విజ్ఞప్తి మేరకు అప్పటి జిల్లా అదనపు కలెక్టర్ జాన్ శ్యాంసన్ ఓపెన్ జిమ్‌కు నిధులు కేటాయించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. మండలంలోనే మొదటి గ్రామం అవుశాపూర్‌యని అన్నారు. గ్రామంలో ఏర్పాటు చేసిన ఓపెన్‌జిమ్‌ను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఓపెన్ జిమ్ ద్వారా ప్రతి ఒక్కరు ఆరోగ్యవంతం గా ఉండేందుకు జిమ్‌ను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. గ్రామ సర్పంచ్ వై. కావేరి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కార్యదర్శి సునీ త, నాయకులు వై. మశ్చేందర్ రెడ్డి, కంచర్ల వెంకట్ రెడ్డి, సాయిలు, చంద్రయ్య, ముత్యాలు, మహేశ్, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.



చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్యకే ఈసారి కూడా టిక్కెట్ రావడంతో శంకర్‌పల్లి చౌరస్తాలో సంబురాలు చేసుకుంటున్న బిఆర్ఎస్ శ్రేణులు

## ఇబ్రహీంపట్నంలో మళ్లీ గెలిచేది మంచిరెడ్డి: మండలి గోపాల్

**యాచారం, ఆగస్టు 21 ప్రభాతవార్త**
ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో మళ్లీ గెలిచేది ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి అని, సంక్షేమ పథకాలే బిఆర్ఎస్‌కు శ్రీరామరక్ష అని బిఆర్ఎస్ ఎస్సీ విభాగం మండల అధ్యక్షుడు మండలి గోపాల్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ అధికారకంగా ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డికి ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే టిక్కెట్ ఖరారు చేయడంతో బిఆర్ఎస్ శ్రేణులు విజయం పట్ల ధీమా వ్యక్తం అవుతుందన్నారు. టిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు గెలుపే లక్ష్యంగా పనిచేయాలని కోరారు. మంచిరెడ్డి కిషన్‌రెడ్డి గెలిచి మంత్రి అవుతారని ధీమా వ్యక్తం చేశారు.

## ఎస్సీ మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యుడిగా విక్రమ్ నియామకం



పెరుమాళ్ల విక్రమ్‌కు నియామక పత్రం అందజేస్తున్న బచ్చిగల్ల రమేష్

**యాచారం, ఆగస్టు 21 ప్రభాతవార్త**
ఎస్సీ మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యులుగా మండల పరిధిలోని నందివనపర్తి గ్రామానికి చెందిన పెరుమాళ్ల విక్రమ్‌ను నియమిస్తూ ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు బచ్చిగల్ల రమేష్ నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా బచ్చిగల్ల రమేష్ మాట్లాడుతూ జిల్లాలో ఎస్సీ మోర్చాను బలోపేతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు తాండ్ర రవీందర్, బిజెపి సీనియర్ నాయకులు నారెడ్ల వెంకట్‌రెడ్డి, ఓబీసీ మోర్చా రాష్ట్ర నాయకులు గోగికర్ రమేష్, నందివనపర్తి గ్రామ మాజీ సర్పంచ్ రాయకంటి విజయ్‌కుమార్, ఎలిమినేటి శ్రీనివాసరెడ్డి, ఎస్సీ మోర్చా మండల అధ్యక్షుడు గడ్డం దయాకర్, బిజెవైఎం ప్రధాన కార్యదర్శి కొండాపురం నాగరాజు, బూత్ అధ్యక్షులు గుడాల వెంకటేష్, సురేష్, శ్రీకాంత్, జంపాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## నందివనపర్తిలో ఘనంగా పోచమ్మతల్లి బోనాల ఉత్సవాలు



ఉత్సవాల్లో పాల్గొన్న బిఎన్‌రెడ్డి ట్రస్టు చైర్మన్ శేఖర్‌రెడ్డి, గ్రామస్తులు

**యాచారం, ఆగస్టు 21 ప్రభాతవార్త**
మండల పరిధిలోని పలు గ్రామాల్లో పోచమ్మ తల్లి బోనాలు ఉత్సవాలను ఆది వారం ఘనంగా నిర్వహించారు. మండల పరిధిలోని నందివనపర్తి గ్రామంలో ఆదివారం రాత్రి పోచమ్మతల్లి అమ్మవారి బోనాలు ఉత్సవాలను ఘనంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా పోచమ్మ అమ్మవారి ఆల యంలో బిఎన్‌రెడ్డి ట్రస్టు చైర్మన్ చంద్రశేఖర్‌రెడ్డి సహకారంతో ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి పోతు రాజుల విన్యాసాలు, శివసత్తుల ఆటపాటలతో పెద్ద ఎత్తున ఊరేగింపు నిర్వ హించారు. భక్తులు ఆలయానికి చేరుకుని అమ్మవారికి ప్రత్యేక పూజా కార్య క్రమాలు చేపట్టారు.

## శ్రీకాంత్‌ను పరామర్శించిన బిఎన్ఆర్ ట్రస్టు చైర్మన్ శేఖర్‌రెడ్డి

**యాచారం, ఆగస్టు 21 ప్రభాతవార్త**
మండల పరిధిలోని నందివనపర్తి గ్రామానికి చెందిన గత కొద్ది రోజుల క్రితం ప్రమాదవశాత్తు కిందపడి గాయపడిన చెట్టిమళ్ల శ్రీకాంత్‌ను బిఎన్ఆర్ ట్రస్టు చైర్మన్ బిలకంటి శేఖర్‌రెడ్డి సోమవారం పీపుల్స్ హాస్పిటల్‌లో పరామర్శించారు. వైద్య ఖర్చుల నిమిత్తం రూ. 15 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఆపదలో ఉన్న వారికి బిఎన్ఆర్ ట్రస్టు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఓరుగంటి శేఖర్, తెల్గమల్ల రవి, బండి అలెగ్జాండర్, గుండె రాఘవేందర్ పాల్గొన్నారు.

## పశువులకు వ్యాధులు వ్యాపించకుండా చూసుకోవాలి



పశువులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యాధికారి

**షాబాద్, ఆగస్టు 21, ప్రభాతవార్త :**
పశువులకు వ్యాధులు వ్యాపించకుండా రైతులు రక్షణ చర్యలు చేపట్టాలని రేగడిదోస్వాడ పశువైద్యుడు చంద్రశేఖర్‌రెడ్డి సూచించారు. సోమవారం మండల పరిధిలోని బొబ్బిలిగామ గ్రామంలో పశువైద్య శిబిరం ఏర్పాటు చేసి పశువులకు గాలికుంటు, నట్టల నివారణ మందులు, టీకాలు వేశారు. అలాగే గర్భకోశ వ్యాధులు వచ్చిన పశువులను పరీక్షించి, చికిత్సలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన రైతులతో మాట్లాడుతూ.... పశువులకు వచ్చు వ్యాధులపై రైతులు అవగాహన కలిగి ఉండి, ఎప్పటికప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. పాడి పశువులకు వ్యాపించు వ్యాధులను నిర్లక్ష్యం చేస్తే పాడి ఉత్పత్తి తగ్గడమే కాకుండా వ్యాధి విజృంభించి, పశువు ప్రాణాల మీదికి వచ్చే ప్రమాదం ఉందన్నారు. రైతులు పశువులకు వచ్చు వ్యాధులను నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు వైద్య అధికారుల సలహాలు సూచనలు పాటించాలన్నారు. ఈకార్యక్రమంలో డిఎల్‌డీవో రంగారెడ్డి జిల్లా పశుగణాభివృద్ధి వైద్యురాలు కవిత, వైద్య సిబ్బంది కృష్ణమూర్తి, శ్రీను, గోపాలమిత్ర విద్యాసాగర్ తదితరులు ఉన్నారు.

## నూతన పిఆర్‌సిలో హెచ్‌ఆర్‌ఏ పరిధిని 25 కి.మీకు పెంచాలి

**శంకర్‌పల్లి, ఆగస్టు 21 ప్రభాతవార్త :**
రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించే నూతన పిఆర్‌సిలో హెచ్‌ఆర్‌ఏ పరిధిని 25 కి.మీకు పెంచాలని పిఆర్‌టియు టిఎస్ జిల్లా అధ్యక్షుడు కన్నయ్యగారి గోవర్ధన్ యాదవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పిఆర్‌టియు 2023 సభ్యత్వ వారోత్సవాల సందర్భంగా ఆయన శంకర్‌పల్లి మండలంలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇతర జిల్లాల నుంచి రంగారెడ్డి జిల్లాలోకి వచ్చే అక్రమ బదిలీలు వెంటనే ప్రభుత్వం ఆపాలని, లేని యెడల పిఆర్‌టియు పోరుబాట పడుతుందని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు.పిఆర్‌సి కమిషన్ వెంటనే వేయాలని, మధ్యంతర భృతి ప్రకటించాలని కోరారు. వర్క్ అడ్జస్ట్‌మెంట్లు ఆపి రేషనలైజేషన్ చేసి బదిలీలు, పదోన్నతులు చేపట్టాలని డిమాండ్ చేశారు. రానున్న శాసనసభ ఎన్నికల కన్నా ముందే పైన పేర్కొన్న సమస్యలు పరిష్కరించకపోతే ప్రభుత్వంతో పోరాడి ఉపాధ్యాయుల హక్కులను కాపాడుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షుడు రాజశేఖర్, గౌరవ అధ్యక్షుడు బాలరాజు, ప్రధాన కార్యదర్శి రాములు, రాష్ట్ర బాధ్యులు రవికాంత్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డి, మాణిక్యం, మల్లేష్, షాబాద్ మండల అధ్యక్షుడు సుదర్శన్, మొయినాబాద్ మండల అధ్యక్షుడు జక్కని బందయ్య, సిపిఎస్ నాయకులు తహారళి, ఆరిఫ్ పాల్గొన్నారు.



పిఆర్‌టియు టిఎస్ 2023 సభ్యత్వ వారోత్సవాల్లో పాల్గొన్న పిఆర్‌టియు టిఎస్ జిల్లా అధ్యక్షుడు కన్నయ్యగారి గోవర్ధన్ యాదవ్

## పరిగి బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా మహేష్ రెడ్డిని ప్రకటించడం హర్షనీయం

**-మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి**

**చౌడాపూర్ ఆగస్టు21,ప్రభాతవార్త :**
పరిగి నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా కొప్పుల మహేష్ రెడ్డిని మరోసారి ప్రకటించినందుకు మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ...పరిగి ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి వచ్చే ఎన్నికలలో కూడా గెలిపించుకుంటామని అనునిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ,ప్రజా సమస్యలను పరిష్కరించే నాయకుడు,నియోజకవర్గంలోని అన్ని గ్రామాలను అభివృద్ధి పరిచిన పరిగి ఎమ్మెల్యే మహేష్ రెడ్డిని మరోసారి ఎమ్మెల్యేగా గెలిపించుకోవడానికి ప్రజలు,బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు సిద్ధంగా ఉన్నారని ఎమ్మెల్యే అభ్యర్థిగా మహేష్ రెడ్డిని ప్రకటించినందుకు ముఖ్యమంత్రి కెసిఆర్ కృతజ్ఞతలు తెలిపారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం

**మర్పల్లి ఆగస్టు 21 ప్రభాతవార్త :**
మర్పల్లి మండలంలోని పంచలింగాల్ గ్రామానికి చెందిన బేగరి శాంతమ్మ అనారోగ్యంతో మృతి చెందగా అట్టి విషయం తెలుసుకొని ఎస్ కే ఆర్ ట్రస్ట్ వ్యవస్థాపకులు జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ కొండల్‌రెడ్డి సోమవారం నాడు శాంతమ్మ అంత్యక్రియలకు 5వేల రూపాయలు పంపగా గ్రామ చర్పంచ్ సురేందర్‌రెడ్డి గ్రామస్తులతో కలసి మృతురాలి ఇంటికి వెళ్లికుటుంబ సభ్యులను పరామర్శించి ఎస్‌కేఆర్ పంపిన నగాదును వారి కుటుంబ సభ్యులకు అందజేశారు ఈకార్యక్రమంలో ఉప సర్పంచ్ చంద్రశేఖర్ మనోహర్ రవి మహేందర్ శేఖర్ నర్సింలు లక్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## పూడూరు మండలంలో ఘనంగా నాగుల పంచమి


పూడూరు మండలం కడ్మూరులో నాగుల విగ్రహాలకు పూజలు చేస్తున్న భక్తులు

**పూడూరు, ఆగస్టు 21, ప్రభాతవార్త :**
పవిత్రమైన శ్రావణమాసం మొదటి సోమవారంతోపాటు నాగుల పంచమి సందర్భంగా పూడూరు మండలంలోని వివిధ గ్రామాల్లో వెలసిన ఆలయాలు సోమవారం భక్తులతో కిటకిటలాడాయి. గ్రామాల్లో ఉన్న నాగ దేవతలకు మహిళలు పాలు,పెరుగు, వెన్న,నెయ్యి,తదితర పంచామృతంతోపాటు పసుపు,కుంకుమ, కొబ్బరి కాయలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు.మండల కేంద్రం సమీపంలోని శ్రీదామగుండం రామలింగేశ్వరాలయం, కద్మూరు శివాలయం,కంకల్ వీరభద్రేశ్వరాలయం,రాకంచెర్ల శ్రీ యోగానంద లక్ష్మీ నర్సింహ్మస్వామి దేవాలయం,పెద్ద ఉమ్మెంతల్ శ్రీ తిరుమల నాథస్వామి ఆలయం,సోమన్‌గుర్తి రామాలయంలో భక్తులు భారీ ఎత్తున పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అంగడిచిట్టంపల్లి,చెన్‌గోముల్,మంచన్‌పల్లి,తదితర గ్రామాల్లో వెలసిన శివాలయాల్లో భక్తులు పూజలు చేశారు.ఈ సందర్భంగా ఆయా దేవాలయాలకు వెళ్లిన భక్తులకు పూజారులు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## రాష్ట్రంలో ముదిరాజ్‌లకు టికెట్ ఇవ్వకపోవడం సిగ్గుచేటు

**-జిల్లా యువజన విభాగం ఉపాధ్యక్షుడు లొంక నర్సిములు**

**పెద్దేముల్, ఆగస్టు 21, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో సుమారు 50 లక్షల మంది ముదిరాజ్‌లు ఉన్న బిఆర్ఎస్‌పార్టీ నుంచి ఒక్క సీటైన ముదిరాజ్‌లకు కేటాయించకపోవడం సిగ్గుచేటని ముదిరాజ్ సంఘం జిల్లా యువజన విభాగం ఉపాధ్యక్షుడు లొంక నర్సిములు ఆరోపించారు. సోమవారం సిఎం కేసిఆర్ బిఆర్ఎస్ పార్టీ నుంచి పోటిచేసే ఎమ్మెల్యేల టికెట్‌లు ప్రకటించగా అందులో ఒక్క ముదిరాజ్‌కైన టికెట్ కేటాయించకపోవడం పట్ల ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా లొంక నర్సిములు మాట్లాడుతూ సిఎం కేసిఆర్‌కు రాష్ట్రంలో ఉన్న ముదిరాజ్‌ల ఓట్లు అవసరం కాని వారికి అధికారం అక్కర్లేదా అని ప్రశ్నించారు. జనాభాలో 13 శాతము ఉన్న ముదిరాజ్ లకు సీట్లు కేటాయించకపోవడం చెంప పెట్టని, అందుకు ముదిరాజ్‌లు ఏకమై బిఆర్ఎస్‌ను బొంద పెట్టాలని పిలుపునిచ్చారు. మనమంతా విలువైన ముదిరాజ్‌లమని, మనకు అనుకూలంగా ఉన్న పార్టీలకు గెలిపించుకోవాలని అన్నారు. ముఖ్యంగా సిరిసిల్ల, గజ్వేల్, సిద్దిపేట్, నియోజకవర్గాల్లో ఉన్న దొరలకు బుద్ధి చెపి బిఆర్ఎస్‌కు చరమగీతం పాడాలని అన్నారు.

## దారునివాగుతండాను జిపిగా చేసిన ఎమ్మెల్యే అభినందనీయులు

**-ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన తండా వాసులు**

**పెద్దేముల్, ఆగస్టు 21, ప్రభాతవార్త:** గిరిజనుల కష్టాలను, వారు పడుతున్న భాధలను చూసి దారుని వాగుతాండాను ప్రత్యేక గ్రామపంచాయతీగా చేసిన తాండూరు ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డి అభినందనీయులని సురేష్ నాయక్ అన్నారు. దారునివాగుతాండా గ్రామపంచాయతీగా ప్రకటించడం పట్ల తాండావాసులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా నేనావత్ సురేష్‌నాయక్, మెగాసింగ్,రవిందర్, భరత్, కిమ్యానాయక్, తారాసింగ్, వీరన్న గోపాల్, బాబు, లచ్యానాయక్, సాయిక్రిష్ణ, రాములు, పాండు, కుమార్ తదితరులు మాట్లాడుతూ దారునివాగుతాండాను ప్రత్యేక గ్రామ పంచాయతీగా చేసిన ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డికి జీవితాంతం రుణపడి ఉంటామని అన్నారు.

## కలెక్టరేట్‌లో జరిగిన ప్రజావాణి

**-ప్రజల నుంచి అందిన 113 ధరఖాస్తులు**

**-మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి**

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 21, ప్రభాతవార్త**
మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో సోమవారం ప్రజావాణి కార్యక్రమం జరిగింది. జిల్లా కలెక్టరేట్‌లో జరిగిన ప్రజావాణిలో జిల్లా వ్యాప్తంగ ప్రజల నుంచి 113ధరఖాస్తులు అందినట్లు మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి తెలిపారు. డిఆర్‌ఓ హరిప్రియతో కలిసి ప్రజావాణిలో ప్రజల నుంచి ఆయన ధరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగ జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతి సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు సమస్యలను విన్నవించుకోవటానికి ధరఖాస్తులు, ఆర్జీలు ఇవ్వటం జరుగుతుందని వాటిని క్షుణ్ణంగ పరిశీలించి పరిష్కారం ఇవ్వాలని జిల్లా సంబంధిత అధికారులకు సూచించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి ప్రజలు సమస్యలను తెలుపుకోవటానికి కలెక్టరేట్‌కు వస్తారని క్షేత్రస్థాయిలో వాటిని పరిశీలించి పరిష్కారానికి తగు చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌ఓ హరిప్రియ, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి ధరఖాస్తులను స్వీకరించిన జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి, డిఆర్‌ఓ హరిప్రియ, అధికారులు


కోట్‌పల్లి మండల కేంద్రంలో తాండూర్ ఎమ్మెల్యే టికెట్ పైలెట్ రోహిత్‌రెడ్డికి అవకాశం ఇచ్చినందుకు సంబరాలు చేసుకుంటున్న బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు


సంబరాలు చేసుకుంటున్న బీఆర్ఎస్ నేతలు.


మంబాపూర్‌లో సంబురాలు జరుపుకుంటున్న బీఆర్ఎస్ శ్రేణులు

# ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డికి టికెట్ రావడంతో నేతల సంబరాలు

**కోట్‌పల్లి మండలంలో..**

**కోట్‌పల్లి, ఆగస్టు 21,ప్రభాతవార్త :** కోట్‌పల్లి మండల కేంద్రంలోని సోమవారం నాడు బీఆర్ఎస్ పార్టీ నాయకుల సంబరాలు మునిగి తేలారు.తాండూరు నియోజకవర్గం నుంచి బీఆర్ఎస్ పార్టీ టికెట్‌ను ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి తిరిగి పోటీ చేసే అవకాశం కల్పించినందుకు బీఆర్ఎస్ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తూ టపాకాయాలు,పేల్చి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉప్పరి మహేందర్ టిఆర్ఎస్ సీనియర్ నాయకులు పతంగి పాండు చిట్టెంపల్లి సదానందం మండల ప్రధాన కార్యదర్శి కుమ్మరి లాలప్ప, మత్స్య సహకార సంఘం అధ్యక్షులు రావిరాల ఆనంద్, గ్రామ కమిటీ అధ్యక్షుడు శ్రీనివాస్‌గుప్తా, బీసీ సెల్ అధ్యక్షుడు మంగలి నాగేష్, మైనార్టీ నాయకుడు సయ్యద్ అన్వర్, యువ నాయకులు దినేష్, అన్నాసాగర్ కృష్ణ, నర్సింలుగౌడ్, నరసింహులు,దిలీప్, సిద్ధి ఉదయ్, ఒగులాపూర్ రాజుమోసిన్,తదితరులు పాల్గొన్నారు.

**తాండూరు పట్టణంలో..**

**తాండూరు, ఆగస్టు 21, ప్రభాతవార్త :** తాండూరులో ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డిని మరోసారి బంపర్ మెజార్టీతో గెలిపించుకుంటామని బీఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి సంతోష్‌గౌడ్ అన్నారు. తాండూరు ఎమ్మెల్యే టిక్కెట్‌ను మరోసారి రోహిత్‌రెడ్డికి కేటాయించడంపై ముఖ్యమంత్రి కేసీఆర్‌కు కృతజనఒతలు తెలుపుతూ తాండూరులో బీఆర్ఎస్ నేతలు సంబరాలు జరుపుకొన్నారు. పట్టణంలోని గాంధీనగర్‌లో పట్టణ ప్రధాన కార్యదర్శి సంతోష్‌గౌడ్ ఆద్వర్యంలో నాయకులు, కార్యకర్తలు టపాసులు కాలుస్తూ సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేవుడి ఆశీస్సులతో రోహిత్‌రెడ్డి మరోసారి ఎమ్మెల్యేగా గెలిచి ఉన్నత పదవులు అదిరోహించాలని కోరుకుంటున్నట్లు పేర్కొన్నారు.కార్యక్రమంలో నాయకులు సాగర్,ప్రశాంత్,నగేష్,సాయి, శ్రీను, భాను,చింటూ.నవీన్ పాల్గొన్నారు.

**పెద్దేముల్ మండలంలో...**

**పెద్దేముల్, ఆగస్టు 21, ప్రభాతవార్త:** తాండూరు బిఆర్ఎస్ టికెట్ పైలెట్ రోహిత్‌రెడ్డికి సిఎం కేసిఆర్ ప్రకటించడంతో ఆ పార్టీ శ్రేణుల్లో సంబురాలు మిన్నంటాయి. తాండూరు ఎమ్మెల్యే టికెట్ రోహిత్‌రెడ్డికి రావడం పట్ల మండలంలోని పెద్దేముల్, మంబాపూర్ తదితర గ్రామాలలో టపాసులు పేల్చి మిఠాయిలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఎస్.నారాయన్‌రెడ్డి, మంబాపూర్, మారెపల్లితాండా,రెగొండి సర్పంచ్‌లు ఆర్.శ్రావన్, పాండునాయక్, హైదర్, సీనియర్ నాయకులు రుక్మాపూర్ రమేష్‌లు మాట్లాడుతూ ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి హయంలోనే తాండూరు రూపురేఖలు మారాయని అన్నారు. అభివృద్ధి అంటేనే రోహిత్‌రెడ్డి, రోహిత్‌రెడ్డి అంటేనే అభివృద్ధి అని, అందుకు మరోమారు ఎమ్మెల్యేగా రోహిత్‌రెడ్డిని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.ప్రతి ఒక్కరిని అప్యాయంగా పలకరిస్తు వారి సమస్యలను పరిష్కరించడానికి ఎనలేని కృషిచేస్తున్న వ్యక్తి ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి అని గుర్తుచేశారు. తాండూరు ప్రజల ఆశీర్వాదం రోహిత్‌రెడ్డిపై ఉంచి మరోమారు ఎమ్మెల్యేగా గెలిపించాలని అన్నారు. రాబోయే ఎన్నికలలో రోహిత్‌రెడ్డి ఎమ్మెల్యేగా గెలుపొందడమే కాకుండా కేబినెట్ మంత్రిగా చూడాలని భగవంతున్ని ఆకాంక్షించారు. మాజీ మంత్రి, ప్రస్తుతం ఎంఎల్‌సి మహేందర్‌రెడ్డి ముందు సిఎం కేసిఆర్ రోహిత్‌రెడ్డికి టికెట్ ప్రకటించడం హర్షనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రాధక్రిష్ణరెడ్డి, పల్లె నాగేందర్, ఇబ్రాహీం, యేసు, వాజ్‌పాయ్ అనంతయ్య, ముజీబ్, మారుతి చారీ, తిమ్మగల్ల బాలప్ప, మహేష్ పాల్గొన్నారు.

# ప్రజల ఆశీర్వాదాలతో... ఎంత కష్టపడటానికైనా సిద్ధం

**- షాద్‌నగర్ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్**

**- ముఖ్యమంత్రి కెసిఆర్ నమ్మకాన్ని నిలబెట్టుకుంటాను**

**- క్యాంపు కార్యాయలంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసిన ఎమ్మెల్యే**

**షాద్‌నగర్, ఆగస్టు 21, (ప్రభాతవార్త) :**
షాద్‌నగర్ అభివృద్ధి కోసం ప్రజల ఆశీర్వాదాలతో ఎంత కష్టపడటానికైనా సిద్ధంగా ఉంటానని, షాద్‌నగరన నియోజకవర్గ అభివృద్దే నా లక్ష్యమని ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ మళ్లీ ఎమ్మెల్యే టికెట్ కేటాయించి నా పై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని ఆయన అన్నారు. సోమవారం ముఖ్యమంత్రి కేసీఆర్ రాబోయే సార్వత్రిక ఎన్నికలకు బీఆర్ఎస్ పార్టీ తరుపున ఎమ్మెల్యే టికెట్లను కేటాయించడం ప్రకటించడంతో అందులో షాద్‌నగర్ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్‌కు మరో సారి అవకాశం కల్పించారు. దీంతో సోమవారం సాయంత్రం ఎమ్మెల్యే తన క్యాంపు కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అంజయ్యయాదవ్‌కు ముందుగా మీడియా ప్రతినిధులు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి కేసీఆర్ గారి వెంటే నా పయానం ఆయన అండదండలతోనే గత మూడు సార్లు ఎమ్మెల్యేగా పోటీ చేయడం జరిగిందని, ఇప్పుడు నాల్గోసారి మళ్లీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఎమ్మెల్యేగా పోటీ చేయడానికి తనకు అవకాశం కల్పించడం చాలా సంతోషంగా ఉందని, ముఖ్యమంత్రి కేసీఆర్ నమ్మకాన్ని ఒమ్ము చేయకుండా ఈ సారి సహితం గెలుపొంది షాద్‌నగర్ నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేయడానికి కృషి చేస్తానని ఆయన అన్నారు. ప్రజల ఆశీస్సులు, పార్టీ నాయకుల సహకారం ఉండటంతో షాద్‌నగర్‌ను అభివృద్ధి పథంలో నడిపిస్తున్నామని, రాబోయే కాలంలో మరింత అభివృద్ధి చేసి చూపిస్తామని ఆయన అన్నారు. ఈ సందర్భంగా తన వెన్నంటే ఉంటూ ప్రోత్సహిస్తున్న ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యావాదాలు తెలియజేస్తున్నానని ఆయన మీడియాకు వివరించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలు దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నాయని ఆయన అన్నారు. కేసీఆర్ పాలన గురించి ఎంత చెప్పిన తక్కువే అవుతుందని, ఆయన చేసిన అభివృద్ధిని ప్రజల్లో మరింతగా తీసుకెళతామని ఆయన వివరించారు. ప్రతిపక్షాలు ఎన్ని ఆరోపణలు విమర్శలు చేసిన ప్రజలు మాత్రం బీఆర్ఎస్ పార్టీ వెంటే ఉంటారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ సహకారా సంఘం ఛైర్మన్ రాజా వరప్రసాద్ మాట్లాడుతూ... ముఖ్యమంత్రి కేసీఆర్ ఆశీర్వాదాలతో ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ షాద్‌నగర్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధిపథంలో నడిపిస్తున్నారని, నాల్గో సారి కూడ అంజన్నపై నమ్మకంతో ముఖ్యమంత్రి కేసీఆర్ ఎమ్మెల్యే టికెట్ కేటాయించారని, ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్‌ల నమ్మకాన్ని ఒమ్ము చేయకుండా ఎమ్మెల్యే అంజన్న మరోసారి గెలిపించి అసెంబ్లీకి పంపిస్తామని అన్నారు. అదేవిధంగా మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్‌రెడ్డి సహితం ఎమ్మెల్యే టికెట్ కోసం పోటీ పడ్డా విషయాన్ని ప్రస్తావిస్తూ ఇటీవల ప్రతాప్‌రెడ్డి మీడియా ముఖంగా ఎవరికి టికెట్ వచ్చిన ఒకరికొకరం సహకరించుకుంటామని అన్నారని, అదేవిధంగా ఇప్పుటు ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ గెలుపుకు కృషి చేయాలని ఆయన గుర్తు చేశారు. అన్న మాట ప్రకారం మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి నిబద్ధతగా పనిచేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ ఛైర్మన్ ఈట గణేష్, ఫరూఖ్‌నగర్ ఎంపీపీ ఖాజాఇద్రీస్, మున్సిపల్ ఛైర్మన్ నరేందర్, వైస్ ఛైర్మన్ నటరాజన్, సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అంజయ్యయాదవ్.

## మళ్లీ పెద్దాయనకే రాజేంద్రనగర్ టికెట్

**-కాబోయే మంత్రి అంటూ బిఆర్ఎస్ నేతల సంబరాలు**



**శంషాబాద్ ఆగస్టు21,ప్రభాతవార్త :**
రాబోయే సార్వత్రిక ఎన్నికల కోసం బీఆర్ఎస్ అభ్యర్థులను సోమవారం రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రకటించారు.ముందుగా ఊహించినట్లే రాజేంద్రనగర్ నియోజకవర్గం నుండి ప్రకాష్ గౌడ్ పేరు ఖరారు చేశారు.రెండుసార్లు తెలుగుదేశం పార్టీ నుండి మూడవసారి బీఆర్ఎస్ పార్టీ నుంచి నిలిచి విజయం సాధించిన ప్రకాష్ గౌడ్‌కు వరుసగా నాలుగోసారి బీఆర్ఎస్ పార్టీ నుంచి నిలిచి విజయం సాధించిన ప్రకాష్ గౌడ్‌కు వరుసగా నాలుగోసారి కూడా పోటీ చేసే అవకాశం దక్కింది.నిరంతరం ప్రజల మధ్యన ఉంటూ ప్రజా సంక్షేమం కోసం రాజేంద్రనగర్ నియోజకవర్గం అభివృద్ధి కోసం కృషి చేస్తున్న ప్రకాష్ గౌడ్‌కు అధిష్టాన వర్గం మరోసారి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.ప్రకాష్ గౌడ్‌కు మరోసారి టికెట్ లభించడంతో శంషాబాద్ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కొడిగంటి చంద్రారెడ్డి,నీరటి రాజు ముదిరాజ్ ఆధ్వర్యంలో పాలమాకుల గ్రామంలో సంబరాలు నిర్వహించారు.పటాకులు కాల్చి మిఠాయిలు పంచుకొని ప్రకాష్ గౌడ్ జిందాబాద్ కెసిఆర్ జిందాబాద్ అంటూ నినాదాలు చేశారు.నాలుగో సారి విజయం సాధించగానే ప్రకాష్ గౌడ్‌కు మంత్రి పదవి రావడం ఖాయమని చంద్రారెడ్డి ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎంపిపి జేఎంఆర్ శ్రీనివాస్ ,సింగిల్ విండో చైర్మన్ శ్రావణ్ గౌడ్ ,ఎంపిటిసి గుడాల ఇందిరా,కృష్ణ గౌడ్,మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు దండు ఇస్తారి,పార్టీ నాయకులు కొత్త యాదగిరి రెడ్డి,రాజశేఖర్ గౌడ్,మోహన్ రావు,ఉమ్లా నాయక్,తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా గోదారంగనాయకస్వామి కళ్యాణోత్సవం


గోదారంగనాయకస్వామి కళ్యాణంలో పాల్గొన్న మంత్రి మల్లారెడ్డి, భ ద్రారెడ్డి దంపతులు

**ఘట్‌కేసర్, ఆగస్టు 21, ప్రభాతవార్త:**
ఘట్‌కేసర్ మండలం ఎదులాబాద్‌లో శ్రీగోదారంగమన్నార్‌నాయకస్వామి కళ్యాణోత్సవం వైభవంగా జరిగింది. ఆలయ బ్రహ్మోత్సవాలలో భాగంగా ఉదయం ప్రత్యేకంగా అలంకరించిన మండపంలో వేదపండితుల మంత్రోచ్చారణాల మధ్య తిరుకల్యాణం నిర్వహించారు. గోదా, రంగమన్నార్‌నాయకస్వామి ఉత్సవ మూర్తులకు భక్తుల గోవిందనామస్మరణ, బాజభజంత్రీల మధ్య కళ్యాణం ఘనంగా జరిగింది. రాష్ట్ర కార్మికశాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి అండాల్ అమ్మవారికి పట్టువస్త్రాలు, తలంబ్రాలు తీసుకువచ్చారు. దేవస్థానంలో మంత్రి మల్లారెడ్డి దంపతులు ప్రదక్షిణలు చేసి స్వామిని దర్శించుకోగా ఆలయ ధర్మకర్తలు శాలువాతో సన్మానించి ఆశీర్వచన ప్రసాదం అందజేశారు. మంత్రితో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని కళ్యాణాన్ని తిలకించారు. మండలం నుంచే కాక హైదరాబాద్ నగరం నుంచి భక్తులు విచ్చేసి స్వామి, అమ్మవార్లను దర్శించుకున్నారు. ఈకార్యక్రమంలో సీఎంఆర్ హెల్త్‌సిటి చైర్మన్ చామకూర భద్రారెడ్డి, డైరక్టర్ ప్రీతిరెడ్డి, మల్కాజ్‌గిరి ఏసీపీ నరేశ్‌రెడ్డి, సర్పంచ్ కాలేరు సురేశ్, ఘట్‌కేసర్ మున్సిపల్ వైస్‌చైర్మన్ పలుగుల మాధవరెడ్డి, మాజీ ఎంపిపి బండారి శ్రీనివాస్‌గౌడ్, కౌన్సిలర్లు బండారి అంజనేయులు, మెట్టు బాల్‌రెడ్డి, మాజీ ఎంపిటిసిలు మంకం రవి, కందుల కుమార్, మేకల నర్సింగ్‌రావు, ఉప సర్పంచ్ ఉప్పు లింగేశ్వర్‌రావు, మండల బీఆర్ఎస్ అధ్యక్షులు ఎన్.రమేశ్, ప్రధాన కార్యదర్శి పన్నాల కొండల్‌రెడ్డి, సొసైటీ డైరక్టర్లు చందుపట్ల ధర్మారెడ్డి, గ్యార వెంకటేశ్, కీసరగుట్ట డైరక్టర్ మెరుగు నరేశ్‌గౌడ్, వార్డుసభ్యులు గుండ్ల అంజనేయులు, ఎర్రోళ్ల శ్రీనివాస్, గ్రామ బీఆర్ఎస్ అధ్యక్షులు అల్లం శంకర్, నాయకులు మేకల దాసు, పి.మల్లికార్జున్‌రాజు, ఆలయ ధర్మకర్తలు లక్ష్మణాచార్యులు, పురుషోత్తమాచార్యులు, శేషాచార్యులు, రాజగోపాలాచార్యులు, పార్థసారథి, రఘునాధచార్యులు, అనంతశేషాచార్యులు, వెంకటాచార్యులు, వేణుగోపాలాచార్యులు, పవనాచార్యులు తదితరులు పాల్గొన్నారు.

## సమాజ శ్రేయస్సు కోసం ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలి

**-ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్, జెడ్పీచైర్మన్ తీగల అనితరెడ్డి**


మొక్కలు నాటుతున్న దృశ్యం

**కడ్తాల్, ఆగస్టు 21 ప్రభాతవార్త:**
కాలుష్య రహిత సమాజ శ్రేయస్సు కొరకు ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని కడ్తాల్ జెడ్పీ టీసీ జర్పుల దశరథ్‌నాయక్ అన్నారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆయన పేర్కొన్నారు. ఆదివారం కడ్తాల్ మండల కేంద్రంలో జెడ్పీటీసీ జర్పుల దశరథ్ నాయక్ జన్మదినాన్ని పురస్కరించుకొని ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్, జెడ్పీచైర్మన్ తీగల అనితరెడ్డి, ప్రజా ప్రతినిధులు బీఆర్ఎస్ పార్టీ నాయకులు, అభిమానులతో కలిసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు. అనంతరం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పౌరుడు బాధ్యతగా మొక్కలు నాటి కాలుష్యాన్ని నివారించాలన్నారు. ఈ రోజు నాటిన మొక్కలు భవిష్యత్తులో అడువు లుగా మారి కాలుష్యాన్ని నివారించడంతో పాటు వర్షాలు అధికంగా పడే అవకాశాలు ఉన్నాయని, దీనితో రైతులు పండించే పంటకు సాగునీరు అందుతుందన్నారు. అదే విధంగా తాగునీటికి ప్రజలకు ఇలాంటి ఇబ్బందులు ఉండవని ఆయన అన్నార. కార్యక్రమంలో నాగర్‌కర్నూల్ జెడ్పీ వైస్ ఛైర్మన్ ఠాకూర్ బాలాజీసింగ్, రాష్ట్ర నాయకులు గోళి శ్రీనివా స్‌రెడ్డి, కల్వకుర్తి మున్సిపల్ ఛైర్మన్ ఎడ్మ సత్యం, ఆమనగల్లు మార్కెట్ ఛైర్మన్ శ్రీనివా స్‌రెడ్డి, జెడ్పీటీసీలు విశాల శ్రావణ్‌రెడ్డి, తన్వీర్ రాజు, విజితారెడ్డి, వైస్ ఎంపీపీలు ఆనంద్, అనంతరెడ్డి, సింగిల్‌విండో వైస్ ఛైర్మన్ గంప వెంకటేష్‌గుప్త, బీఆర్ఎస్ పార్టీ మంల అధ్యక్షులు కంబాల పరమేష్, జైపాల్‌రెడ్డి, పత్యానాయక్, రైతు సమన్వయ సమితి కన్వీనర్ జోగు వీరయ్య, రవి, భాస్కర్‌రావు, లాలయ్య గౌడ్, శంకర్, సర్పంచ్‌లు గూడురు నర సింహారెడ్డి, సత్యం, తులసీరాంనాయక్, అంబల జంగమయ్య, సులోచన సాయిలు, ఎంపీటీసీ సభ్యులు బొప్పిడి గోపాల్, లచ్చిరామ్ నాయక్, ప్రియ రమేష్, నాయకులు లాయక్ అలీ, ఇర్షద్, కంబాల అంజీ, కల్వకుర్తి నియోజకవర్గ అన్ని మండలాల బీఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు ఉన్నారు.

## గొర్రెల పెంపకంతో ఉపాధి పెంపొందించుకోవాలి


ఎదులాబాద్‌లో గొర్రెలు పంపిణీ చేస్తున్న ఎంపిపి సుదర ్శన్‌రెడ్డి, ఎడిఏ

**ఘట్‌కేసర్, ఆగస్టు 21, ప్రభాతవార్త:**
ప్రభుత్వం అందిస్తున్న సబ్సీడీ గొర్రెలతో ఉపాధిని పెంచుకోవాని ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ మండలం ఎదులాబాద్ సమీపంలో సోమవారం గొర్రెల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఎదులాబాద్‌కు చెందిన 12 మంది, మర్రిపల్లిగూడకు చెందిన ఆరుగురు లబ్దిదారులకు మొత్తం 18 యూనిట్ల గొర్రెలను ఎంపిపి చేతుల మీదుగా అందించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ప్రకాశం జిల్లా కందుకూరు మండలం నుంచి తీసుకువచ్చిన గొర్రెలను ఎదులాబాద్ గొర్రెల పెంపకం దారుల సంఘం సహకారంతో లబ్దిదారులకు అప్పగించారు. లబ్దిదారులు యూనిట్ విలువలో 25శాతం చెల్లిస్తే 75 శాతం సబ్సీడీపై గొర్రెలను ప్రభుత్వం అందిస్తుందని జీవాలను అమ్ముకోకుండా పోషించాలని సూచించారు. ఈకార్యక్రమంలో పశుసంవర్ధకశాఖ సహాయ సంచాలకులు మల్లికార్జున్, మండల పశువైద్యాధికారి పద్మిని, ఆర్‌బిఎస్ సమన్వయకర్త కొంతం అంజిరెడ్డి, జిల్లా గొర్రెకాపరుల సంఘం అధ్యక్షులు మేకల కుమార్, సహకార సంఘం డైరక్టర్ చందుపట్ల ధర్మారెడ్డి, మాజీ ఎంపిటిసి కందుల కుమార్, వార్డుసభ్యులు గుండ్ల అంజనేయులు, ఎదులాబాద్ గొర్రెకాపరుల సంఘం ఉపాధ్యక్షులు పుర్రు బస్వయ్య, జేవీఓలు శోభారాణి, భూషన్, నాగునాయక్, శంకర్‌రెడ్డి, గణేశ్, నాయకులు బాల్‌రాజ్, నవీన్, ఆశిష్‌రెడ్డి, జంగయ్యయాదవ్, రాజు, లింగంయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## రాబోయే ఎన్నికల నేపథ్యంలో రాపిడ్ యాక్షన్ ఫోర్స్ కవాతు


కొడంగల్‌లో కవాతు నిర్వహిస్తున్న రాపిడ్ యాక్షన్ ఫోర్స్

**కొడంగల్ రూరల్, ఆగస్టు 21 ప్రభాతవార్తః**
రాబోయే అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో సోమవారం కొడంగల్ పట్టణంలో రాపిడ్ యాక్షన్ ఫోర్స్ కవాతు నిర్వహించారు. పరిగి డీఎస్పీ కరుణాసాగర్‌రెడ్డి, సీఐ రాములు ఆధ్వర్యంలో మున్సిపాలిటి పరిధిలోని వివిధ వార్డులో రాపిడ్ యాక్షన్ ఫోర్స్ కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ సమస్యాత్మక ప్రాంతాల్లో ప్రజల రక్షణ కోసం ముందస్తుగా ఫ్లాగ్ మార్చ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాపిడ్ యాక్షన్ ఫోర్స్ కవాతులో నియోజకవర్గంలోని వివిధ మండ లాల ఎస్సైలు శంకర్, రమేశ్‌కుమార్, దోమ ఎస్సై రవిగౌడ్, చన్‌గోముల్ ఎస్సై గిరి, కులకచర్ల ఎస్సై శ్రీశైలం, కొడంగల్ ఏఎస్సై బాలకిషన్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే టికెట్ రోహిత్‌రెడ్డికి రావడం హర్షనీయం

**-ఎఫ్‌ఎస్‌సిఎస్ చైర్మన్ ద్యావరి విష్ణువర్ధన్‌రెడ్డి**

**పెద్దేముల్, ఆగస్టు 21, ప్రభాతవార్త:**
తాండూరు ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డికి బిఆర్ఎస్ పార్టీ టికెట్ సిఎం కేసిఆర్ ప్రకటించడం హర్షనీయమని పెద్దేముల్ ఎఫ్ఎస్‌సిఎస్ చైర్మెన్ ద్యావరి విష్ణువర్ధన్‌రెడ్డి అన్నారు. ఈ మేరకు సోమవారం హైద్రాబాద్‌లో ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డిని కలిసి పుష్పగుచ్చం అందజేశారు.ఈ సందర్భంగా ద్యావరి విష్ణు మాట్లాడుతూ తాండూరు ఎమ్మెల్యేగా రోహిత్‌రెడ్డి మరోమారు గెలవడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఎమ్మెల్యేగా గెలుపొందడమే కాకుండా సిఎం కేసిఆర్ ఆశీస్సులతో మంత్రిగా కూడా అవుతారని జొస్యం చెప్పారు. ఎమ్మెల్యేకు అభినందనలు తెలిపిన వారిలో మాజీ యంపిటిసి కొమ్ము గోపాల్‌రెడ్డి, సీనియర్ నాయకులు సాయిపూర్ నర్సిములు, శ్రీనివాస్‌చారీ తదితరులు ఉన్నారు.

## నారపల్లిలో దాతల సహాయంతో భూగర్భడ్రైనేజీ నిర్మాణ పనులు

**ఘట్‌కేసర్ రూరల్, ఆగస్టు 21, ప్రభాతవార్త:**
పోచారం మున్సిపల్ పరిధిలోని నారాపల్లిలో దాతల సహాయంతో నిర్మిస్తున్న భూగర్భ డ్రైనేజీ నిర్మాణ పనులకు చైర్మన్ బి. కొండల్ రెడ్డి సోమవారం కొబ్బరికాయ కొట్టి భూమిపూజ చేశారు. నారాపల్లిలోని మహాలక్ష్మిపురంలో దాతల మూడు లక్షల రూపాయలతో దాదాపు 600 ఫీట్ల దూరం మేరకు భూగర్భడ్రైనేజీని నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ బి. కొండల్ రెడ్డితో పాటు వైస్ చైర్మన్ రెడ్యానాయక్, కౌన్సిలర్ ఎస్. సుధాలక్ష్మి, మోటుపల్లి పోచమ్మ, కో ఆప్షన్ సభ్యుడు ఎండీ. అక్రం అలీ, బీఆర్ఎస్ మున్సిపల్ అధ్యక్షుడు ఎం. సురేందర్ రెడ్డి, స్థానిక నాయకులు అబ్బవతి నర్సింహ, పంగ అయోధ్య, మోటుపల్లి శ్రీనివాస్,ఎస్. శ్రీనివాస్ గౌడ్,రమణ, ఎస్. మాధవరావు, వినోద్ రెడ్డి పాల్గొన్నారు.


పోచారం మున్సిపల్ నారపల్లిలో దాతల సహాయంతో నిర్మిస్తున్న భూగర్భడ్రైనేజీ నిర్మాణ పనులకు భూమిపూజ చేసిన చైర్మన్ కొండల్ రెడ్డి.

# జాతీయ రహదారిపై రాకపోకలను అడ్డుకుంటున్న కుకీ సంఘాలు



**ఇంఫాల్, ఆగస్టు 21:** మణిపూర్‌లో కుకీ ఆదివాసులు మరోసారి జాతీయ రహదారిని నిర్బంధిస్తున్నట్లు ప్రకటించారు. దిమాపుర్-ఇంఫాల్‌కు వెళ్లే జాతీయ రహదారిపై రాకపోకలను సోమవారం తెల్లవారుజాము నుంచి అడ్డుకొంటున్నారు. ఈ కారణంగా మైతేయిలు నివసించే ఇంఫాల్ లోయకు నిత్యావసర సరఫరాల్లో సమస్యలు తలెత్తుతున్నాయి. జిరిబామ్-ఇంఫాల్ మార్గమైన ఎన్‌హెచ్-37ను కూడా అడ్డుకొనేందుకు యత్నాలు జరుగుతున్నాయి. కుకీ-జో జాతుల రక్షణలో కేంద్ర ప్రభుత్వం విఫలమైనందున, పర్వత ప్రాంతాలకు నిత్యావసర న ర ం క ం ల సరఫరాలో వైఫల్యం కారణంగా జాతీయ రహదారిపై రాకపోకలను అడ్డుకొని ఆందోళనలు చేస్తామని ది కమిటీ ఆన్ ట్రైబల్ యూనిటీ (సివోటియూ) పేర్కొంది. గత వారం నాగా జాతి అధికంగా ఉండే ఉఖ్రుల్ జిల్లాలో ఓ కుకీ-జో విలేజ్ వాలంటీరు హత్యకు గురయ్యాడు. మరోవైపు చురాచాంద్‌పుర్, తెంగ్నౌపాల్ వంటి పర్వత ప్రాంత జిల్లాలకు నిత్యావసరాలను సరఫరా చేసే మార్గాన్ని మైతేయిలు మూసివేశారు. ఆగస్టు 19న అస్సాం రైఫిల్స్ కాన్వాయ్ ముఖ్యమైన ఔషధాలు, పిల్లల టీకాలను తీసుకొని ముందుకెళ్లలేకపోయింది. దీంతో హెలికాప్టర్లలో ఔషధాలను తరలించాల్సి వచ్చింది. వీటితో పాటు కాంగ్పోక్పి, సేనాపతి జిల్లాలకు కూడా ఔషధాల తరలింపును అడ్డుకొన్నారు. దీంతో అల్లరి మూకలను పోలీసులు నియంత్రించాల్సి వచ్చింది. మరోవైపు మణి పూర్ పోలీసులు మాత్రం నిత్యావసరాల రవాణాలో ఇబ్బందులు లేకుండా చూస్తున్నామని ట్విట్టర్‌లో పేర్కొన్నారు. 'నిత్యావసరాలతో వస్తున్న 163 ట్రక్కులకు రక్షణ ఇచ్చి పంపించాం. సున్నితమైన ప్రాంతాల్లో వాహనాల రాకపోకలు సాఫీగా ఉండేలా భద్రతా కాన్వాయ్‌ను కూడా ఇస్తున్నాం' అని వెల్లడించారు.

# దేశ ప్రగతిలో మహిళల కృషి అనిర్వచనీయం

## రాష్ట్రపతి ద్రౌపది ముర్ము



**న్యూఢిల్లీ, ఆగస్టు 21:** జీవితంలో ఎదురయ్యే ఎన్నో సవాళ్లను అధిగమించి ముందుకు సాగుతున్న నారీమణులను రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము కొనియాడారు. ఢిల్లీలోని మానేక్షా సెంటర్ సోమవారం నిర్వహించిన ఆర్మీవైవ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముర్ము నారీశక్తి గురించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ఒక సైనికుడి సతీమణి, ఝార్ఖండ్ నుంచి వచ్చిన ఓ ఉపాధ్యాయురాలు తమజీవితంలో ఎదుర్కొన్న సమస్యలను గురించి పంచుకున్నారు. అంతేకాకుండా ఆత్మస్థైర్యంతో వాటిని ఎదుర్కొన్న తీరును గురించి వివరించారు. అనంతరం ముర్ము మాట్లాడుతూ ముందుగా ఎడబ్ల్యుడబ్ల్యుఎకు సహకరించిన మహిళలకు కృతజ్ఞతలు తెలిపారు. అసోసియేషన్ చేస్తున్న కృషిని ప్రశంసించారు. ఇద్దరు వీర నారీమణుల జీవిత కథలను విన్నాము. క్లిష్ట సమస్యలు ఎదురైనా వారు దృఢ సంకల్పంతో ముందుకు సాగారు. అందుకే మహిళలను నారీశక్తిగా పిలుస్తున్నారు. సంగీతం నుంచి క్షిపణుల తయారీ వరకు మహిళల పాత్ర ప్రత్యేకమైనది. సమాజంలోని అసమానతలను సైతం ధైర్యంగా ఎదుర్కొని విజయం సాధిస్తున్నారు. దేశప్రగతిలో వారి కృషి అనిర్వచనీయం. ప్రతి పురుషుడి విజయం వెనుక ఒక మహిళ ఉంటుందనేది పాత సామెత. కానీ నేరు పురుషుడి పక్కనే ఆమె ఉంటోంది అని అన్నారు. ఆర్మీ చీఫ్ మనోజ్ పాండే సతీమణి అర్చనపాండే కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. అనంతరం మహిళల సాధికారత కోసం ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను ముర్ము సందర్శించారు. ఈ కార్యక్రమంలో ఉపరాష్ట్రపతి జగ్‌దీప్ ధన్‌ఖడ్ సతీమణి సుదేశ్ ధన్‌ఖడ్‌తో పాటు కేంద్రమంత్రి మీనాక్షి లేఃి కూడా పాల్గొన్నారు.

# వణికిస్తున్న తుఫాను, కంపించిన భూమి కాలిఫోర్నియాలో ప్రకృతి విపత్తులు



**వాషింగ్టన్, ఆగస్టు21:** అమెరికాలోని దక్షిణ కాలిఫోర్నియాలోలో ప్రకృతి భయపెడుతోంది. ఇప్పటికే హిల్లరీ తుఫాను విరుచుకు పడుతుండగా నేడు భూకంపం కూడా సంభవించింది. 5.1 తీవ్రతతో ప్రకంపనలు సంభవించినట్లు అమెరికా జియాలాజికల్ సర్వే సంస్థ పేర్కొంది. ఈ భూకంప కేంద్రం వెంచూరా, శాంటా బార్బర మధ్య ఒజైలో వద్ద ఉన్నట్లు గుర్తించారు. ప్రాణనష్టంపై ఎటువంటి సమాచారం లేదని వెంచురా, శాంటా బార్బర మధ్య ఒజైలో వద్ద ఉన్నట్లు గుర్తించారు. ప్రాణనష్టంపై ఎటువంటి సమాచారం లేదని వెంచురా కౌంటీ షరీఫ్ సోషల్ మీడియాలో వెల్లడించారు. ఈ భూప్రకంపనలను లాస్ ఏంజెలెస్ సమీప ప్రాంతాల్లోను గమనించారు. ఆ తర్వాత కూడా 3.1, 3.6 తీవ్రతతో మరో రెండు ప్రకంపనలు వచ్చినట్లు గుర్తించారు. మరోవైపు హిల్లరీ తుఫాను కారణంగా దక్షిణ కాలిఫోర్నియాలోని చాలా చోట్ల కుండపోత వర్షాలు కురుస్తున్నాయి. దాదాపు 2.6 కోట్ల మంది ఈ తుఫాను దెబ్బకు ప్రభావితమయ్యారు. గత 84 ఏళ్లలో రాష్ట్రాన్ని ఈ స్థాయి తుఫాను తాకలేదు. లాస్‌ఏంజెలెస్, ఎడారి ప్రాంతాలైన డెత్‌వ్యాలీ, పామ్‌స్ప్రింగ్‌లో వరదలు వచ్చేలా చేసింది. దీంతో స్టేట్ ఆఫ్ ఎమర్జెన్సీ ప్రకటించారు. ఇప్పటికే ఫెడరల్ ప్రభుత్వ సాయం అందించాలని అధ్యక్షుడు జోబైడెన్ పేర్కొన్నారు. సోమవారం ఈ తుఫాను ఉత్తర దిశగా కదిలి నెవాడాకు చేరుతుందని అంచనావేశారు. అతి భారీ వర్షాలు కురిసే ప్రమాదం ఉందని అంచనావేస్తున్నారు. దీంతో మెరుపు వరదలు, కొండచరియలు విరిగిపడటం వంటి ఘటనలు చోటు చేసుకుంటాయని నేషనల్ వెదర్ సర్వీస్ హెచ్చరికలు జారీ చేసింది. ఒరెగాన్, ఇదాహుల్లో 5 సెంటీమీటర్ల వర్షం కురిసే అవకాశం ఉందని చెబుతున్నారు. మెక్సికోలో కొండచరియలు విరిగిపడి ఒక వ్యక్తి మృతిచెందాడు. లాస్ ఏంజెలెస్ యూనిఫైడ్ స్కూల్ డిస్ట్రిక్ట్‌ను తెరవరని ప్రకటించారు. అమెరికాలోని రెండో అతిపెద్ద స్కూల్ డిస్ట్రిక్ట్ ఇదే. ఇక్కడ ప్రధానమైన మూడు రహదారులను మూసివేశారు. పామ్‌స్ప్రింగ్స్‌లో దాదాపు ఆరెనెలల్లో కురిసే వర్షం కేవలం ఆరు గంటల్లో కురిసినట్లు రికార్డులు చెబుతున్నాయి.

# అత్యాచారం వల్ల తల్లికావడం కోలుకోలేని గాయమే

## 27 వారాల గర్భవిచ్ఛిత్తికి సుప్రీం అనుమతి



**న్యూఢిల్లీ, 21:** వైవాహిక బంధానికి వెలుపల తన సమ్మతి లేకుండా బలవంతంగా గర్భం దాల్చాల్సి రావడం కోలుకోలేని గాయం లాంటిదేనని, ఆ పరిస్థితి తీవ్ర మనోవేదనకు గురిచేస్తుందని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. సామూహిక అత్యాచారానికి గురై, గర్భం దాల్చిన మహిళ తన 27 వారాల గర్భాన్ని విచ్ఛిత్తి చేసుకునేందుకు కోర్టు అనుమతించింది. ఈ సందర్భంగా బాధిత మహిళ కేసులో గుజరాత్ హైకోర్టు వ్యవహరించిన తీరును సర్వోన్నత న్యాయస్థానం తప్పుపట్టింది. మన వివాహ వ్యవస్థలో ఓ మహిళ తల్లవడం అనేది ఆ దంపతులకే కాదు, వారి కుటుంబసభ్యులకు అత్యంత సంతోషకరమైన విషయం. కానీ వివాహ బంధానికి వెలుపల తన సమ్మతి లేకుండా గర్భం దాల్చడం అనేది ఆ మహిళ జీవితానికి హానికరం. ముఖ్యంగా అత్యాచారం కారణంగా గర్భం రావడం బాధిత మహిళను తీవ్ర వేదనకు గురిచేస్తుంది. ఇది ఆమె శారీరక, మానసిక ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపిస్తుంది. ఓ మహిళ లైంగిక దాడిని ఎదుర్కోవడమే అత్యంత బాధాకరమంటే దాని ఫలితంగా ఆమె గర్భం దాల్చడం కోలుకోలేని గాయమే అవుతుంది అని జస్టిస్ బి.వి.నాగరత్న, జస్టిస్ ఉజ్జల్ భూయాన్ ధర్మాసనం వ్యాఖ్యానించింది. ఈ కేసులో బాధిత మహిళ గర్భవిచ్ఛిత్తికి గుజరాత్ హైకోర్టు అనుమతించకపోవడం సరికాదని సుప్రీంకోర్టు ధర్మాసనం అసహనం వ్యక్తం చేసింది. బాధిత మహిళ వ్యథ, వైద్య రిపోర్టులను పరిగణనలోకి తీసుకుని ఆమె తన 27 వారాల గర్భాన్ని తొలగించుకునేందుకు సుప్రీంకోర్టు అనుమతిచ్చింది. రేపే ఆమె ఆసుపత్రిలో చేరాలని ఆదేశించింది. ఒకవేళ, విచ్ఛిత్తి ప్రక్రియ సమయంలో పిండం సజీవంగా ఉంటే ఇంక్యుబేషన్‌లో పెట్టి సంరక్షించాలని సూచించింది. ఆ తర్వాత చట్టప్రకారం ఆ చిన్నారి సంరక్షణ బాధ్యతలను రాష్ట్ర ప్రభుత్వం చూసుకోవాలని వెల్లడించింది.

# అధికారంలోకి వస్తే.. భారత్‌పై ప్రతీకార పన్ను

## ట్రంప్ నోట మళ్లీ అదే మాట



**వాషింగ్టన్, ఆగస్టు 21:** అమెరికా పాలనా పగ్గాల కోసం పోటీపడుతున్న మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి భారత్‌తో సుంకాల' తెరపైకి తీసుకొచ్చారు. కొన్ని అమెరికా ఉత్పత్తులపై భారత్ అత్యధిక పన్నులు విధిస్తోందని ఆరోపించిన ఆయన 2024 అధ్యక్ష ఎన్నికల్లో తాను అధికారంలోకి వస్తే ఢిల్లీపై ప్రతీకార పన్నులు విధిస్తానని బెదిరింపులకు దిగారు. 2019లో ట్రంప్ అమెరికా అధ్యక్షుడిగా ఉన్న సమయంలో భారత్‌ను ఆయన 'టారిఫ్ కింగ్' అని పేర్కొన్న విషయం విదితమే. ఈ క్రమంలోనే భారత్‌కు జీఎస్‌పిని రద్దు చేశారు. ఈ హోదా వల్ల భారత్ మార్కెట్లలోకి సమాన, హేతుబద్ధ సంధానత లభించలేదని ఆయన ఆరోపించారు. జీఎస్‌పి (జనరలైజ్డ్ సిస్టమ్ ఆఫ్ ప్రిఫరెన్సెస్) కింద అమెరికాకు అర్హత గల అభివృద్ధి చెందుతున్న దేశాలు సుంకం రహిత ఎగుమతులు చేయడానికి వీలుంటుంది. తాజాగా ఈ సుంకాల అంశాన్ని మరోసారి ప్రస్తావించిన ట్రంప్, భారత పన్ను రేట్లపై మళ్లీ ఘాటు వ్యాఖ్యలు చేశారు. 'హార్లే-డేవిడ్‌సన్ లాంటి అమెరికా ఉత్పత్తులపై భారత్ పెద్దమొత్తంలో టారిఫ్‌లు విధిస్తోంది. అక్కడ 100శాతం, 150శాతం, 200 శాతం పన్నులు ఉన్నాయి. ఇలా అయితే మన కంపెనీలు భారత్‌లో ఎలా వ్యాపారం చేయగలవు? మనం వారి దేశానికి వెళ్లి అక్కడే ప్లాంట్‌ను నిర్మిస్తే, మనకు టారిఫ్‌లు ఉండవు. అలా చేయాలనే భారత్ కోరుకుంటోంది' అని ట్రంప్ వ్యాఖ్యానించారు. 'మన ఉత్పత్తులకు భారత్ 200 శాతం పన్నులు వసూలు చేస్తుంటే మనం మాత్రం వారి ఉత్పత్తులకు ఎలాంటి సుంకాలు విధించకూడదా? అది సరికాదు. మనం పన్నులు కడితే వారి నుంచి కూడా వసూలు చేయాల్సిందే. 2024 అధ్యక్ష ఎన్నికల్లో నన్ను గెలిపించి అధికారంలోకి తీసుకొస్తే, భారత్‌పై పరస్పర సమానమైన ప్రతీకార పన్నును విధిస్తాను' అని ట్రంప్ హెచ్చరించారు. ట్రంప్ హయాంలో భారత్‌కు రద్దయిన జనరలైజ్డ్ సిస్టమ్ ఆఫ్ ప్రిఫరెన్స్ (జీఎస్‌పి) హోదాను పునరుద్ధరించేందుకు ఇరు దేశాల మధ్య ప్రస్తుతం చర్చలు జరుగుతున్నాయి. 2024 అధ్యక్ష ఎన్నికల కోసం రిపబ్లికన్ పార్టీ అభ్యర్థిత్వానికి పోటీపడుతున్న ట్రంప్, ప్రైమరీ డిబేట్లకు తాను హాజరుకాబోనని వెల్లడించారు. ఈ బుధవారం జరిగే రిపబ్లికన్ ప్రెసిడెన్షియల్ ప్రైమరీ డిబేట్‌లో తాను పాల్గొనట్లేదని తెలిపారు. భవిష్యత్తులో జరిగే డిబేట్లకు కూడా రాబోనని చెప్పారు. 'నేనెవరో ఎంత విజయవంతంగా అధ్యక్ష పదవిని నిర్వర్తించానో ప్రజలందరికీ తెలుసు. అందువల్ల నేను చర్చలు చేపట్టాల్సిన అవసరం లేదు' అని ట్రంప్ తన ట్రూత్ సోషల్ మీడియా ఖాతాలో రాసుకొచ్చారు. సాధారణంగా రిపబ్లికన్ పార్టీ తరపున అధ్యక్ష అభ్యర్థిత్వానికి పోటీ చేసే నేతల మధ్య దశల వారీగా బహిరంగ డిబేట్‌లు జరుగుతుంటాయి.

# విమానంలో మహిళా సిబ్బందికి లైంగిక వేధింపులు - ప్రయాణికుడి అరెస్ట్

**బెంగళూరు, ఆగస్టు 21:** విమానాల్లో మహిళా సిబ్బందిపై లైంగిక వేధింపులకు పాల్పడుతున్న ఘటనలు ఇటీవలి కాలంలో తరచుగా చోటుచేసుకుంటున్నాయి. తాజాగా మాలే నుంచి బెంగళూరు బయల్దేరిన విమానంలో ఓ ప్రయాణికుడు మహిళా సిబ్బందిని లైంగిక వేధింపులకు గురి చేసిన ఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. ఈ ఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. ఈ ఘటనపై విమానయానసంస్థ ఫిర్యాదు చేయడంతో ప్రయాణికుడిని బెంగళూరు పోలీసులు అరెస్టు చేశారు. పోలీసులు, విమానయాన సంస్థ తెలిపిన వివరాల ప్రకారం ఇండిగోఫ్లైట్ 6ఈ 1128 విమానం మాలే నుంచి బెంగళూరుకు బయల్దేరింది. విమానంలో మాల్దీవులకు చెందిన అక్రమ్ అహ్మద్ అనే ప్రయాణికుడు మద్యం కావాలని మహిళా సిబ్బందిని కోరాడు. అతనికి మద్యం గ్లాసు ఇచ్చేందుకు వెళ్లిన సమయంలో ఆమెను అసభ్యకరరీతిలో తాకుతూ వేధింపులకు గురిచేశాడని పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. అక్రమ్ ప్రవర్తనను గమనించి ప్రశ్నించేందుకు వచ్చిన మిగతా మహిళా సిబ్బందిని అసభ్య పదజాలంతో దూషిస్తూ వారిని కూడా లైంగిక వేధింపులకు గురిచేసినట్లు ఫిర్యాదులో తెలిపారు. విమానం బెంగళూరు చేరుకున్న అనంతరం మహిళా సిబ్బంది సిఐఎస్ఎఫ్ అధికారులకు సమాచారం అందించడంతో అక్రమ్‌ను అదుపులోకి తీసుకుని స్థానిక పోలీసులకు అప్పగించారు. ఈ ఘటనపై ఇండిగో సిబ్బంది ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు. కొద్దిరోజుల క్రితం ఢిల్లీ నుంచి ముంబయి వెళుతున్న స్పైస్‌జెట్ విమానంలో ఓ ప్రయాణికుడు మహిళా క్యాబిన్ సిబ్బందితో పాటు తోటి మహిళా ప్రయాణికులను లైంగిక వేధింపులకు గురిచేశాడు. వారిని అనుచిత రీతిలో ఫొటోలు, వీడియోలు తీస్తూ వేధించాడు. ఇందుకు సంబంధించిన వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్ కావడంతో ఢిల్లీ పోలీస్, పౌరవిమానయాన సంస్థలకు ఢిల్లీ మహిళా కమిషన్ నోటీసులు జారీ చేసింది.



# తీరానికి కొట్టుకొచ్చిన 250 కేజీల డ్రగ్స్!

**ముంబయి, ఆగస్టు21:** మహారాష్ట్ర లోని రత్నగిరి జిల్లాలో గత వారం రోజులుగా తీర ప్రాంతాలకు పెద్ద ఎత్తున మాదకద్రవ్యాలు కొట్టుకొచ్చాయి. ఆరు రోజుల్లో 250 కేజీలకు పైగా హాశీష్‌ను కస్టమ్స్ విభాగం స్వాధీనం చేసుకున్నట్లు అధికారులు సోమవారం వెల్లడించారు. ఆగస్టు 14 నుంచి 19వ తేదీ మధ్య కర్దే, లద్ఘర్, కెల్షి, కొల్తారే, మురుద్, బురోంది, బోరియా బీచ్‌లు, దభోల్ క్రీక్ నుంచి ఈ మాదకద్రవ్యాలను స్వాధీనం చేసుకున్నట్లు అధికారులు తెలిపారు. తొలుత కర్దే బీచ్‌లో ఆగస్టు 14వ తేదీన 12 కేజీల బరువున్న పది ప్యాకెట్లను గుర్తించారు. వాటిని పరిశీలించగా హాశీష్ డ్రగ్స్ అని తేలినట్లు అధికారులు తెలిపారు. ఆ తర్వాత వరుసగా మిగతా బీచ్‌ల్లోనూ ఈ ప్యాకెట్లను గుర్తించినట్లు తెలిపారు. అఫ్గానిస్థాన్ నుంచి ఈ డ్రగ్స్ వచ్చినట్లు కస్టమ్స్ డిపార్ట్‌మెంట్ అధికారులు అనుమానిస్తున్నారు. విదేశీ నౌకల నుంచి ఇది సముద్రంలో పడిపోయి ఉంటుందని, లేదా ఉద్దేశపూర్వకంగా స్మగ్లింగ్ కోసం దీన్ని పడేసి వెళ్లిపోయి ఉంటారని భావిస్తున్నారు. స్థానికుల సమాచారంతో ఈ మాదకద్రవ్యాలను గుర్తించిన అధికారులు ఈ ప్రాంతాల్లో మరిన్ని సోదాలు చేపడుతున్నారు. తీర ప్రాంతాల్లో ఇలాంటి అనుమానాస్పద ప్యాకేజీలు కనిపిస్తే వెంటనే సమాచారం ఇవ్వాలని స్థానికులకు సూచిస్తున్నారు.

# గుజరాత్ హైకోర్టులో ఏం జరుగుతోంది? సుప్రీంకోర్టు ఫైర్

**గాంధీనగర్, ఆగస్టు 21:** మన దేశంలో కింది కోర్టులు ఇచ్చిన తీర్పుల్ని సవరించి పైకోర్టులు తీర్పులు ఇవ్వడం చూస్తూనే ఉన్నారు. అలాగే కింది కోర్టులు ఇచ్చిన తీర్పుల్ని సమర్థిస్తూ పైకోర్టులు ఉత్తర్వులు ఇవ్వడం కూడా చూశాం. కానీ గుజరాత్ హైకోర్టు మాత్రం గతంలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుకు భిన్నంగా మరో తీర్పు ఇచ్చి వివాదంలో చిక్కుకుంది. ఈ వ్యవహారం కాస్తా సుప్రీంకోర్టులో విచారణకు రావడంతో అత్యున్నత న్యాయస్థానం తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేసింది. ఇంతకీ ఏం జరిగిందంటే..ఓ అత్యాచార బాధితురాలు తన గర్భాన్ని తొలగించుకోవడానికి అనుమతి కోరుతూ దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ జరిపిన గుజరాత్ హైకోర్టు దీన్ని తోసిపుచ్చింది. దీనిపై ఆమె సుప్రీంకోర్టును ఆశ్రయించడంతో విచారణ జరిపిన అత్యున్నత న్యాయస్థానం పలు కీలక అంశాల్ని ప్రస్తావించింది. ముఖ్యంగా గతంలో తాము చేసిన తీర్పుకు వ్యతిరేకంగా గుజరాత్ హైకోర్టు తీర్పు ఇవ్వడాన్ని తీవ్రంగా తప్పుబట్టింది. గుజరాత్ హైకోర్టులో ఏం జరుగుతోందని ఈ కేసు విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు ప్రశ్నించింది. భారతదేశంలోని ఏ కోర్టు కూడా ఉన్నత న్యాయస్థానం ఆదేశాలకు వ్యతిరేకంగా ఉత్తర్వులు ఇవ్వదు. ఇది రాజ్యాంగ తత్వశాస్త్రానికి కూడా విరుద్ధమని జస్టిస్ బివి నాగరత్న, జస్టిస్ ఉజ్జల్ భుయాన్‌లతో కూడిన సుప్రీంకోర్టు ధర్మాసనం వ్యాఖ్యానించింది. రేప్ బాధితురాలు గర్భం తొలగించుకోవడానికి గుజరాత్ హైకోర్టు నిరాకరించడంపై సుప్రీం ధర్మాసనం ఆశ్చర్యం వ్యక్తంచేసింది. గుజరాత్ ప్రభుత్వం తరపున వాదిస్తున్న సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా, కేవలం క్లరికల్ ఎర్రర్ సరిదిద్దేందుకే హైకోర్టు ఈ ఉత్తర్వులు జారీచేసిందని సుప్రీంకోర్టుకు తెలిపారు. హైకోర్టు గత ఆదేశాల్లో క్లరికల్ లోపం ఉందని, అది తాజాగా పరిష్కరించినట్లు పేర్కొన్నారు. ఇది కేవలం అపార్థం వల్లేనన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున ఈ ఆదేశాలు వెనక్కి తీసుకోవాలని హైకోర్టును కోరతా మన్నారు. దీనిపై మండిపడిన సుప్రీంకోర్టు, అత్యాచార బాధితురాలి పిటిషన్‌పై నిర్ణయం తీసుకోవడంలో హైకోర్టు చేసిన జాప్యంతో ఆమె విలువైన సమయం వృథా అయిందని సుప్రీం ధర్మాసనం పేర్కొంది. హైకోర్టు అలసత్వాన్ని తప్పు బడుతూ సుప్రీంకోర్టు గుజరాత్ ప్రభుత్వంతో పాటు ఇతరులకూ నోటీసులు జారీచేసింది.

# ఇండియా కూటమి ముంబయి భేటీకి వెళతాం ఆప్ కన్వీనర్ ఢిల్లీ సిఎం కేజ్రీవాల్


**న్యూఢిల్లీ, ఆగస్టు 21:** మహారాష్ట్ర రాజధాని ముంబయిలో ఈనెలాఖరులోజరిగే ఇండియా కూటమి సమావేశానికి హాజరవుతామని ఢిల్లీముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌తెలిపారు. ముంబయి సదస్సుకు వెళతామని, సమావేశం వివరాలు కూడా మీకే చెపుతామంటూ మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ ఢిల్లీ సిఎం వెల్లడించారు.



ఈనెల 31, సెప్టెంబరు 1వ తేదీల్లో ముంబయిలో ఇండియా కూటమి సమావేశాలు జరగనున్నాయి. ఇప్పటికి రెండు విడతలు పూర్తయిన ఈ సమావేశం మూడోసారి ముంబయిలో జరగనున్నట్లు తేలింది. ఈ కూటమి సదస్సుకు ఈసారి ఉద్ధవ్ థాకరే శివసేన పార్టీ ఆతిథ్యం ఇస్తోంది. బెంగళూరు సమావేశం తరహాలోనే ముంబయి సమావేశం కూడా జరుగుతోంది. ఈ సమా వేశంలోనే పార్టీలు తమతమ మధ్య ఉన్న అభిప్రాయభేదాలపై చర్చించుకుంటారని తెలిసింది. ఎన్సీపీ శరద్‌పవార్ పార్టీ, థాకరే శివసేనవర్గాలు సంయుక్తంగా ఈ సదస్సుకు ఆతిథ్యం ఇస్తున్నాయి. ఇండియా బ్లాక్ మొదటి సమావేశం జూన్‌నెలలో పాట్నాలో జరిగింది. రెండో విడత భేటీ బెంగళూరులోజరిగిన సంగతి తెలిసిందే. బెంగళూరు సమావేశంలోనే కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున్‌ఖర్గే అపోజిషన్ బ్లాక్‌పేరును ప్రకటించారు. భారత జాతీయ అభివృద్ధి సమ్మిళిత కూటమి (ఇండియా)గా పేరును ప్రకటించారు. 26 పార్టీలు నాలుగు గంటల పాటు చర్చించిన అనంతరం ఈ పేరును ప్రకటిం చారు. మొత్తం 11 మంది సభ్యుల కమిటీ సమ న్వయంకోసం ఏర్పాటవుతుందని, కన్వీనం "పేరును వచ్చే సమావేశంలోనే ప్రకటిస్తామని తెలిపారు. కాంగ్రెస్, టిఎంసి, డిఎంకె, ఆప్, జెడియు, ఆర్జేడి, జెఎంఎం, ఎన్సీపీ పవార్, శివసేన థాకరే, ఎస్‌పి, ఎన్సీ, పిడిపి, సిపిఎం, సిపిఐ ఆరెల్డీ, ఎండిఎంకె, కొంగునాడు మక్కదీవశీయ కడ్చి, విసికె, ఆర్‌ఎస్‌పి, సిపిఐఎంఎల్ లిబరేషన్, ఫార్వార్డ్ బ్లాక్, ఐయుఎంఎల్, కేరళ కాంగ్రెస "(జోసెఫ్)'కేరళ కాంగ్రెస్(మణి), అప్నాదళ్ (కామెరవాడి), ఎంఎంకె పార్టీలు సభ్యులుగా ఉన్న సంగతి తెలిసిందే.

# నా భర్త రాజకీయ జీవితం కిరాతకంగా ముగిసింది:సోనియా

**న్యూఢిల్లీ, ఆగస్టు 21:** భారత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 79వ జయంతిని పురస్కరించుకుని ఢిల్లీలో జరిగిన ఓ అవార్డు కార్యక్రమంలో తన భర్త రాజకీయ జీవితం అత్యంత క్రూరంగా ముగిసిందని చెబుతూ భావోద్వేగానికి లోనయ్యారు కాంగ్రెస్ మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ. భారత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 79వ జయంతి సందర్భంగా వీర్ భూమిలో ఆయనకు నివాళులర్పించి ఢిల్లీలోని జవహర్ భవన్‌లో జరిగిన జాతీయ సద్భావన అవార్డు ప్రదానోత్సవ కార్యక్రమానికి హాజరయ్యారు. సోనియా గాంధీ. ఈ కార్యక్రమంలో ఆమెతో పాటు కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు మల్లిఖార్జున్ ఖర్గే, మరికొంత మంది కాంగ్రెస్‌నేతలు పాల్గొన్నారు. 25వ జాతీయ సద్భావన అవార్డు ప్రదానోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న సోనియా గాంధీ గురించి మాట్లాడుతూ, నా భర్త రాజీవ్ గాంధీ రాజకీయ జీవితం చాలా తొందరగా అత్యంత కిరాతకంగా ముగిసినప్పటికీ ఆయన ఈ కొంత కాలంలోనే ఎవ్వరికి సాధ్యం కాయాన్ని ఎన్నో ఘనతలు సాధించారన్నారు. ఆయనకు దొరికిన కొద్దిపాటి సమయంలోనే దేశం కోసం, ముఖ్యంగా మహిళా సాధికారత కోసం ఎంతో చేశారని జ్ఞాపకముచేశారు. రాజీవ్ గాంధీ ముందుచూపుతో వ్యవహరించడం వల్లనే ఈ రోజు దేశవ్యాప్తంగా పంచాయతీల్లోనూ, మున్సిపల్ కార్యవర్గాల్లోనూ మహిళలు సుమారు 15 లక్షల మందిద ఉన్నారన్నారు. ఇదంతా ఆనాడు రాజీవ్ గాంధీ పంచాయతీల్లోనూ, మున్సిపాలిటీల్లో మహిళలకు మూడో వంతు స్థానం కల్పించడానికి చేసిన కృషి ఫలితమేనన్నారు. అలాగే ఓటు హక్కును 21యేళ్ల నుంచి 18 యేళ్లకు కుదించిన ఘనత కూడా ఆయనకే దక్కుతుందన్నారు. ఈ సందర్భంగా సోనియా గాంధీ ప్రస్తుత పరిస్థితుల గురించి వివరిస్తూ మత సామరస్యాన్ని చెడగొట్టి శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తూ విద్వేషాలను రెచ్చగొట్టడమే ప్రధాన ఎజెండాగా చేసుకుంటున్నారు. వీరికి మరికొంత మంది మద్దతు తెలపడం చాలా ఆశ్చర్యంగా అనిపిస్తుందన్నారు. రాజీవ్ గాంధీ మత, జాతి, భాష, సంస్కృతులను సున్నితమైన అంశాలుగా చెబుతూ వీటిని అందరం కలిసి పండగలా నిర్వహించుకుంటేనే జాతి ఐక్యత సాధ్యమని నమ్మేవారన్నారు. దివంగత ప్రధాని రాజీవ్ గాంధీ తన తల్లి ఇందిరా గాంధీ మరణానంతరం 40యేళ్ల వయసులో ప్రధానమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన ఆయన 1989 డిసెంబరు 2 వరకు ఆ పదవిలో కొనసాగారు. 1944, ఆగస్టు 24న జన్మించిన ఆయన ఎల్టీటిఇ ఆత్మాహుతి దాడిలో 1991, మే 21న మృతి చెందారు. ఈ జాతీయ ప్రధాని రాజీవ్ గాంధీ తన తల్లి ఇందిరా గాంధీ మరణానంతరం 40యేల్ల వయసులో ప్రధానమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన ఆయన 1989 డిసెంబరు 2 వరకు ఆ పదవిలో కొనసాగారు. 1944, ఆగస్టు 24న జన్మించిన ఆయన ఎల్టీటిఇ ఆత్మాహుతి దాడిలో 1991, మే 21న మృతి చెందారు. ఈ జాతీయ సద్భావనా అవార్డు 2021-22 సంవత్సరానికి గాను రాజస్థాన్‌లోని గురుకుల పాఠశాల బానస్థలి విద్యాపీఠ్ మహిళల గురుకుల సంస్థకు అందచేశారు. ఆ సంస్థ తరపున సిద్ధార్థ శాస్త్రి మాజీ ఉపరాష్ట్రపతి హమీద్ అన్సారీ చేతుల మీదుగా అవార్డును స్వీకరించారు.



# చిన్నారులను చిదిమేసిన నర్సుకు జీవించినంతకాలం జైలుశిక్ష

**లండన్, ఆగస్టు 21:** లండన్ ఆసుపత్రిలో చిన్నారులకు విషపు ఇంజక్షన్లు ఇచ్చి హతమార్చిన నర్సుకు జీవించినంతకాలం జైలుశిక్షను విధించారు. కొత్తగా జన్మించిన ఏడుగురు పసికందులపై విషప్రయోగంచేసి హత్యచేసినందుకుగాను మాంచెస్టర్‌న్యాయమూర్తి ఈఆదేశాలు జారీచేసారు. లక్కీ లెట్‌బీ అనే నర్సు ఈ ఘాతుకానికి పాల్పడిన సంగతి తెలిసిందే. ఇలాంటి హేయకరమైన నేరాలకు సంబంధించి నిందితులను ఉపేక్షించడం న్యాయబద్ధం కాదని జడ్జి అభిప్రాయపడ్డారు. ఇక జీవితకాలంలో ఆమెను ఎప్పటికీ విడుదలచేయకూడదని కూడా జడ్జి అభిప్రాయపడ్డారు. ప్రతి ఒక్క నేరానికి గాను నిందితురాలు తన మిగిలిన జీవితం మొత్తం జైలులోనే గడపాలనిజడ్జి జేమ్స్ గాస్‌తీర్పు చెప్పారు. 33 ఏళ్ల లెట్బీ ఉద్దేశ్యపూర్వకంగానే ఈ ఘోరానికి పాల్పడిందని, పైశాచిక ప్రవృత్తి ఆమెలోపేరుకుని ఉన్నదని, ఆమె చేసిననేరాలకు బాధ్యత వహించడం కూడా లేదని జడ్జి పేర్కొన్నారు. ఆమెచేతిలో చిన్నారులు తీరనిబాధ అనుభవించి ఉంటారని అన్నారు. ఈ చిన్నారులకు సంబంధించిన లెట్‌బీ మెడికల్‌రికార్డులను కూడా తస్కరించి తన వద్దనేభద్రపరుచుకుంది. పోలీసులు ఆమె ఇంట్లో తనిఖీచేసినసందర్భంగా ఇవన్నీ బయటపడ్డాయి. ఆమె క్షమాపణకు అర్హురాలు కాదని, ఎలాంటి రాజీ ప్రశ్నేలేదని జడ్జి స్పష్టంచేసారు. ఈ శిక్షతోపాటే మరో 70 మంది నేరస్తులు ఇదేవిధమైన జీవితకాల శిక్షను బ్రిటన్‌లో అనుభవిస్తున్నారు. అంతకుముందు మైరా హిండ్లే అనే మహిళ కూడా ఇదేవిధమైన శిక్షపడింది. 1960లో తన బాయ్‌ఫ్రెండ్‌తోకలిసి ఐదుగురు చిన్నారులను హతమార్చింది. సీరియల్ కిల్లర్స్ రోజ్‌వెస్ట్, జోన్నా డెన్ని, హిండ్లీ వంటివారు జైలులోనే 2002లో చనిపోయారు. ఒక వైద్యుడు హారాల్డ్ షిప్‌మాన్ 15 మంది రోగులను హత్యచేసారన్న అనుమానంపై ఆతడికి సైతం జీవితకాలపు శిక్ష విధించారు.

అధికారికంగా 15 అని చెపుతున్నా సుమారు 250మందికిపైగా హత్యచేసినట్లు అధికారులు దర్యాప్తులో తేల్చారు.



# స్నేహితుడి కుమార్తెపై లైంగిక దాడి ఢిల్లీ స్త్రీశిశుసంక్షేమశాఖ అధికారి, భార్య అరెస్టు

**న్యూఢిల్లీ, ఆగస్టు 21:** స్నేహితుడి కుమార్తెను తానే సాకుతానని నమ్మబలికి తన ఇంటికి తెచ్చుకున్న ఢిల్లీ స్త్రీశిశుసంక్షేమశఖ అధికారిపై పోక్సో కేసునమోదయింది. ఢిల్లీ ప్రభుత్వశాఖలో డిప్యూటి డైరెక్టర్‌గా పనిచేస్తున్న ప్రేమోదయ్ ఖాఖా ఆతని భార్యను నిందితులుగా గుర్తించి అరెస్టుచేసారు. పదేపదే ఆమెపైలైంగిక దాడి చేయడంతోపాటు గర్భస్రావానికి ప్రయత్నించారని నిందితుడిభార్యపైనా కేసులునమోదయ్యాయి. 51 ఏళ్ల ప్రేమోదయ్‌ఖఖాతోపాటు ఆతనిభార్య సీమా రాణిని అరెస్టుచేసామన్నారు. సీమారాణికి ఈ సంఘటనలు మొత్తం తెలుసునని, అంతేకాకుండా గర్భం దాల్చిన టీనేజి యువతికి గర్భనిరోధక మాత్రలిచ్చి గర్భస్రావానికి ప్రయత్నించిందని సీనియర్ ఢిల్లీపోలీస్ అధికారి సాగర్‌సింగ్ ఖల్సి చెప్పారు. నిందితుడు కూడా స్థానిక గార్డియన్‌గా ఉన్నాడు. అరెస్టుకు ముందే ఖాఖాను తన పోస్టునుంచి సస్పెండ్‌చేసారు. అరవింద్‌కేజ్రీవాల్ ఢిల్లీ పోలీస్ వ్యవస్థ తాత్సారంచేస్తోందన్న విమర్శలపై పోలీస్ స్పందించి అరెస్టుచేసారు. ఖాకాను ఈ చట్టం పరిధిలో గరిష్ట శిక్ష వేయాలన్నారు. ఢిల్లీ మంత్రి అతిషి మాట్లాడుతూ తమ ముఖ్యమంత్రి డిడిని సస్పెండ్‌చేసారని, ఇపుడు పోలీసులు వంతు అని పేర్కొన్నారు. పలుదఫాలుగా నిందితుడు 14 ఏళ్ల మైనర్ బాలికపై అత్యాచారంచేసాడని, దీనితో ఆమె గర్భవతిగా మారిందని, ఇది తెలిసిన ఖాఖా భార్య అబార్షన్ పిల్స్ ఇచ్చారని పోలీసులు తెలిపారు. 2020 నవంబరు నుంచి 2021 జనవరి మధ్యకాలంలో ఈ ఘాతుకానికి పాల్పడినట్లు తెలిపారు. ఢిల్లీలోని సెయింట్ స్టీఫెన్స్ ఆసుపత్రి వైద్యులకు ఈ బాలిక తనపై జరిగిన తీరును వివరించడంతో మొత్తం వెలుగులోకి వచ్చింది.



# పాస్‌పోర్టును నమిలేసిన శునకం..చిక్కుల్లో పడ్డ వరుడు!

**వాషింగ్టన్, ఆగస్టు 21:** ఒక శునకం చేసిన పనికి ఏకంగా పెళ్లి ఆగిపోయే పరిస్థితి ఏర్పడింది. కొన్ని రోజుల్లో పెళ్లి చేసుకునేందుకు వేరే దేశానికి వెళ్లాలనుకున్న వరుడి పాస్‌పోర్ట్‌ను పెంపుడు శునకం నమిలేసింది. దీంతో ఆ వ్యక్తి చిక్కుల్లో పడ్డాడు. ఈ ఘటన అమెరికాలో చోటు చేసుకొంది. డొనాటో ఫ్రాట్టరోలిస్ అనే వ్యక్తికి మాగ్దాలెన్ మజ్రీస్ అనే యువతితో వివాహం నిశ్చయమైంది. ఈ మేరకు వారు ఇటలీలో పెళ్లి చేసుకోవాలనుకున్నారు. వేడుక ఏర్పాట్లలో భాగంగా బయటకు వెళ్లారు. ఈ సమయంలో డొనాటో పెంపుడు శునకం అతడి పాస్‌పోర్టును నమిలేసింది. ఇంటికి చేరుకున్న అనంతరం కుక్క చేసిన పనిని చూసి అందరూ కంగుతిన్నారు. దీంతో వరుడు స్థానిక అధికారుల దగ్గరికి పరుగులు పెట్టాడు. ప్రత్యామ్నాయం కోసం సహాయం కోరాడు. 'ఆగస్టు 31న ఇటలీలో నా వివాహం జరగనుంది.



రాష్ట్ర ప్రభుత్వ ఆరోగ్యశ్రీ హెల్త్‌కేర్ ట్రస్టు చైర్‌పర్సన్‌గా బాధ్యతలు స్వీకరిస్తున్న ప్రొఫెసర్ డా.ఎన్.సుధాకర్‌రావు

# సిద్దిపేటలో హరీశ్ అడ్రస్ గల్లంతుచేస్తా

## మా ఇద్దరికీ టిక్కెట్లు ఇస్తేనే పోటీ

## లేకుంటే స్వతంత్రంగా బరిలోకి

### మంత్రి హరీశ్‌రావుకు మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి ఝలక్

**హైదరాబాద్(అల్వాల్), ఆగస్టు 21, ప్రభాతవార్త:** మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు మంత్రి హరీశ్‌రావుపై మండిపడ్డారు. కుమారుడికి మెదక్ అసెంబ్లీ టికెట్ కేటాయించకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇద్దరికి టిక్కెట్లు ఇస్తేనే పోటీ చేస్తామని లేకుంటే స్వతంత్రులుగా బరిలో ఉంటామని స్పష్టం చేశారు. బిఆర్ఎస్ పార్టీ సోమవారం అభ్యర్థులను ప్రకటించిన నేపథ్యంలో మైనంపల్లి వ్యాఖ్యలు సంచలనంగా మారాయి. తిరుమల శ్రీవారి సందర్శన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. హరీశ్‌రావు వలనే ఇప్పటివరకు మెదక్ అభివృద్ధి చెందలేదని ఆ ప్రాంతం తన జాగీరుగా ఆయన వ్యవహారిస్తున్నారని తెలిపారు. సిద్ధిపేట నుంచి తాను స్వయంగా బరిలోకి దిగుతానని, మంత్రి హరీశ్ అడ్రస్ గల్లంతు చేస్తానన్నారు. ఉద్యమానికి ముందు నీ పరిస్థితి ఏమిటో గుర్తించాలని నేడు వేల కోట్లు ఎక్కడ నుంచి వచ్చాయని ప్రశ్నించారు. తన కుమారుడు మైనంపల్లి రోహిత్ సొంత డబ్బు కోట్లాది రూపాయలు ఖర్చు పెట్టి నియోజకవర్గంలో సేవ చేశాడని వివరించారు. ఇదిలా ఉండగా బిఆర్ఎస్ ప్రకటించిన జాబితాలో మల్కాజిగిరి అభ్యర్థిగా మైనంపల్లిని అధిష్ఠానం ప్రకటించింది. రెండోసారి టిక్కెట్ లభించడంపై స్థానిక పార్టీ నేతలు సంబురాలులో ఉండగా తమ నాయకుడు వ్యాఖ్యలు వారిని కలవరానికి గురి చేశాయి. మల్కాజిగిరి బిఆర్ఎస్ భవిష్యత్తు ఎలా ఉంటుందనేది వేచి చూడాల్సిందే.

# నేడు ఎంసెట్ స్పెషల్ ఫేజ్ కౌన్సెలింగ్ వెబ్ఆప్షన్లకు తుదిగడువు

### 26న సీట్ల కేటాయింపు

**హైదరాబాద్, ఆగస్టు 21, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీల్లో 2023-24 విద్యా సంవత్సరంలో మొదటి సంవత్సరం ఇంజినీరింగ్ కోర్సుల్లో అడ్మిషన్ల కోసం నిర్వహించే ఎంసెట్-2023 స్పెషల్ ఫేజ్ కౌన్సెలింగ్‌కు సంబంధించిన వెబ్ఆప్షన్ల ప్రక్రియ నేటి(మంగళవారం)తో ముగియనుంది. వీరికి ఈ నెల 26న సీట్ల కేటాయింపు చేయనున్నారు. ఇందుకు సంబంధించి ఇప్పటికే రిజిస్ట్రేషన్ ప్రక్రియను ప్రారంభించారు. దరఖాస్తు చేసుకున్న వారికి గత శుక్రవారం సర్టిఫికెట్ వెరిఫికేషన్‌ను పూర్తి చేశారు. ఇప్పటికే వెబ్ ఆప్షన్ల ప్రక్రియ ప్రారంభం కాగా.. నేటితో ఆప్షన్ల ప్రక్రియ ముగియనుంది. వెబ్ ఆప్షన్లు ఇచ్చిన వారికి ఈ నెల 26న సీట్ల కేటాయింపు చేయనున్నారు. సీటు పొందిన వారు ఈ నెల 26 నుంచి 28 వరకు ఫీజు చెల్లించి సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాలని .. ఈ నెల 27 నుంచి 29 వరకు సీటు పొందిన కాలేజీల్లో చేరాలని స్పష్టం చేశారు. స్పెషల్ ఫేజ్‌లో మొత్తం 45 కోర్సుల్లో 19,049 సీట్లు అందుబాటులో ఉన్నట్టు ప్రకటించారు.

# అకౌంట్స్ ఆఫీసర్స్ పరీక్షల ప్రాథమిక కీ విడుదల

### 23 - 25 వరకు అభ్యంతరాలు స్వీకరణ: టిఎస్‌పిఎస్సీ

**హైదరాబాద్, ఆగస్టు 21, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ శాఖలో అకౌంట్స్ ఆఫీసర్, జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్, సీనియర్ అకౌంటెంట్ పోస్టులకు తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్(టీఎస్‌పీఎస్‌సీ) కంప్యూటర్ బేస్డ్ రిక్రూట్‌మెంట్ టెస్ట్(సీబీఆర్‌టీ) పరీక్షను నిర్వహించిన సంగతి తెలిసిందే. ఈ పోస్టుల రిక్రూట్‌మెంట్ కోసం ఈ నెల 8న పరీక్షను నిర్వహించిన సంగతి తెలిసిందే. ఈ పోస్టుల భర్తీ కోసం టీఎస్‌పీఎస్‌సీ నోటిఫికేషన్ నంబర్ 32-20222 ను డిసెంబర్ 31, 2022లో జారీ చేసిన విషయం తెలిసిందే. పరీక్షలకు సంబంధించిన రెస్పాన్స్ షీట్స్‌ను ఇప్పటికే కమిషన్ వెబ్‌సైట్‌లో పొందుపర్చినట్టు కమిషన్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపింది. రెస్పాన్స్ షీట్స్‌ను సెప్టెంబర్ 20 వరకు అభ్యర్థులకు అందుబాటులో ఉంచుతామని తెలిపిన టీఎస్‌పీఎస్‌సీ ఆ తరువాత అందుబాటులో ఉండవని ప్రకటనలో స్పష్టం చేసింది. ప్రాథమిక కీని విడుదల చేసిన నేపథ్యంలో.. ప్రాథమ కీపై అభ్యర్థుల నుంచి ఈ నెల 23 నుంచి 25 సాయంత్రం 5 గంటలవరకు అభ్యంతరాలను స్వీకరించనున్నట్టు టీఎస్‌పీఎస్‌సీ ఓ ప్రకటనలో స్పష్టం చేసింది.

# నేడు సిపిజిఇటి-2023 ఫలితాలు

### ఉన్నత విద్యామండలి కార్యాలయంలో విడుదల

**హైదరాబాద్, ఆగస్టు 21, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని వివిధ పీజీ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన కామన్‌పీజీఎంట్రన్స్ ఎగ్జామ్(సీపీజీఈటీ)-2023 ఫలితాలను నేడు(మంగళవారం) విడుదల చేయనున్నారు. నేడు మధ్యాహ్నం 3.30 గంటలకు హైదరాబాద్‌లోని తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి కార్యాలయంలో విడుదల చేయనున్నారు. ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ప్రొఫెసర్ ఆర్ లింబాద్రి ఫలితాలను విడుదల చేయనున్నారు. ఈ కార్యక్రమంలో ఓయూ వీసీ ప్రొఫెసర్ డి రవీందర్, సీపీజీఈటీ-2023 కన్వీనర్ ప్రొఫెసర్ ఐ పాండురంగారెడ్డి పాల్గొంటారు. రాష్ట్ర యూనివర్సిటీలైన ఉస్మానియా, కాకతీయ, శాతవాహన, మహాత్మాగాంధీ, తెలంగాణ, పాలమూరు, జేఎన్‌టీయూ, తెలంగాణ మహిళా విశ్వవిద్యాలయాల్లో మొత్తం 45 కోర్సుల్లో ప్రవేశాల కోసం పరీక్షను నిర్వహించారు. పరీక్షలకు 69,377 మంది దరఖాస్తు చేసుకోగా.. వారిలో 60,443 మంది హాజరయ్యారు. కామన పీజీ ఎంట్రన్స్ పరీక్షలను జూన్ 30 నుంచి జులై 10 వరకు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన విషయం తెలిసిందే.

# రెండో ఎఎన్ఎంలను రెగ్యులరైజ్ చేయాలి

### సిఎం కెసిఆర్‌కు సిపిఐ కూనంనేని లేఖ

**హైదరాబాద్, ఆగస్టు 21, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో పనిచేస్తున్న 2వ ఏఎన్ఎంలను రెగ్యులరైజ్ చేయాలని సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు డిమాండ్ చేశారు. ఈ మేరకు ముఖ్యమంత్రి కె చంద్రశేఖరరావుకు కూనంనేని సోమవారం లేఖ రాశారు. రాష్ట్రంలో దాదాపు 6 రోజుల నుంచి 5,500 మంది సెకండ్ ఏఎన్ఎంలు, యూపీహెచ్‌సీ, ఏఎన్ఎంలు, ఈసీఏఎన్ఎంలుల వంటి వివిధ పేర్లతో పిలవబడుతున్న కాంట్రాక్ట్ ఏఎన్ఎంలు సమ్మె చేస్తున్నారని, వీరందరూ గగత 16 సంవత్సరాలకు పైబడి విధులు నిర్వహిస్తున్నారని లేఖలో పేర్కొన్నారు. వీరు డిస్ట్రిక్ట్ సెలక్షన్ కమిటీ(డీఎస్‌సీ) ద్వారా రూల్ ఆఫ్ రిజర్వేషన్, మెరిట్, సర్టిఫికెట్ వెరిఫికేషన్‌తో నియమితులయ్యారని కూనంనేని లేఖలో పేర్కొన్నారు. ఎన్‌హెచ్‌ఎం స్కీమ్‌లో పనిచేస్తున్న సిబ్బందిని దేశంలోని అనేక రాష్ట్రాల్లో వారి ఉద్యోగాలను క్రమబద్ధీకరణ చేయడం, ప్రక్కనున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో డిపార్ట్‌మెంట్‌లో ఎగ్జామ్ ద్వారా కొత్తగా పోస్టులను సృష్టించి కాంట్రాక్ట్ ఏఎన్ఎంలను క్రమబద్ధీకరణ చేయడం జరిగిందని లేఖలో గుర్తు చేశారు. తెలంగాణలో కూడా తమ ఉద్యోగాలు క్రమబద్ధీకరణ అవుతాయని ఆశతో సెకండ్ ఏఎన్ఎంలు ఎదురుచూస్తున్నారని అన్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో ఎంతోమంది ఉద్యోగాలను క్రమబద్ధీకరణ చేసిన తమరు సెకండ్ ఏఎన్ఎంల ఉద్యోగాలను కూడా క్రమబద్ధీకరించి వారికి న్యాయం చేయాలని సీఎంకి రాసిన లేఖలో కూనంనేని సాంబశివరావు కోరారు.

## యాదాద్రీశుడి బంగారు విమాన నిర్మాణానికి

# ఐదు కిలోల పసిడి విరాళం

### విరాళం సమర్పించిన త్రిదండి చినజీయర్‌స్వామి



బాలాలయం ప్రదేశంలో భూమిపూజ చేస్తున్న చినజీయర్‌స్వామి

**యాదగిరిగుట్ట, ఆగస్టు 21, ప్రభాతవార్త :** యాదాద్రి భువనగిరి జిల్లాలోని యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహాస్వామి వారి బంగారు విమాన నిర్మాణానికై శ్రీమన్నారాయణ రామానుజ చిన్నజీయర్ స్వామి వారి తరుపున 5 కేజీల బంగారాన్ని విరాళంగా సమర్పించారు. ముందుగా చిన జీయర్‌స్వామి, త్రిదండి దేవనాథ జీయర్‌స్వామి, మైహోం గ్రూప్ అధినేత జూపల్లి రామేశ్వరరావులు శ్రీస్వామి వారిని దర్శించుకుని ప్ర త్యేక పూజలు నిర్వహించారు. అనం తరం పాత్రికేయులతో చినజీయర్ స్వామి మాట్లా డుతూ .. యాదాద్రి దేవస్థాన నిర్మాణ సమ యంలో బంగారు విమాన నిర్మా ణార్థం 1 కేజీ బంగారు ఇస్తామని ప్రకటించడం జరిగిందని, కానీ స్వామి వారికి బంగారాన్ని సమర్పించడం ఆలస్యం అయ్యింది కావున స్వామి వారికి వడ్డీతో సహా ఒక కేజీకు మరో 4 కేజీలు జోడించి 5 కేజీల బంగారాన్ని సమర్పించడం జరిగిందని అన్నారు. ఈ 5 కేజీల బంగారం మై హోం ఇండస్ట్రీస్ తరుపున 2 కేజీల బంగారం సహకరించగా, మై హోమ్ కన్స్ట్రక్షన్ తరుపున మూడు కేజీలు సహకరించారని, మొత్తం 5 కేజీల బంగారాన్ని దేవస్థాన కార్యనిర్వహణా ధికారికు సమర్పించడం జరిగిందని అన్నారు. యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహా స్వామి వారి దేవస్థాన పునఃనిర్మాణాన్ని ఇంత చక్కగా నిర్మించిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కే.చంద్రశేఖర్‌రావుకు మంగళ శాసనములు తెలుపుతున్నామని అన్నారు. ప్రతి గ్రామాలలో దేవస్థానాలు నిర్మించడం వలన అసలు శ్రీస్వామి వారి జన్మప్రదేశం యొక్క దేవస్థాన ప్రాశస్త్యం తగ్గుతున్న వేళ .. ప్రాచీన శిల్ప ప్రచాణాన్ని కళ్ళకు కట్టే విధంగా నిర్మింపచేయడానికి ఇంతటి బృహత్తర కార్యక్రమాన్ని చేపట్టిన ముఖ్య మంత్రి కేసిఆర్‌కు మరొక్కసారి మంగళశాసనములు తెలుపుతు న్నామని, అదేవిధంగా ఇతర భక్తులు కూడా బంగారు విమాన నిర్మాణానికి వారు ప్రకటించిన బంగారాన్ని సమర్పించాల్సిందిగా కోరారు. అదేవిధంగా శ్రీ స్వామి వారి బాలాలయం యొక్క ప్రదేశంలో కళ్యాణమండపం, సంగీత్ భవనం నిర్మాణం తలపెట్టాలని సూచించారు. ఈ సందర్భంగా బాలాలయం ఉన్న ప్రదేశంలో కొబ్బరికాయ కొట్టి ప్రత్యేకపూజలు నిర్వహించారు. యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహాస్వామి వారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు. ఈ పాత్రికేయుల సమావేశంలో దేవస్థాన కార్యనిర్వహణాధికారి గీతారెడ్డి, దేవస్థాన సిబ్బంది పాల్గొన్నారు.

# అసత్య ప్రచారం నమ్మొద్దు

### కొత్తగూడెంలో పొలిటికల్ కామెంట్లపై మంత్రి హరీశ్‌రావు నాతో మాట్లాడలేదు

### పబ్లిక్‌హెల్త్ డైరెక్టర్ శ్రీనివాసరావు

**హైదరాబాద్, ఆగస్టు 21, ప్రభాతవార్త:** రాష్ట్ర పబ్లిక్ హెల్త్ డైరెక్టర్ శ్రీనివాసరావు మరోసారి వార్తల్లోకి వచ్చారు. కొత్తగూడెంలో పొలిటికల్ కామెంట్లు చేయవద్దని వైద్య, ఆరోగ్య, ఆర్థిక శాఖ మంత్రి హరీశ్‌రావు తనకు సూచించలేదని డాక్టర్ శ్రీనివాసరావు సోమవారం ఒక ప్రకటనలో స్పష్టం చేశారు. మంత్రి తనకు ఫోన్ చేసి క్లాస్ తీసుకున్నట్టుగా సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారం పూర్తిగా అవాస్తవమన్నారు. డాక్టర్ జీఎస్ఆర్ ట్రస్ట్ సేవా కార్యక్రమాల్లో పాల్గొనేందుకు ఆదివారం కొత్తగూడెంలోనే ఉన్నానని.. అక్కడి ప్రజల కష్టాలు తెలుసుకునేందుకు గడప గడపకు గడల కార్యక్రమాన్ని ప్రారింభించుకోవడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రజల నుంచి మంచి స్పందన వచ్చిందన్నారు. ఈ కార్యక్రమం ద్వారా మంచి పేరు రావడంతో గిట్టని వ్యక్తులు తప్పుడు ప్రచారం చేస్తున్నారని.. ప్రజలు, మీడియా తప్పుడు ప్రచారాలను నమ్మొద్దని శ్రీనివాసరావు విజ్ఞప్తి చేశారు. ఎవరెన్ని అడ్డుపుల్లలు వేసినా కొత్తగూడెంలో డాక్టర్ జీఎస్ఆర్ ట్రస్ట్ సేవలు నిరాటంకంగా కొనసాగిస్తామని స్పష్టం చేసిన శ్రీనివాసరావు సీఎం కేసీఆర్ స్ఫూర్తితో ముందుకెళ్తామని చెప్పారు.

# మద్యం అమ్మకాల్లో తెలంగాణది మొదటి స్థానం

- మద్యం దుకాణాలు, బెల్ట్‌షాపులతో రాష్ట్రం కలకల
- బిజెపి ఎమ్మెల్యే ఈటల రాజేందర్

**హైదరాబాద్ (కెపిహెచ్‌బి కాలనీ), ఆగస్టు 21, ప్రభాతవార్త :** దేశంలో తెలంగాణ రాష్ట్రం మద్యం అమ్మకాలలో మొదటి స్థానాన్ని దక్కించుకుందని రాష్ట్రవ్యాప్తంగా మద్యం దుకాణాలు, బెల్ట్‌షాపులతో కలకలలాడు తుందని హుజురాబాద్ శాసనసభ్యుడు ఈటెల రాజేందర్ ఎద్దేవాచేశారు. కూకట్‌పల్లి నియోజకవర్గంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వద్దేపల్లి రాజే శ్వరరావు తలపెట్టిన ఇంటింటికి బిజెపి పాదయాత్రలో భాగంగా 50రోజులకు చేరడంతో సోమవారం ఈటల రాజేందర్ ముఖ్య అతిథిగా పాల్గొని పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కెసిఆర్ ప్రభుత్వం ఎన్నికల హామీలైన డబుల్‌బెడ్ ఇండ్లు, ఫించన్లు, నిరుద్యోగ భృతి, ఉద్యోగాలు కల్పించడంలో పూర్తిస్థాయిలో విఫల మైందని రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి వస్తే నరేంద్రమోడీ సహకారంతో డబుల్ బెడ్ ఇండ్ల నిర్మాణం చేయించి, ఫించన్లను అందజేస్తామని తెలిపారు.

అదేవిధంగా వైద్యంలో ఒక్కరూపాయి ఖర్చు లేకుండా అందించేదిశగా బిజెపికృషి చేస్తుందని, విద్యలో సైతం నాణ్యతకు ప్రాముఖ్యతను ఇస్తామన్నారు. ఎల్లమ్మబండలోని సర్వే నెంబర్ 57లో ప్రభుత్వ భూమిని ప్రైవేట్ అయ్యేలాచేసి అందులో శ్మశానవాటికను సైతం తమ స్వలాభాలకు వాడు కుంటున్న ప్రస్తుత ప్రభుత్వం పట్టించుకోవడం లేదంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.

కూకట్‌పల్లి ప్రాంతంలో సీనియర్ నాయకుడైన దివంగతనేత వద్దేపల్లి నర్సింగరావు కుమారుడు వద్దేపల్లి రాజేశ్వరరావు 50 రోజులుగా బిజెపి భరోసాయాత్ర చేపట్టడం అభి నందనీయమన్నారు. ప్రజల సంక్షేమం రాష్ట్ర అభివృద్ధి కొరకు రానున్న ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీకి ఓటువేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా బిజెపి అధ్యక్షుడు



యాత్రలో పాల్గొన్న ఎమ్మెల్యే ఈటల రాజేందర్

పన్నాల హరీశ్‌రెడ్డి, రాష్ట్ర కార్యవర్గసభ్యుడు నాయినేని సూర్య ప్రకాశ్‌రావు, అద్వానీ సూర్యారావు పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలు చేయండి

### ఇసికి టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షుడు నిరంజన్ లేఖ

**హైదరాబాద్, ఆగస్టు 21, ప్రభాతవార్త :** తెలంగాణ అధికార పార్టీ శాసనసభ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల పేర్లు ప్రకటించిన నేపథ్యంలో తెలంగాణలో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలు చేయాలని టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు జి. నిరంజన్ సుధీర్ఘ లేఖను భారత చీఫ్ ఎన్నికల కమీషనర్ రాజీవ్ కుమార్‌కు రాసినారు. అధికార పార్టీ ఎమ్మెల్యేలు, మంత్రులు రెవెన్యూ, పోలీసు అధికారులతో కలిసి ఓటర్లను ప్రలోభపెట్టే అవకాశాలు పెరుగుతాయని ఆయన భయాందోళన వ్యక్తం చేశారు. అధికార దుర్వినియోగంకు అవకాశం కల్పించకుండా ఎన్నికల కోడ్ అమలు చేయాలని కేవలం బందోబస్తుకు మాత్రమే అవకాశం కల్పించి, అధికార కార్యక్రమాలకు మంత్రులను ఎమ్మెల్యేలను దూరంగా వుంచాలని ఆయన సూచించారు. 119 నియోజకవర్గాలకు గాను 115 నియోజకవర్గాలకు అభ్యర్థులను ఎంపిక చేసి లిస్టు విడుదల చేసినారని అధికార పార్టీ ప్రజాప్రతినిధులను ప్రారంభోత్సవాలకు కొత్తపథకాల ప్రకటన చేయకుండా చేయాలని కోరారు.

# పోలీసుల వల్ల గాయపడిన గిరిజన మహిళ లక్ష్మికి డబుల్‌బెడ్ ఇల్లు

**హైదరాబాద్, ఆగస్టు 21, ప్రభాతవార్త:** పోలీసు దాడిలో గాయపడిన లక్ష్మీబాయి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేయడంతో మంత్రి సబితాఇంద్రారెడ్డి స్పందించి బాధితురాలికి మూడులక్షల రూపాయల నగదు, ఒక డబుల్‌బెడ్ ఇల్ల ఇవ్వడానికి ఒప్పుకున్నారని మాజీ పిసిసి అధ్యక్షుడు వి.హనుమంతరావు తెలిపారు. గాంధీభవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నాయకులు కూడా బాధిత మహిళను ఆదుకోవడానికి ముందుకు వచ్చారని ఆయన తెలిపారు. స్థానిక నాయకుడు చల్లా లక్ష్మారెడ్డి లక్షరూపాయల నగదు ఇచ్చారని ఆయనతోపాటు మరికొంత మంది సుమారు ఐదు లక్షల నగదు జమచేసి బాధితురాలు అందజేశామని ఆయన తెలిపారు. మరొక ఐదు లక్షల రూపాయలు ఇచ్చి పేదింటి పెళ్లిని ఘనంగా జరిపేలా చేయాలని మంత్రికి విహెచ్ లేఖ రాసినట్లు తెలిపారు. రాష్ట్రప్రభుత్వం తరఫున సబితా ఇంద్రారెడ్డి పూనుకోవాలని ఆయన కోరారు. ఈనెల 30న ఆమె కూతురు వివాహం అన్ని పార్టీలు బాధ్యతగా తీసుకొని చేయాలని హన్మంతరావు కోరారు.

# మైనార్టీల జీవనోపాధులు పెంపొందిస్తాం

- డ్రాఫ్ట్ కమిటీ చైర్మన్ షబ్బీర్‌అలి

**హైదరాబాద్, ఆగస్టు 21, ప్రభాతవార్త:** మైనార్టీలకు 4శాతం రిజర్వేషన్ కల్పించింది కాంగ్రెస్ పార్టీ అయితే బిఆర్ఎస్ 12శాతం రిజర్వేషన్ చేస్తామని ఆచరించలేదని మైనార్టీ డిక్లరేషన్ డ్రాఫ్ట్ కమిటి చైర్మన్ షబ్బీర్ అలి అన్నారు. గాంధీభవన్‌లో సోమవారం మైనార్టీ డిక్లరేషన్ అంశంలో చైర్మన్ షబీబర్ అలి నేతృత్వంలో సమావేశం జరిగింది. ఏఐసిసి పరిశీలకులు రాష్ట్ర ఇంచార్జీ మాణిక్‌రావ్ ఠాక్రే వర్కింగ్ ప్రసిడెంట్ అజారుద్దీన్ మైనార్టీ చైర్మన్ సోహైల్ పాల్గొన్నారు. ముస్లిం డెవలప్మెంట్ వక్త్‌బోర్డు భూములు పరిరక్షణ వంటి అంశాలపై విధానలు రూపకల్పన చేస్తామని షబ్బీర్ తెలిపారు. మైనార్టీల కోసం కెసిఆర్ ఏమీ చేయలేదని ఆయన ఆరోపించారు. టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి తనకు ఈ బాధ్యతలు ఇచ్చారని ధన్యవాదాలు షబ్బీర్ తెలిపారు.

**కెసిఆర్ చరిత్రలో పొరపాటు చేస్తున్నారు**

ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు చరిత్రలో ఓ పొరపాటు చేస్తున్నారని కాంగ్రెస్ నేత మాజీ మంత్రి షబ్బీర్ అలీ వ్యాఖ్యానించారు. రాజకీయ జీవితం అక్కడే కామారెడ్డి గడ్డపై ముగించుకోవాలని కెసిఆర్ అనుకుంటున్నారని షబ్బీర్ అలి అన్నారు. పాస్‌పోర్ట్ ఏజెంట్‌గా మొదలై సిఎంగా అభివృద్ధి చెందిన కెసిఆర్ మళ్ళీ పాస్‌పోర్ట్ ఏజెంట్‌గా మారే తీర్పు కామారెడ్డి ప్రజలు ఇస్తారు మైనార్టీ ఫైనాన్స్ కమీషన్ నిధులు ఇవ్వలేదు ఒక్కరి ఉపాధి కల్పించబడలేదు. మైనార్టీసబ్‌ప్లాన్ నిధులు కేటాయించలేదు. కామారెడ్డికి లక్షా 50వేల ఎకరాలకు సాగు నీరు ఇస్తా అని గత ఎన్నికల్లో కెసిఆర్ హామి ఇచ్చారు ఎక్కడ ఇచ్చారో చూపాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రాణహిత చేవెళ్ళ నుంచి కామారెడ్డికి నీరు తీసుకొచ్చేందుకు వైఎస్ ప్రయత్నం చేశారని ఆప్రాజెక్టును నిలిపివేసిన ఘనుడు కెసిఆర్ అని ఆయన అన్నారు. గజ్వేల్‌తోపాటు కామారెడ్డి లో కూడా సిఎం పోటీచేయడం వ్యక్తులను టార్గెట్ చేయడమేనని అన్నారు. కామారెడ్డి ప్రజలపై తనకు విశ్వాసం ఉందని కెసిఆర్‌ను అక్కడ ప్రజలు ఓడిస్తారని చెప్పారు. కామారెడ్డి అభివృద్ధికి కెసిఆర్ చేసిందేమిలేదని ఉద్ఘాటించారు.

# ముత్యంపేట షుగర్ ఫ్యాక్టరీని వెంటనే తెరిపించాలి

- రౌండ్‌టేబుల్ సమావేశంలో రైతులు, నేతల డిమాండ్

**హైదరాబాద్, ఆగస్టు 21, ప్రభాతవార్త:** ముత్యంపేట షుగర్‌ఫ్యాక్టరీని వెంటనే తెరిపించాలని రైతులు డిమాండ్ చేశారు. ఈమేరకు సోమవారం హైదరాబాద్‌లోసని సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ముత్యం పేట షుగర్ ఫ్యాక్టరీ పునరుద్దరణ కమిటీ సభ్యులు రౌండ్‌టేబుల్ సమావేశం ఏర్పాటు చేశారు. దీనికి ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి, ప్రొఫెసర్లు కోదండరాం, హరగోపాల్, దొంతు నర్సింహ్మంరెడ్డిలు హాజరయ్యారు. ఈసందర్భంగా జీవన్‌రెడ్డి మాట్లాడుతూ షుగర్‌పార్టీ మూపించిన పార్టీకి ఓటు వేయొద్దన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో టిఆర్ఎస్ పార్టీ 2014లో అధికారంలోకి రాగానే 100రోజుల్లో స్వాధీనం చేసుకుని ఫ్యాక్టరీని తెరిపించి పూర్వ వైభవం తెస్తామని ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రకటించారన్నారు. 10 సంవత్సరాల్లో రెండు సార్లు స్థానిక ఎమ్మెల్యేతోపాటు బిఆర్ఎస్ పార్టీ ఒక్క చిన్న ప్రయత్నం కూడా చేయలేదన్నారు. లక్షల టన్నుల చెరుకు క్రసింగ్ సామర్థ్యం ఉన్న ఫ్యాక్టరీని పునరుద్ధరించకపోగా కుంటి సాకులతో కాలయాపన చేస్తున్నారని మండిపడ్డారు. ప్రొఫెసర్ కోదండరాం మాట్లాడుతూ నిజాం షుగర్ ఫ్యాక్టరీ అమ్మకానికి పెట్టనప్పుడే తీవ్రమైన నిరసన వ్యక్తం చేశామన్నారు.

# డిసిఆర్‌బి, సిసిఆర్‌బి అర్ధవార్షిక ఆన్‌లైన్ వర్క్‌షాప్

### ఫింగర్ ప్రింట్స్, మిస్సింగ్ కేసులు, జైళ్ల నుంచి విడుదలయ్యే ఖైదీలపై దృష్టి సారించాలి : డిజిపి

**హైదరాబాద్, ఆగస్టు 21, ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలు, కమిషనరేట్లకు చెందిన క్రైం రికార్డు బ్యూరో విభాగాల అర్థ వార్షిక ఆన్‌లైన్ వర్క్‌షాప్ సోమవా రం జరిగింది. డిజిపి కార్యాలయం నుంచి ఈ ఆన్‌లైన్ వర్క్‌షాప్‌ను డిజిపి అంజనీకుమార్ ప్రారంభించారు. ఆయా జిల్లాలు,



డిసిఆర్‌బి, సిసిఆర్‌బి అర్ధవార్షిక ఆన్‌లైన్ వర్క్‌షాప్‌లో మాట్లాడుతున్న డిజిపి అంజనీ కుమార్. చిత్రంలో సిఐడి చీఫ్ మహేష్ భగవత్ తదితరులు

కమిషనరేట్లకు చెందిన డిసిఆర్‌బి, సిసిఆర్‌బి సిబ్బంది ఆన్‌లైన్ ద్వారా ఈ వర్క్‌షాప్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీసు విభాగాల్లో డిసిఆర్‌బి, సిసిఆర్‌బిలు ఎంతో కీలకంగా వు న్నాయని అన్నారు. పోలీసు శాఖలో యూనీఫాం సర్వీస్ విషయంలో అధికారులు, సిబ్బంది రాజీలేకుండా పనిచేయాలని ఆయన కోరారు. పోలీసు శాఖలో కేసుల విషయంలో నాణ్యతను పెంచేందుకు తీసుకోవాల్సి న చర్యల గురించి డిజిపి వివరించారు. మిస్సింగ్ కేసుల దర్యాప్తులో మరింత తీవ్రంగా వ్యవహరించాలని ముఖ్యంగా చిన్నతనంలో కనిపించకుండా పోయిన బాలల విషయంలో దర్పన్ సహయాన్ని తీసుకోవాలని, ఫింగర్ ప్రింట్స్‌కు సంబంధించి మరింత నాణ్యత వచ్చేలా చూడాలని ఆయ న ఆదేశించారు. జైళ్ల నుంచి విడుదలయ్యే ఖైదీలు, బెయిల్‌పై వచ్చే నేరగాళ్లపై నిరంతరం నిఘా వుంచాలని డిజిపి ఆదేశించారు. ఫింగర్ ప్రింట్స్ విషయంలో మరింత దృష్టి సారించాలని, నేరాలు జరిగిన ప్రాంతంలో లభించే వేలిముద్రలను పాత నేరగాళ్ల వేలిముద్రలతో పోల్చి చూడడాన్ని తీవ్రం చేయాలని ఆయన కోరారు. వేలిముద్రల విభాగం అధికారుల పనితీరు వల్ల అనేక మంది కరుడుగట్టిన నేరగాళ్లు పట్టుబడిన విషయాన్ని డిజిపి ఈ సందర్భంగా ఉదహరించారు. ఇక డిసిఆర్‌బి, సిసిఆర్‌బి సిబ్బం ది తమ విధుల నిర్వహణలో నిక్కచ్చిగా వుండాలని ఆయన కోరారు. కోర్టు కేసులను పర్యవేక్షించే సిబ్బంది మరింత అప్రమత్తంగా వుండాలని ఆయన కోరారు. ఈ స మావేశంలో సిఐడి చీఫ్ మహేష్ భగవత్, ఐజిలు షా నవాజ్ ఖాసీం, చంద్రశేఖర్ రెడ్డి, డిఐజి గౌస్ ఆలం తదితరులు పాల్గొన్నారు.

# బాలలతో భిక్షాటన..తాగుబోతు అరెస్టు

**హైదరాబాద్, ఆగస్టు 21, ప్రభాతవార్త:** హైదరాబాద్ నగరంలో బిక్షాటన చేస్తున్న వారిపై వారి వెనకాల వున్న వారిని పట్టుకు నేందుకు పోలీసుల దాడుల పరంపర కొ నసాగుతూనే వుంది. గడచిన నాలుగు రోజులుగా 60 మంది వరకు యాచకులతో పాటు వీరిచే బిక్షాటన చేయిస్తున్న వారిని అరెస్టు చేసిన పోలీసులు సోమవారం నాడు ఫిలింనగర్‌లో పసిబాలల చేత వారి తల్లిదండ్రులకు తెలియకుండా యాచక వృత్తిలో దించిన తాగుబోతును కటకటాల్లో నెట్టారు. దీనికి సంబంధించిన వివరాలను పశ్చిమ మండల అదనపు డిసిపి హనుమంత రావు మీడియాకు వెల్లడించారు. ఫిలింనగర్‌లోని బసవతారక నగర్‌కు చెందిదిన సూర్యప్రకాష్ (36) ఓ మాజీ ఫోటోగ్రాఫర్. ఇతను ఓ తాగుబోతు. తన వ్యసనాల కోసం అతను ఫిలింనగర్‌కు చెందిన ఐదుగురు బాలురచేత బిక్షాటన చేయించ సాగాడు. ఇందుకోసం వారిని వీలువున్న సమయంలో బస్ స్టాప్‌లలో ముఖాలకు ముసుగులు ధరింపచేసి, చేతిలో తాళం వేసిన ఓ చిన్నపాటి స్టీల్ బాక్స్‌ను ఇచ్చాడు. ఈ బాక్స్‌కు క్యూ ఆర్ కోడ్ కూడా ఇచ్చాడు. ఎవరైనా డబ్బులు వస్తే బాక్స్‌లో వేసే విధంగా జాగ్రత్త పడ్డాడు. ఇదే సమయంలో ఎవరైనా ఫోన్ పే చేసినా తీసుకునే విధంగా ఏర్పాట్లు చేశాడు. ఐదుగురు బాలలను వారి తల్లి దండ్రులకు తెలియకుండా బిక్షాటన చేయించడం ఇతగాడి ప్రత్యేకత. పార్ట్ టైంగా ఈ బాలురు బిక్షాటన చేస్తుండగా



బాలలచే బిక్షాటన చేయిస్తూ పోలీసులకు పట్టుబడిన తాగుబోతు

ఇందుకుగానూ సూర్యప్రకాష్ వీరికి నిత్యం 50 రూపాయలు ఇచ్చేవాడు. నిత్యం కనీసం వెయ్యి నుంచి రెండు వేల రూపాయల వరకు వచ్చేలా చూసుకునేవాడు. సాయంత్రం నిర్ణీత గడువు ముగియగానే సూర్యప్రకాష్ వచ్చి బాలల వద్ద నుంచి బాక్స్ తీసుకుని అందులోని డబ్బు లను తీసుకునేవాడు. ఇలా కొన్ని నెలలుగా ఇతగాడి గోల్‌మాల్ వ్యవహారం సాగుతోంది. కాగా దీనిపై పక్కా సమాచారం అందుకున్న టాస్క్‌ఫోర్స్, ఫిలింనగర్ పోలీసులు సోమవారం ఉదయం దాడిచేసి మొదట ఐదుగురు బాలలను, ఆ తరువాత వీరిని ఈ వృత్తిలో దించిన సూ ర్యప్రకాష్‌ను అరెస్టు చేశారు. వీరి వద్ద నుంచి మూడు స్టీల్ బాక్స్‌లతో పాటు అందులోని 640 రూపాయలను, ఒక స్మార్ట్ ఫోన్‌ను కాగా బిక్షాటన చేస్తున్న ఐదుగురు బా లురను సికింద్రాబాద్‌లోని అమన్‌వేదిక స్నేహ ఘర్ అనే స్వచ్ఛంద సంస్థలో చేర్చగా సూర్యప్రకాష్‌ను తదుపరి విచారణ నిమిత్తం ఫిలింనగర్ పోలీసులకు అప్పగించారు.

# టిక్కెట్లు రానివారికి వేరే అవకాశాలుంటాయి..

## మిగిలిన నాలుగు సీట్లు 4 రోజుల్లో ఖరారు: సిఎం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు 21:** పార్టీ వ్యతిరేకమ కార్యకలాపాలకు పాల్పడితే వారిని సహించబోమని బిఆర్ఎస్ అధినేత, ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు తేల్చి చెప్పారు. యాంటీ పార్టీ ఎవరు పోయినా సరే... వాళ్లు ఎంత పెద్దవాళ్లైనా సరే వారిని పార్టీ నుంచి బయటకు పంపుతాం, క్రమశిక్షణ చర్యలు చిన్నచిన్నగా ఉండవని, వంద శాతం చర్యలు ఉంటాయి, పీకి అవతల పడేస్తాం, వాళ్ల ఖర్మ వారు పడుతారని కెసిఆర్ హెచ్చరించారు. బిఆర్ఎస్ అభ్యర్థుల తొలిజాబితా విడుదల అనంతరం కెసిఆర్ మీడియాతో మాట్లాడారు. శ్రావణమాసం... సోమవారం మంచి ముహూర్తం, ధనుర్ లగ్నంలో పండితులు, వేద పండితులు నిర్ణయించినటువంటి కరెక్ట్‌గా 2:38 తర్వాత అంటే... అదే ప్రకారం ఆ సమయం తర్వాత జాబితా విడుదల చేశాం' అనిపేర్కొన్నారు. తప్పకుండా పార్టీ ఘన విజయం సాధించి, తెలంగాణను ఉన్నత శిఖరాలకు తీసుకుపోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. అన్ని సర్దుబాటు చేసుకుని, మంచి అవగాహనతో జాబితా రూపొందించామని తెలిపారు.

భూపాలపల్లిలో గండ్ర వెంకటరమణారెడ్డికి మాజీ స్పీకర్ మధుసూదనాచారి మద్దతు ఇస్తున్నారని, తాండూరులో కూడా పట్నం మహేందర్‌రెడ్డి కూడా రోహిత్‌రెడ్డికి మద్దతు ఇస్తున్నారని తెలిపారు. ఇలా ఉన్నంతలో అన్ని సర్దుబాటు చేసుకుని, ఈ లిస్ట్ విడుదల చేశామని కెసిఆర్ తెలిపారు. 2023 అసెంబ్లీ ఎన్నికల జాబితాలో ఈసారి పెద్దగా మార్పులు, చేర్పులు లేవని, కేవలం 7 మాత్రమే మారాయని వివరించారు. ఇందులోనూ కొందరు మంచి అభ్యర్థులు ఉన్నారని చెప్పారు. ఉదాహరణకు వేములవాడ ఎమ్మెల్యే అద్భుతమైన వ్యక్తి అని, అయితే ఆయన పౌరసత్వానికి సంబంధించి న్యాయవివాదం ఉన్న నేపథ్యంలో తప్పనిసరై మార్చాల్సి వస్తున్నదని తెలిపారు.

బోథ్, ఖానాపూర్, ఆసిఫాబాద్, వైరా, కోరుట్ల, ఉప్పల్‌లో అభ్యర్థులు మారారు. కామారెడ్డిలో స్వయంగా తానే పోటీ చేస్తున్నానని కాబట్టి అది మార్పు కిందికి రాదన్నారు. కోరుట్లలో ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు తన ఆరోగ్య కారణాల దృష్ట్యా టికెట్‌ను అయన కుమారుడికి ఇవ్వాలని కోరారు. ఆయన విన్నపం మేరకు డాక్టర్ సంజయ్‌కి టిక్కెట్ ఇస్తున్నామన్నారు. ఈసారి జాబితాలో మరో నాలుగు కొత్త ముఖాలు ఉన్నాయని, ములుగు జెడ్పీ ఛైర్‌పర్సన్ నాగజ్యోతి ములుగు నియోజకవర్గంలో పోటీ చేస్తారని, కంటోన్మెంట్‌లో దివంగత ఎమ్మెల్యే సాయన్న కుమార్తె లాస్య నందిత, హుజురాబాద్‌లో ఎమ్మెల్సీ కౌశిక్‌రెడ్డి, దుబ్బాకలో మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి పోటీ చేస్తారని వెల్లడించారు.

నర్సాపూర్, జనగామ, నాంపల్లి, గోషామహల్ పెండింగ్‌లో ఉన్నాయని, రాబోయే నాలుగు రోజుల్లో ఫైనల్ చేస్తామని తెలిపారు. సీట్లు వచ్చిన వారందరికీ అభినందనలు తెలియజేస్తున్నానని, వారు అద్భుతమైన విజయం సాధిస్తారని, సాధించాలని కోరుకున్నారు. పార్టీ పెద్ద సముద్రం లాంటిదని, టికెట్లు రానివారికి మల్టీపుల్ అవకాశాలు ఉంటాయని, రానంత మాత్రాన చిన్నబుచ్చుకుని, హడావుడి పడి భవిష్యత్‌ను నాశనం చేసుకోవద్దని సూచించారు.

తప్పకుండా రాబోయే రోజుల్లో అవకాశాలు వస్తాయన్నారు. మొత్తం రాజకీయ జీవితం అంటే ఎమ్మెల్యేనే కాదని, ఎమ్మెల్సీ అవకాశం ఉంటుందని, రాజ్యసభ ఎంపీ అవకాశం ఉంటదని, జిల్లా పరిషత్ ఛైర్మన్లు అయ్యే అవకాశం ఉంటదని కెసిఆర్ పేర్కొన్నారు.



సోమవారం సిఎం కెసిఆర్‌ను ప్రగతిభవన్‌లో కలిసిన ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరి. ఫొటో మంత్రి కొప్పుల ఈశ్వర్, పల్లా రాజేశ్వర్‌రెడ్డి

# మరోసారి బిఆర్ఎస్ అధికారంలోకి రాబోదని కెసిఆర్‌కు అర్థమైంది

## బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి



**హైదరాబాద్, ఆగస్టు 21, ప్రభాతవార్త :** బిఆర్ఎస్ పార్టీ విడుదల చేసిన ఎమ్మెల్యే జాబితా చూస్తుంటే, మరోసారి అధికారంలోకి రాలేమని కెసిఆర్‌కు అర్థమైనట్లు తెలుస్తుందని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. రోజురోజుకు తెలంగాణలో బిజెపికి పెరుగుతుతున్న ఆదరణ చూసి కెసిఆర్‌లో ఆందోళన మొదలైందన్నారు. గజ్వేల్‌తో పాటు ఉత్తర తెలంగాణోని కామారెడ్డి నుంచి కెసిఆర్ పోటీ చేయాలని నిర్ణయించడం, ఎస్సీ, ఎస్టీ వర్గాలతో పాటుగా బిజెపికి అన్ని వర్గాల్లో పెరుగుతున్న గ్రాఫ్ కారణంగా కెసిఆర్‌లో నెలకొన్న భయానికి నిదర్శనం అన్నారు. బంగారు కుటుంబ సభ్యులు లోకసభలో మహిలలకు 33శాతం రిజర్వేషన్లు కల్పించాలంటూ ఢిల్లీలో జంతర్‌మంతర్‌లో దొంగ దీక్షలు చేస్తారు. తెలంగాణ మాత్రం 33శాతం అంటే 3+3 కలిసి ఆరు సీట్లే మహిళలకు కేటాయిస్తారు. ఇదేనా మీ బంగారు కుటుంబానికి వచ్చే లెక్కలు ఇదేనా మహిలలకు మీరు చేయాలనుకున్న న్యాయం అన్నారు. మెజారిటీ ఎమ్మెల్యేలకు మళ్లీ సీట్లు ఇవ్వడం ద్వారా కెసిఆర్ ఎన్నికల్లో ఓటమిని అంగీకరించినట్లు స్పష్టమవుతుందన్నారు. ఐదు సంవత్సరాలుగా ఆ ఎమ్మెల్యేలు వాళ్ల నియోజకవర్గాల్లో చేస్తున్న అవినీతి, అక్రమాలకు పచ్చజెండ ఊపినట్లు అయిందన్నారు. నిజాయితీగా పోటీ చేస్తే ఎలాగూ గెలిచేది లేదు, అందుకు కనీసం అక్రమంగా సంపాదించిన డబ్బుతోనైనా ప్రయత్నించాలనేది కెసిఆర్ ఆలోచనగా ఉందన్నారు.

# తెలంగాణలో మొత్తం ఓటర్లు 3.06 కోట్లు

## ముసాయిదా జాబితా విడుదల చేసిన ఇసి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు 21:** తెలంగాణలో ఓటర్ల సంఖ్య 3.06 కోట్లకు చేరింది. ఈ మేరకు రెండో ప్రత్యేక సవరణకు సంబంధించిన ఓటర్ల ముసాయిదా జాబితాను కేంద్ర ఎన్నికల సంఘం సోమవారం ప్రకటించింది. దీని ప్రకారం రాష్ట్రంలో మొత్తం ఓటర్ల సంఖ్య 3,06,42,333గా ఉన్నట్లు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్ తెలిపారు. అందులో పురుషులు 1,53,73,066 కాగా, మహిళలు 1,52,51,797 మంది, ఇతరులు 2133 మంది ఉన్నారు. రాష్ట్రంలోని 119 అసెంబ్లీ నియోజకవర్గాల్లో మొత్తం 35,356 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయి. ఈ పోలింగ్ కేంద్రాల పరిధిలో సాధారణ ఓటర్లు 3,06,26,996 మంది కాగా, ప్రవాసులు 2742 మంది, సర్వీసు ఓటర్లు 15,337 మంది ఉన్నారు. మొత్తం ఓటర్లలో 18 నుంచి 19 ఏళ్ల మధ్య వయస్సు ఉన్నవారి సంఖ్య 4,76,597గా ఉన్నట్లు సీఈవో తెలిపారు. ఈ ఏడాది జనవరిలో ప్రకటించిన ఓటరు జాబితా ప్రకారం రాష్ట్రంలో ఓటర్ల సంఖ్య 2,99,77,659. అప్పటి నుంచి కొత్తగా 8,31,520 మందిని ఓటరు జాబితాలో చేర్చగా... 1,00,82,183 మంది పేర్లను తొలగించారు. ముసాయిదాపై సెప్టెంబర్ 19వ తేదీ వరకు అభ్యంతరాలు, వినతులు సమర్పించవచ్చని సీఈవో వికాస్‌రాజ్ తెలిపారు. అర్హత కలిగి ఉండి, ఓటు హక్కు లేనివారిపైనా ఉంటే దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. తమ ఓటును అకారణంగా తొలగించినట్లు ఎవరైనా భావిస్తే వారు కూడా అప్పీల్ చేసుకోవచ్చని అన్నారు. ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో భాగంగా ప్రతివారం రాజకీయ పార్టీలతో సమావేశం నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారులు, ఈఆర్ఓలను ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశించారు.

### హైదరాబాద్‌లో 40లక్షల మంది ఓటర్లు

హైదరాబాద్ జిల్లాలోని 15 నియోజకవర్గాల పరిధిలో మొత్తం 40,30,989 మంది ఓటర్లు ఉన్నట్లు వికాస్‌రాజ్ వెల్లడించారు. అందులో పురుష ఓటర్లు 22,09,972 మంది కాగా, మహిళా ఓటర్లు 20,90,727 మంది ఉన్నారు. ఇతరుల ఓట్లు 290.ఎ అత్యధికంగా జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో 3,56,995 మంది, అత్యల్పంగా చార్మినార్ నియోజకవర్గంలో 2,16,648 మంది ఓటర్లు ఉన్నట్లు ముసాయిదా చెబుతోంది. హైదరాబాద్ జిల్లాలో మొత్తం 3,986 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు ఈసీ వెల్లడించింది. అక్టోబర్ 4న ఓటర్ల తుది జాబితా ప్రచురించినట్లు పేర్కొంది.

# సిఎం కెసిఆర్‌కు ఓటమి భయం పట్టుకుంది

## వైఎస్సార్‌టిపి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల

**హైదరాబాద్, ఆగస్టు 21, ప్రభాతవార్త :** తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్‌కు ఓటర్ భయం పట్టుకుందని వైఎస్సాఆర్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఎద్దేవా చేశారు. గజ్వేల్‌లో ఓటర్లు తన్ని తరిమేస్తారని ఆయనకు బాగా అర్థమైనట్టుందన్నారు. అందుకే ముందు జాగ్రత్త రెండో స్థానం నుంచి పోటీ చేస్తున్నట్లు తెలిపారు. స్వయంగా ముఖ్యమంత్రికే సొంత నియోజకవర్గంలో గెలుస్తాననే దమ్ము లేదన్నారు. కెసిఆర్ పది సంవత్సరాల దిక్కుమాలిన పాలనకు నిదర్శనం అన్నారు. వచ్చే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకి డిపాజిట్లు కూడా రావు అనడానికి సంకేతం. దొరగారు ఇన్నాళ్లు గజ్వేల్ ప్రజలను కలిసింది లేదన్నారు. వాళ్ల గోసలు తెలుసుకున్నది లేదు. వాళ్ల గోసలు తెలుసున్నది లేదు. పేరుకు ముఖ్యమంత్రి నియోజకవర్గమైనా డబుల్ బెడ్ రూం ఇండ్లు రాలేదన్నారు. దళితబంధు ఆందకపాయ అన్నారు. కెసిఆర్ గజ్వేల్‌కి ఎమ్మెల్యే అన్ని సంగతి ఏనాడో మరిచిపోయిందన్నారు. కెసిఆర్‌కు నిజంగా దమ్ముటే తమ పరిపాలనమీద తనకు నమ్మకం ఉంటే సొంత నియోజకర్గంలో గజ్వేల్‌నుంచే గెలిచి చూపించాలని సవాల్ చేస్తున్నామన్నారు.

# బిఆర్ఎస్ జాబితాలో 40 మంది రెడ్లు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు 21:** బిఆర్ఎస్ తొలి జాబితాలో 115 మంది పేర్లు ఉన్నాయి. వీరిలో 40 మంది రెడ్లు ఉండగా, బీసీలు 23 మంది ఉన్నారు. వెలమలు 11 మంది(కెసిఆర్ రెండు చోట్ల పోటీ), కమ్మలు ఐదుగురు, ఎస్సీలు 20 మంది, ఎస్టీలు 12 మంది ఉన్నారు. ముస్లింలు ఇద్దరు, వైశ్యలు ఒక్కరు. బ్రాహ్మణలు ఉన్నారు, ఈ మొత్తం జాబితాలో ఏడుగురు మహిళలు ఉన్నారు.

# 2598 మద్యం దుకాణాలకు ముగిసిన లక్కీడ్రా

## దరఖాస్తులు తక్కువ వచ్చాయని 22 దుకాణాల డ్రా నిలిపివేత

## మద్యం దరఖాస్తులతో 2,629.80 కోట్ల ఆదాయం

**హైదరాబాద్, ఆగస్టు 21, ప్రభాతవార్త :** తెలంగాణలో 2598 మద్యం దుకాణాలకు లైసెన్స్ జారీ కోసం సోమవారం లక్కీ డ్రా నిర్వహించారు. ప్రశాతంగా లక్కీ డ్రా ముగిసింది. అబ్కారి అధికారుల సమక్షంలో ఆయా జిల్లా కలెక్టర్లు ఆయా జిల్లాలో డ్రా కార్యక్రమాన్ని నిర్వహించారు. అంబర్‌పేట రాణా ప్రతాప్ ఫంక్షన్ హాల్లో హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్ లక్కీ డ్రా తీశారు. మద్యం వ్యాపారులు పోటెత్తినారు. డ్రాలో పాల్గొనే వ్యాపారులకు పాస్‌లు జారీ చేశారు. పాస్‌లు వున్నవారిని మాత్రమే డ్రా కేంద్రాల్లోకి అనుమతించారు. ఆగస్టు 2న 2023-25 ఎక్సైజ్ సంవత్సరానికి దరఖాస్తుల ఆహ్వానంకు నోటిఫికేషన్ వేశారు. దుకాణా కేటాయింపులో గౌడ, ఎస్సీ, ఎస్టీలకు రిజర్వేషన్ సౌకర్యం కల్పించారు. ఆగస్టు 3న రిజర్వేషన్ కల్పించాల్సిన దకాణాలను కలెక్టర్లు ఎంపిక చేశారు, ఆగస్టు4 నుంచి దరఖాస్తులు స్వీకరించారు. దరఖాస్తు ప్రక్రియ శుక్రవారం ముగిసింది. 2620 దుకాణాలకు గాను 1,31,490 దరఖాస్తులు వచ్చాయి. 2,629.80 కోట్ల ఆదాయం లభించింది. సరూర్‌నగరలో 10908 దుకాణాలు శంషాబాద్‌లో 10811 దరఖాస్తులు వచ్చాయి. గతంలో 2021లో 68691 దరఖాస్తులు మాత్రమే వచ్చాయి. తెలంగాణ వ్యాప్తంగా లక్కీ డ్రా తీసే ప్రాంతాల్లో మద్యం వ్యాపారులు పెద్ద ఎత్తున రావడంతో ట్రాఫిక్ పెరిగింది. ఆయా ప్రాంతాల్లో ట్రాఫిక్ ఆంక్షలు కూడా తాత్కాలికంగా విధించారు. ఈసారి వాక్ ఇన్ దుకాణాలు ఎక్కువగా తెరిచే అవకాశం ఉంది. రెండు లక్షల డిడిలు తీయడానికి రద్దై రెండువేల నోట్లు బ్యాంకులకు వచ్చి చేరాయి.

### 22 దుకాణాల లక్కీడీప్ నిలిపివేత : అబ్కారి మంత్రి శ్రీనివాస్‌గౌడ్

తెలంగాణ వ్యాప్తంగా 22 షాపులకు అతి తక్కువ దరఖాస్తులు రావడంతో వాటికి సంబంధించిన లక్కీడ్రాను నిలిపి వేస్తున్నామని అబ్కారి మంత్రి శ్రీనివాసగౌడ్ విలేఖరులతో మాట్లాడుతూ తెలిపారు. మద్యం దుకాణాల కేటాయింపు కోసం లక్కీ డ్రా పారదర్శకంగా సిసి కెమెరాల పర్యవేక్షణలో ఏ చిన్న పొరపాటు జరగకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నామని తెలిపారు. ఎవరైనా తప్పుచేస్తే కఠినంగా చర్యలు తీసుకంటామని హెచ్చరించారు. గతంలో ఇతర రాష్ట్రాల మద్యం వ్యాపారులు వచ్చి విచ్చలవిడిగా కల్తీ మద్యం విక్రయించేవారని మాఫియా వల్ల ఎక్సైజ్ సుంకం రాకుండా చేసే పరిస్థితి ఉండేదని ఆయన తెలిపారు. ఉమ్మడి రాష్ట్రంలో ఇదంతా వుండేదని తెలంగాణ ఏర్పాటు తో నకలి మద్యం కల్తీ మద్యం విక్రయాలు నిలిచిపోయాయి అని ఆయన తెలిపారు. తెలంగాణ వ్యాప్తంగా ఒక లక్షా 31వవేల 970 మంది మద్యం షాపులు కావాలని దరఖాస్తులు చేసుకున్నారని ఆయన తెలిపారు. 2598 షాపులకు మాత్రమే లక్కీ డ్రా నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు.

# కృష్ణ నీరు సాగుకు వద్దు.. తాగడానికే: కెఆర్ఎంబి

**హైదరాబాద్, ఆగస్టు 21, ప్రభాతవార్త :** కృష్ణా నదిలో నీరు తక్కువగా ఉన్నందున సాగునీటి కోసం కాకుండా తాగునీటి అవసరాలు తీర్చుకోవడానికి మాత్రమే వాడుకోవాలని కృష్ణా నది నిర్వహణ బోర్డు (కెఆర్ఎంబి) త్రిసభ్య కమిటీ సమావేశం పేర్కొంది. హైదరాబాద్‌లోని జలసౌధలో కెఆర్ఎంబి సమావేశం సోమవారం జరగింది. బోర్డు సభ్య కార్యదర్శి రాయిపురే, ఆంధ్రప్రదేశ్ జలవనరుల శాఖ ఈ ఎన్సీ నారాయణరెడ్డి హాజరైనారు. తెలంగాణ ఈ ఎన్సీన మురళీధర్ సమావేశంకు హాజరు కాలేదు. త్రిసభ్య కమిటీ సమావేశం వాయిదా వేయాలని మురళీధర్ రెండు రోజుల క్రితం బోర్డుకు లేఖ రాసినారు. సమావేశంకు హాజరైన నారాయణరెడ్డి ఆంధ్రప్రదేశ్ ప్రతిపాదనలు వివరించారు. ఎపి అవసరాల కోసం హంద్రీనీవా, పోతిరెడ్డిపాడు, నాగార్జున సాగర్ ఎడమ కాల్వాకు సంబందించి 30 టిఎంసిల నీరు అడిగారు. కెఆర్ఎంబి త్రిసభ్య సంఘం కార్యదర్శి రాయిపురే మాత్రం నీరు తక్కువ నదిలో అందుబాటులో ఉందని ఛైర్మన్ సంప్రదించి నీటి కేటాయింపులు చేపడుతామని తెలిపారు. గత ఏడాది ఆంధ్రప్రదేశ్ అత్యధికంగా నీటిని వాడుకొందని ఆ నీటిని జమచేయాలని వాటిని పరిగణలోకి తీసుకొని నీటి కేటాయింపులు జరుపాలని కృష్ణా నది యాజమాన్యం బోర్డు ఛైర్మన్‌కు తెలంగాణ లేఖను రాసింది. ఆగస్టు 11న మురళీధర్ లేఖ రాస్తు 2022-23 సంవత్సరంలో 205 టిఎంసిలను 34:66 నిష్పత్తిలో పంచుకోవాల్సి వుండగా 51 టిఎంసిలు ఎక్కువగా ఆంధ్రప్రదేశ్ వాడుకొందని ఆయన వివరించారు. ఇక వచ్చేసంవత్సరం నుంచి 50:50శాతం నీటి కేటాయింపులు వుండాలని తెలంగాణ కోరుతున్నది. 66:34 నిష్పత్తిలో బచావత్‌ట్రిబ్యునల్ కేటాయించిన 811 టిఎంసిల నీటిని వాడుకోవడం సాధ్యం కాదని తెలంగాణ తెగేసి చెప్పింది. కేంద్రజలశక్తి మంత్రిత్వశాఖకు లేఖలు రాస్తూ తెలంగాణ ఒత్తిడి పెంచుతున్నది.

## 45 మంది ప్రముఖులకు తెలుగు విశ్వవిద్యాలయ

# కీర్తి పురస్కారాలు

**హైదరాబాద్ (నాంపల్లి), ఆగస్టు 21, ప్రభాతవార్త :** పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ప్రతీయేటా వివిధరంగాల్లో విశేషమైన కృషిచేసిన ప్రముఖులను కీర్తి పురస్కారాలతో సత్కరిస్తూ వస్తోంది. దీనికి కొనసాగింపుగా విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షుడు ఆచార్య తండెగ కిషన్‌రావు అధ్యక్షతన ఏర్పాటైన నిపుణుల సంఘం ఉభయ తెలుగురాష్ట్రాలకు చెందిన ప్రముఖులు 45మందిని కీర్తి పురస్కార గ్రహీతలుగా ఎంపిక చేసింది. పురస్కారాలకు ఎంపికైన వారిలో : డా. చెన్నమనేని హన్మంతరావు ఆధ్యాత్మిక సాహిత్యం; డా. వెలుదండ వెంకటేశ్వరావు ప్రాచీన సాహిత్యం; సంగెనేని రవీంద్ర సృజనాత్మక సాహిత్యం; ఎన్.గోపాలకృష్ణ కాల్పనిక సాహిత్యం; చేవూరు సుబ్బారావు అనువాద సాహిత్యం; డా. రూప్‌కుమార్ దబ్బీకార్ అనువాదం; సంగనభట్ల చిన్నరామకిష్టయ్య బాలసాహిత్యం; రేగులపాటి విజయలక్ష్మి ఉత్తమరచయిత్రి; చలసాని వసుమతి ఉత్తమ రచయిత్రి; కె.ప్రభాకర్ వచన కవిత; చెఱుకు సత్యనారాయణరెడ్డి గేయకవిత; నందాపురం బిచ్చయ్య పద్యరచన; డా. శాస్త్రుల రఘుపతి పద్యరచన; కూర చిదంబరం కథ; చుండూరు సీత నవల; రామచల్ల ఉపేందర్ హాస్యరచన; ఎన్.ఆర్.పృధ్వి వివిధప్రక్రియలు; నాగబాల సురేష్‌కుమార్ ఉత్తమ నాటకరచయిత; దొంతి జంగయ్యగౌడ్ ఉత్తమనటుడు; బెంగుళూరు పద్మ ఉత్తమనటి; అభినయ శ్రీనివాస్ నాటకరంగంలో కృషి; వెంకు జనరంజన విజ్ఞానం; డా. గుంజి వెంకటరత్నం పరిశోధన; ప్రొఫెసర్ అమరేశం రాజేశ్వరశర్మ ఛందస్సు; ప్రొ. అన్నంరాజు సుబ్బారావు సాహిత్య విమర్శ; వల్లూరి రమేష్ అవధానం; డా. సాకేభారతి మహిళాభ్యుదయం; విన్నకోట మురళీకృష్ణ లలితసంగీతం; డా. చల్లా విజయలక్ష్మి శాస్త్రీయ సంగీత విద్వాంసురాలు; తేలు విజయ జానపద గాయకులు; వై.గంగాధర్ జానపద కళలు; డా.షేక్‌హసీన జీవితచరిత్ర; పరాంకుశం వేణుగోపాలస్వామి పత్రికా రచన; పేరిణి శ్రీనివాస్ పేరిణి నృత్యం; డా. చింతా రవిబాలకృష్ణ కూచిపూడి నృత్యం; ధనంజయ లాడె సంఘసేవ; టి.రమేష్ హేతువాద ప్రచారంలో కృషి; ప్రొ. కందిమళ్ల భారతి గ్రంథాలయ సమాచార విజ్ఞానం; వేముల శ్రీనివాసులు గ్రంథాలయకర్త-ముల్కనూరు; వేముల వెంకటేశ్వర్లు సాంస్కృతిక సంస్థ నిర్వహణ; అలీ ఇంద్రజాలం; శ్యాంమోహన్ కార్టూనిస్టు; డా. సంధ్యాలక్ష్మి జ్యోతిషం; మేకిరి దామోదర్ ఉత్తమ ఉపాధ్యాయుడు; భార్గవి చిత్రలేఖనం-మహిళ ఉన్నారు. త్వరలో నాంపల్లి పబ్లిక్ గార్డెన్స్ వద్దనున్న పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయలోని డా. నందమూరి తారక రామారావు కళామందిరంలో జరిగే ప్రత్యేక ఉత్సవంలో ఒక్కొక్కరికి కీర్తి పురస్కారంతోపాటు 5,116 రూపాయల నగదుతో ఘనంగా సత్కరిస్తామని విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ఆచార్య భట్టురమేష్ తెలిపారు.

# కావేరి వివాదంపై సుప్రీం ప్రత్యేక బెంచ్‌కు సిజె సమ్మతి

**న్యూఢిల్లీ, ఆగస్టు 21:** తమిళనాడు ప్రభుత్వం కావేరి రిజర్వాయర్లనుంచి 24వేల క్యూసెక్కుల జలాలను విడుదలచేసేవిధంగా కర్ణాటక ప్రభుత్వానికి ఉత్తర్వులు జారీచేయాలని కోరుతూ దాఖలయిన పిటిషన్‌పై ప్రత్యేకధర్మాసనం ఏర్పాటుకు సుప్రీం సీజె డివైచంద్రచూడ్ అంగీకరించారు. ప్రస్తుతం సాగులో ఉన్న పంటలకు నీరు అత్యవసరమని అందువల్ల 24 వేల క్యూసెక్కుల జలాలు విడుదలయ్యేవిధంగా ఆదేశాలు జారీచేయాలనికోరారు. సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గి ఈ పిటిషన్‌ను విచారించారు. కావేరి జలాల వివాదంపై విచారణకు ప్రత్యేక బెంచ్‌ను ఏర్పాటుచేయాలని, ప్రస్తుతం డెల్టా జిల్లాల్లో ఉన్న పంటలు ఎండిపోతున్నాయని, సాగునీరు అత్యవసరమని అన్నారు. కౌన్సెల్ విజ్ఞప్తిమేరకు బెంచ్ మరొక ధర్మాసనం ఏర్పాటుకు అంగీకరించింది.

కావేరి వాటర్‌మేనేజ్‌మెంట్ అథారిటీ ఈనెల 11వ తేదీ 15వేల క్యూసెక్కులనుంచి పదివేల క్యూసెక్కుల నీరు విడుదలచేయాలని ఆదేశించిందని, కెఆర్ఎస్, కబిని రిజర్వాయర్లనుంచి వచ్చే పక్షం రోజుల్లో ఈ నీటిని విడుదలచేయాలని కోరారు. అయితే కర్ణాటక ప్రభుత్వం ఇప్పటికీ అమలుచేయలేదన్నారు. బిల్లిగుండులు రిజర్వాయమరులో ఈనెల 11నుంచి 14వ తేదీవరకూ చూస్తే 6148, 4852, 4453, నాలుగువేల క్యూసెక్కుల నీటిమట్టం ఉందని అభ్యర్థనలో వివరించారు. కర్ణాటకనుంచి తమకు రావాల్సిన వాటా జలాలను నిక్కచ్చిగా పంపిస్తేనే సాగులో ఉన్న పంటలకు వీలవుతుందన్నారు. 14.913 లక్షల ఎకరాల సాగునీరు మెట్టూరు రిజర్వాయరుకింద సాగవుతోందని, బిల్లిగుండులు రిజర్వాయరునుంచి వచ్చే జలాలపైనే మెట్టూరు ఆయకట్టు ఆధారపడి ఉంటుందని తమిళనాడు ప్రభుత్వం వాదించింది.



కెఆర్ఎస్, కబిని రిజర్వాయర్లనుంచి విడుదలచేసే జలాల ఆధారంగానే తమిళనాడుకు జలాలు అందుతాయని, నైరుతి రుతుపవనాలకాలంలో భారీ ఎత్తున నీరు సాగయి ఉందన్నారు. వర్షాకాలంలో కురువాయి, సాంబా పంటలు కావేరి డెల్టాలో సాగయ్యాయని, మెట్టూరు రిజర్వాయరుకు నైరుతి రుతుపవనాల కాలంలో కీలకంగా మారతాయని తెలిపారు. 40 లక్షలమంది రైతులు ఈఆయకట్టుపై ప్రత్యక్ష పరోక్షంగా ఆధారపడి ఉన్నట్లు తమిళనాడు తరపున ముకుల్ రోహత్గి వాదించారు. ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యానే తమిళనాడుకు సర్వోన్నత న్యాయస్థానం ఆదేశించిన విధంగా కర్ణాటక ప్రభుత్వం కావేరి జలాలను విడుదలచేయాలని, నెలవారీ షెడ్యూలు పూర్తిచేయాలనికోరారు. తమిళనాడు ఎంకె స్టాలిన్ ఆధ్వర్యంలోని ప్రభుత్వం సెప్టెంబరు నెలకు రావాల్సిన వాటాను కూడా విడుదలచేసేవిధంగా కర్ణాటక ప్రభుత్వానికి ఆదేశాలివ్వాలనికోరారు. 28.849 టిఎంసిల నీరు రావాల్సి ఉందన్నారు. తమిళనాడుకు చట్టబద్ధంగా రావాల్సిన జలాలను విడుదలచేయాలని ఆదేశించాల్సిందిగా కోరారు.

# సచివాలయంలో 25న గుడి, చర్చి, మసీదు ప్రారంభం

**హైదరాబాద్, ఆగస్టు 21, ప్రభాతవార్త :** తెలంగాణ సచివాలయ నూతన భవన ప్రాంగణంలో నిర్మించిన దేవాలయం, చర్చ్, మజీదులకు ఈ నెల 25వ తేదీన ప్రారంభం చేయనున్నారు. ఆ రోజున ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు వీటిని ప్రారంభిచనున్నారు. వీటికి సంబంధిన పనులను సోమవారం అధికారులు పరిశీలించారు. చిన్న చిన్న పనులు ఉన్నా వాటిని ఒకటి రెండు రోజుల్లో పూర్తి చేయనున్నట్లు తెలిపారు. మ పెద్దలు, పూజారుల సలహాలు, చూసనలు పాటిస్తూ నిర్మాణం పూర్తి చేసినట్లు వెల్లడించారు. ఈ నెల 25వ తేదీ నుండి భక్తులకు గుడి అందుబాటులోకి రానుందని, మజీద్, చర్చి కూడా అదే రోజు ప్రారంభమవుతుందని చెప్పారు.

# 119 స్థానాల్లో ఏడుగురు మహిళలకు టిక్కెట్లు ఇచ్చారు?

## మహిళా రిజర్వేషన్‌పై ఎమ్మెల్సీ కవితకు మాట్లాడే హక్కు లేదు: బిజెపి అధికార ప్రతినిధి రాణిరుద్రమ

**హైదరాబాద్, ఆగస్టు 21, ప్రభాతవార్త :** దేశ వ్యాప్తంగా సంచలనం సృష్టించిన లిక్కర్ స్కాం నుంచి పక్కదారిన పట్టించేందుకు ఎమ్మెల్సీ కవిత మహిళా రిజర్వేషన్ డ్రామా ఆడారని బిజెపి అధికార ప్రతినిధి రాణి రుద్రమ అన్నారు. ఈమేరకు సోమవారం ఒకన ప్రకటన విడుదల చేశారు. బిఆర్ఎస్ నుంచి పోటీ చేయబోయే ఎమ్మెల్యే అభ్యర్థుల లిస్ట్ చూసాక తెలంగాణ రాష్ట్ర బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ కవిత తెలంగాణ మహిళలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. 119 స్థానాల్లో ఏడుగురు మహిలలకు టికెట్ ఇచ్చిన మీకు మహిలా రిజర్వేషన్ బిల్లు కోసం మాట్లాడే అర్హత లేదన్నారు. జనాభాలో 50శాతం ఉన్న మహిళలకు బిఆర్ఎస్ పార్టీ మూడు శాతం టికెట్ ఇస్తూ, దేశ వ్యాప్తంగా పార్టీ కమిటీలలో మహిలలకు 30శాతం రిజర్వేషన్లు ఇస్తున్న బిజెపి మీద వీళ్ల పోరాటం చేస్తాననడం సిగ్గుచేటు అన్నారు.

# తెలంగాణలో వర్షాల కోసం రైతుల పూజలు

**హైదరాబాద్, ఆగస్టు 21, ప్రభాతవార్త :** తెలంగాణలో వర్షాల పరిస్థితులు అయితే అతి వృష్టి లేకపోతే అనావృష్టి అన్న మాదిరిగా తయారయ్యాయి. దీంత అన్నదాతలకు అవస్థలు తప్పడం లేదు. ఈ ఏడాది వర్షాలు రావడమే ఆలస్యంగా వచ్చాయి. మే చివరి వారంలో విత్తుకున్నటువంటి పత్తి విత్తనాలు వర్షాలు లేక మొలకెత్తకపోవడంతో జూన్ చివరి వారంలో రైతులు మళ్లీ పత్తి విత్తనాలను నాటారు. తొలకరి జల్లులు కురుస్తున్న సమయంలో రెండవ సారి విత్తనాలను నాటిన రైతులకు భారీ వర్షాలు తీవ్ర నష్టాన్ని చేకూర్చాయి. ఆ వర్షాలకు సైతం తట్టుకుని ఉన్న పంటలు ప్రస్తుతం నీటి తడులు లేక అల్లాడుతున్నాయి. పూత దాడిలో దశలో ఉన్న పంటలన్నీ వర్షం కోసం ఎదురు చూస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఈ పరిస్థితుల నుండి తమను గట్టెక్కించాలని రైతులు దేవతలు, దేవుళ్లకు ప్రత్యేక పూజలు చేస్తున్నారు. వర్షా కాలం మొదట్లో చేయాల్సిన వరదపాషాలు వరుణి దేవుడి మొక్కలు అన్నీ కూడా అగస్టు నెల వచ్చినప్పటికీ చేస్తూనే ఉన్నారు. తెలంగాణలోని అల్లంపూర్ నియోజకవర్గంలోని వడ్డేపల్లి, శాంతినగర్, మానవపాడు, అయిజ తదితర మండలాల్లో శ్రావణ తొలి శుక్రవారం నుండి రైతులు తమ గ్రామాల్లోని ఇష్ట దేవాలకు మొక్కలు చెల్లించుకుంటున్నారు. ఎద్దుల బండలను కట్టి ఊరేగింపుగా కావిడ్లను తీసుకెళుతున్నారు. తుంగభద్ర నది నుండి మహిళలు నీటిని తీసుకువచ్చి దేవతా మూర్తులకు అభిషేకాలు చేస్తున్నారు. మరికొన్ని గ్రామాలలో పలారం బండి బండ్లను కట్టి ఊరంతా ఊరేగించారు. భగవంతుడికి ముడుపులు కట్టారు. వర్షాలు కురిపించి తమను ఈ పరిస్థితుల నుండి గట్టెక్కించాలని రైతులు దేవుళ్లను వేడుకుంటున్నారు.

# సింగరేణి ఫ్లోటింగ్ సోలార్ పవర్‌ప్లాంట్‌కు బ్రేక్!

## అనుమతులివ్వని రాష్ట్ర సర్కార్

**హైదరాబాద్, ఆగస్టు 21, ప్రభాతవార్త :** సింగరేణి కాలరీస్ ఏర్పాటు చేయ తలపెట్టిన ఫ్లోటింగ్ సోలార్ పవర్ ప్లాంట్‌కు బ్రేక్ పడినట్లు తెలుస్తోంది. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా రాష్ట్రంలోని తోగుట మండలంలో నిర్మించిన మల్లన్నసాగర్ రిజర్వాయర్‌లో ఫ్లోటింగ్ సోలార్ పవర్ ప్లాంట్ ఏర్పాట్లుకు తెలంగాణ సర్కార్ అనుమతులు ఇవ్వకపోవడం చర్చనీయాంశమైంది. ఈ రిజర్వాయర్‌ను 50 టిఎంసీల సామర్థ్యంతో నిర్మించడంతో ఇక్కడ ఫ్లోటింగ్ సోలార్ పవర ప్లాంట్‌ను ఏర్పాటు చేయాలని సింగరేణి కాలరీస్ యాజమాన్యం నిర్ణయం తీసుకుంది. ఇక్కడ 250 మెగావాటల సామర్థ్యం కలిగిన ఫ్లోటింగ్ సోలార్ పవర్ ప్రాజెక్టుకు అనువైనదిగా గుర్తించి, ఆ మేరకు తెలంగాణ ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించింది. దీంతో ప్రభుత్వం గత ఏడాది ఈ ప్లాంట్ ఏర్పాటుకు సంబంధించి ప్రాథమిక సర్వే చేయించి ఒక నివేదికను రూపొందించింది. అయితే దీనిపై ఇంత వరకూ ప్రభుత్వం ఎలాంటి అనుమతులు ఇవ్వకుండా పక్కన పెట్టినట్లు సమాచారం. ఇప్పటికే మల్లన సాగర్ రిజర్వాయర్ నిర్మాణం విషయంలో 12 గ్రామాలు ముంపునకు గురయ్యాయి. ఆయా గ్రామాల నిర్వసితులు దాదాపు 16 వేల మందికి పైగా గజ్వేల్ సమీపంలోని కాలనీకి తరలించారు. ఈ పరిస్థితుల్లో ఇప్పుడు మల్లన్న సాగర్ రిజర్వాయర్‌పై ఫ్లోటింగ్ సోలార్ ప్లాంట్ నిర్మాణానికి అనుమతి ఇస్తే వ్యతిరేకత వచ్చే అవకాశం ఉందని ప్రభుత్వం భావిస్తున్నట్లు అధికారవర్గాల ద్వారా తెలియవచ్చింది. అందువల్లే ప్రస్తుతం దీనికి ఎటువంటి అనుమతులు ఇవ్వకుండా పెండింగ్‌లో ఉంచినట్లు వెల్లడవుతోంది.

# బలహీనపడిన రుతుపవనాలు

**హైదరాబాద్, ఆగస్టు 21, ప్రభాతవార్త :** తెలంగాణలో వర్షాలు తగ్గ ముఖం పట్టాయి. నైరుతి రుతుపవనాలు బలహీనంగా ఉండటంతో వర్షాలు తగ్గ ముఖం పట్టాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. అయితే ఇదే సమయంలో దట్టమైన మేఘాలు లేకపోవడంతో తెలంగాణలోని కొన్ని జిల్లాల్లో అక్కడక్కడా జల్లులు కురిసే అవకాశం ఉందని తెలిపింది. రాష్ట్రంలోని సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జగిత్యాల, ఆసిఫాబాద్, ఆదిలాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, భూపాపల్లి, ములుగు, కామారెడ్డి జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కాకపోయినా, ఓ మోస్తరు వానలు కురిసే చాన్స్ ఉందని పేర్కొంది. అలాగే మెదక్, సంగారెడి తదితర జిల్లాల్లో జల్లులు పడే వీలుందని వెల్లడించింది.

తెలంగాణ ప్రభుత్వం
నీటిపారుదల మరియు ఆయకట్టు అభివృద్ధి శాఖ
సూపరింటెండింగ్ ఇంజనీర్, నీటిపారుదల సర్కిల్, ఆర్మూర్, నిజామాబాద్ జిల్లా.
టెండరు ప్రకటన
1) టెండర్ నోటీస్ నెం.14/SE/IC/ARMOOR/2023-24, తేదీ: 21.08.2023, రూ.13.70 లక్షలకు (SC కేటగిరికి రిజర్వ్ చేయబడింది)& 15/SE/IC/ARMOOR/2023-24, తేదీ: 21.08.2023 రూ.14.00 లక్షలకు & 16/SE/IC/ARMOOR/2023-24, తేదీ: 21.08.2023 SDF నిర్మాణ పనులకుగాను రూ.22.90 లక్షలకు లభ్యమగు తేదీ: 21.08.2023 & 28.08.2023వరకు టెండర్ ఆహ్వానించనైనది. మిగతా వివరాలకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్‌ప్లేస్ http://tender.telangana.gov.in లో చూడగలరు.
DIPR.No.5598-PP/CL/Advt/1/2023-24 తేదీ: 21.08.2023 సం/-. సూపరింటెండింగ్ ఇంజనీర్, ఇరిగేషన్ సర్కిల్, ఆర్మూర్.

# ఉస్తాద్ భగత్‌సింగ్ సంగతులు

పవర్‌స్టార్ పవన్‌కళ్యాణ్, దర్శకుడు హరీష్ శంకర్ తొలిసారి కలిసి ఇండస్ట్రీలో ఆల్‌టైమ్ బ్లాక్ బస్టర్స్‌లో ఒకటైన గబ్బర్‌సింగ్‌ను అందించారు. ఈ బ్లాక్‌బస్టర్ కాంబో మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై నిర్మాతలు నవీన్ యెర్నేని, వై.రవిశంకర్ ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న మరో స్పెషల్‌మూవీ



ఉస్తాద్ భగత్‌సింగ్‌తో అలరించబోతోంది.. ఈసినిమా మాసీవ్ షెడ్యూల్ సెప్టెంబర్ 5నుంచి ప్రారంభం కానుంది.. ఈ లెంగ్తీ షెడ్యూల్‌లో పవన్‌తోపాటు ఇతర తారాగణంపై కీలక సన్నివేశాలను చిత్రీకరించనున్నారు.. శ్రీలీల హీరోయిన్‌గా నటిసోతనంది.. దేవిశ్రీప్రసాద్ సంగీతం అందిస్తున్నారు.

# అబ్బురపరిచే యాక్షన్ సీక్వెన్సులు



కింగ్‌ఖాన్ షారూఖ్‌ఖాన్ లేటెస్ట్ యాక్షన్ మూవీ జవాన్... ఫ్యాన్స్, ప్రేఓకులు ఎంతో అతృతగా సినిమా రిలీజ్ కోసం వెయిట్ చేస్తున్నారు. సెప్టెంబర్ 7న ఈచిత్రం ప్రపంచ వ్యాప్తంగా రిలీజ్ కానుంది.. స్పైరో రజటోస్, యాన్నిక్ బెన్, క్రెయిన్ మ్యాక్రే, కెనా ఖంఫ్కాడె, సునీల్ రోడ్రిగ్స్, అనల్ అరసు వంటి యాక్షన్ కొరియోగ్రాఫర్స్ జవాన్ సినిమాకు ఫైట్స్ డిజైన్ చేయటం టాక్‌ఆఫ్‌ది ఇండస్ట్రీగా మారింది. జవాన్‌లో భారీ యాక్షన్ సన్నివేశాలున్నాయి. ఇవన్నీ కథలో భాగంగా ఉంటూనే ప్రేక్షకులకు అద్భుతమైన సినిమాటిక్ అనుభూతిని అందించనున్నాయి.. ఏకంగా 6గురు అత్యుత్తమ యాక్షన్ మాస్టర్స్ ఈసినిమాకు వర్క్‌చేయటం విశేషం. రెడ్ చిల్లీస్ ఎంటర్‌టైన్ మెంట్స్ బ్యానర్‌పై అట్లీ దర్శకత్వంలో గౌరీఖాన్ నిర్మిస్తున్నారు.. గౌరవ్ వర్మ సహనిర్మాతగా వ్యవహరిస్తున్నారు. సెప్టెంబర్ 7న ఈచిత్రం ప్రపంచ వ్యాప్తంగా హిందీ, తెలుగు, తమిళ భాషల్లో రిలీజ్ కానుంది.

**జాతీయ పురస్కారం అందుకున్న కలర్‌ఫొటో, తెల్లవారితే గురువారం చిత్రాల తర్వాత లౌక్య ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై రవీంద్ర బెనర్జీ (బెన్నీ) ముప్పానేని నిర్మించిన చిత్రం బెదరులంక 2012.. కార్తీకేయ గుమ్మకొండ, నేహాశెట్టి జంటగా నటించారు.. క్లాక్స్ దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. ఈచిత్రానికి యువరాజ్ సమర్పకులు.. ఈ శుక్రవారం ఈచిత్రం విడుదల కానుంది.. ఈసందర్భంగా బెన్నీ మీడియాతో మాట్లాడారు.ఆయన మాటల్లోనే..**

## 2012లో 21 రోజులు ఏం జరిగింది



నేను పుట్టింది, పెరిగింది హైదరాబాద్‌లోనే..సినిమా లంటే ఆసక్తి, ప్రేమ, ఆరేళ్ల పాటు సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేశా.. తర్వాత నిర్మాతగా ఎంట్రీ అయ్యా.. ఈచిత్రం కథలో ఫియర్ (భయం) కూడ ఓ పాత్ర పోషిస్తుంది.. అందు కుని బెదురులంక 2012 అని పెట్టాం.. ఓ ఊహాజనిత గ్రామంలో 2012లో 21 రోజులు ఏం జరిగింది. అనేది కథ.. మేం చెప్పాలనుకున్న కథకు 2012 నేపథ్యం అవసరం. కథ వేరుగా ఉం టుంది.. 100 పర్సెంట్ ఫోకస్ అంతా 2012 మీద ఉండదు. కలర్‌ఫొటో సమయం లోనే ఈ కథను ఓకే చేశా.. కార్తికేయతో ఒక్కశాతం కూడ ఇబ్బంది లేదు. ఆయనతో మళ్లీ పనిచేయాలని అనుకుంటున్నా. కార్తీకేయ చాలా ప్రొఫెషనల్. అతనితో మరో సినిమా చేద్దామని అనుకుంటున్నాం.. తనకు నచ్చినట్టు జీవించే పాత్రలో కార్తికేయ కన్పిస్తారు. అతడ్ని సమాజం ప్రశ్నిస్తూ ఉంటుంది. హీరో ప్రేయసి పాత్రలో నేహాశెట్టి కన్పిస్తారు. క్లాక్స్ విజన్ స్క్రీన్ మీదకు రావటానికి ఎక్స్‌పీరియన్స్, టెక్నీషియన్లు అవసరం అన్పించింది. సంగీత దర్శకుడిగా మణిశర్మగారు కాంప్రమైజ్ కాలేదు..తదుపరి ప్రాజెక్టుల విషయానికొస్తే.. మూడు పాజెక్టులు, ఒకే చేశాం.. ఈచిత్రం విడుదల తర్వాత అనౌన్స్ చేస్తాం.

# 'రామన్న యూత్' రిలీజ్ డేట్



అభయ్ నవీన్ హీరోగా నటిస్తూ దర్శకత్వం వహించిన చిత్రం రామన్న యూత్.. ఎంటర్‌టైనింగ్ పొలిటికల్ డ్రామాగా తెర కెక్కుతున్న ఈచిత్రాన్ని ఫైర్ ఫ్లైఆర్ట్స్ సంస్థ నిర్మిస్తోంది.. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈచిత్రం సెప్టెం బర్ 15న విడుదల కానుం ది.. తాజాగా రిలీజ్ డేట్ పోస్టర్‌ను లోక్‌సత్తా వ్యవ స్థాపకుడు డాక్టర్ జయ ప్రకాష్ నారాయణ విడుదల చేశారు. కార్య క్రమంలో హీరో, దర్శకుడు అజయ్ నవీన్ మాట్లా డుతూ, సెప్టెంబర్ 15న రామన్న యూత్ చిత్రాన్ని ప్రేక్ష కులముందుకు తీసుకు రాబోతున్నట్టు తెలిపారు.

**మెగాప్రిన్స్ వరుణ్‌తేజ్ తాజాగా హీరోగా నటించిన యాక్షన్ ఎమోషనల్ థ్రిల్లర్ 'గాండీవధారి అర్జున'.సాక్షివైద్య హీరోయిన్‌గా నటిస్తోంది.. స్టైలిష్ ఫిల్మ్‌మేకర్ ప్రవీణ్ సత్తారు ఈమూవీని తెరకెక్కించారు.. శ్రీ వెంకటేశ్వర సినీ క్రియేషన్స్ నిర్మించిన ఈసినిమా ఆగస్టు 25న విడుదల కానుంది. ఈసందర్భంగా హీరోయిన్ సాక్షివైద్యతో ఇంటర్వ్యూ విశేషాలు ఆమె మాటల్లోనే..**



## అభిమానుల ప్రేమను తిరిగి ఇస్తాను....

ఏజెంట్ సినిమా రిలీజ్ కాకముందే కొన్ని షాట్స్‌ను ప్రవీణ్‌సార్ చూశారు.. ఈసినిమాకు కొత్త హీరోయిన్ అనుకున్నారు. ఐరా పాత్రకు నేను సెట్ అవుతానని అనుకునానరు. అందుకే తీసుకున్నారు. మంత్రిగా నాజర్‌గారి పాత్రకు ఎంతో ఇంపార్టెన్స్ ఉంటుంది. ఆయన పక్కనే కన్పించే నా పాత్ర చాలా బాగుంటుంది. ప్రవీణ్‌గారు సన్నివేశాలను తెరకెక్కించే విధానం, ఎంతో క్రియేటివ్‌గా ఉంటాయి. భిన్న రకాలుగా తీస్తూ ఉంటారు.. ఆయన డైరెక్షన్ అద్భుతంగా ఉంటుంది. వరుణ్‌తేజ్ పెద్ద ఫ్యామిలీ నుంచి వచ్చారు. ఎలా ఉంటారో అని నేను భయపడుతూ ఉండేదాన్ని. కానీ ఆయనే పిలిచేవారు. మాట్లాడేవారు. ఆయనెంతో ఒదిగి ఉండేవారు.. నాకు ఈ ప్రయాణంలో ఆయన ఎంతో సాయం చేశారు. ఇపుడు తెలుగు కొంచెం కొంచెం అర్థం అవుతుంది.. ఏజెంట్ బాగా ఆడకపోయినపుడు కాస్త బాధగా అన్పించింది. నాకు పర్సనల్‌గా ఎలాంటి ఫీలింగ్ అన్పించలేదు. కానీ టీం ఎంతో కష్టపడి పనిచేసింది.. అంత కష్టపడి పనిచేసినా ఫెయిల్ అవ్వటం బాధగా అన్పించింది.. ఉస్తాద్ భగత్‌సింగ్ షూటింగ్ త్వరలోనే స్టార్ట్ అవుతుంది.. నెక్స్ట్ సాయి ధరమ్‌తేజ్ గారి సినిమాను చేస్తున్నాను. జూలైలో ఖాళీగా ఉండటంతో ప్రైవేట్ ఆల్బమ్ చేశాను.తెలుగులోనూ అలాంటి అవకాశం వస్తే ప్రైవేట్ ఆల్బమ్‌లో నటిస్తాను. సమంత చేసి యశోద లాంటి సినిమాలు వస్తే చేయాలని ఉంది.. ప్రేమకథా చిత్రాలు కూడ చేయాలని ఉంది. ఈసినిమాకు నేను డబ్బింగ్ చెప్పుకున్నాను. నిర్మాతలు బాపినీడు, బివిఎస్ఎన్‌ప్రసాద్‌గార్లు చాలా మంచి వారు.. బాపిగారు ఎపుడూ సెట్స్‌మీదకు వచ్చేవారు. అందరినీ పలకరించేవారు. అందరి బాగోగులు చూసుకునేవారు.. అలాంటి నిర్మాతలు ఉండటం చాలా అరుదు. తెలుగు ప్రేక్షకులు నన్ను చాలా ప్రేమిస్తున్నారు. తెలుగుభాషను నేర్చుకుని అభిమానుల ప్రేమను తిరిగి ఇస్తాను. నాకు తెలుగులో అల్లు అర్జున్ అంటే ఇష్టం. రామ్‌చరణ్‌గారు నటించిన ఆర్‌ఆర్‌ఆర్ సినిమానుచూశా.. మా ట్రైలర్‌ను ఆయన రిలీజ్ చేస్తుండటం ఆనందంగా ఉంది..

# 'ఉపేంద్ర గాడి అడ్డా'

కంచర్ల ఉపేంద్ర హీరోగా, సావిత్రి కృష్ణ హీరోయిన్‌గా, ఆర్యన్ సుభాస్ ఎస్‌కె దర్శకత్వంలో ఎస్ఎస్ఎల్ఎస్ క్రియేషన్స్ పతాకంపై కంచర్ల అచ్యుతరావు నిర్మిస్తున్న ఉపేంద్ర గాడి అడ్డా చిత్రం సోమవారం హైదరాబాద్‌లో ప్రారంభమైంది.. అమీర్‌పేటలోని సంస్థ కార్యాలయంలో పూజా కార్యక్రమాల అనంతరం హీరో,హీరోయిన్లపై తొలిసన్నివేశానికి చిత్ర నిర్మాత కంచర్ల అచ్యుతరావు



క్లాప్ ఇచ్చారు.. మరో అతిథి నిర్మాత సాయివెంకట్ కెమెరా స్విచ్చాన్ చేశారు. నిర్మాత మాట్లా డుతూ,మా స్వస్థలం విశాఖలో మేం నెలకొల్పిన ట్రస్టు ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నా మన్నారు. ఇక హీరోగా నటిస్తున్న మా అబ్బాయితోనే వరుసగా తొమ్మిది సినిమాలు తీయాలని సంకల్పించినట్టు తెలిపారు. ఇప్పటికే నాలుగు నిర్మాణంలో ఉన్నాయన్నారు. కార్యక్రమం లో దర్శకుడు ఆర్యన్ సుభాస్ ఎస్‌కె, హీరో కంచర్ల ఉపేంద్ర,హీరోయిన్ సావిత్రి కృష్ణ తదితరులు మాట్లాడారు.

# 'పరాక్రమం' ప్రీటీజర్ రిలీజ్

బిఎస్‌కె మెయిన్ స్ట్రీమ్ పతాకంపై బండి సరోజ్‌కుమార్ హీరోగా నటిస్తూ దర్శకత్వం వహించ బోతున్న చిత్రం పరాక్రమం.. ప్రస్తుతానికి ఈచిత్రం ప్రీప్రొడక్షన్ పనుల్లో ఉంది. .సెప్టెంబర్, అక్టోబర్ మాసాల్లో తెలుగు షెడ్యూల్స్‌లో 30 రోజుల్లో షూటింగ్ పూర్తిచేసి వచ్చేఏడాది ఫిబ్రవరి 14న విడుదల చేయటానికి సన్నాహాలు చేస్తున్నారు.. కాగా తాజాగా ఈచిత్రం ప్రీటీజర్‌ను విడుదల చేశారు.. దర్శకుడు బండి సరోజ్‌కుమార్ మాట్లాడుతూ, ఒక నటుడిగా, దర్శకుడిగా అందరికీ సుపరిచితమే అన్నారు. ఇపుడు బిఎస్‌కె మెయిన్‌స్ట్రీమ్ అనే నా సొంత నిర్మాణ సంస్థ ద్వారా వెండితెరకు రాబోతున్నానని అన్నారు. ఫ్యామిలీ మొత్తం సినిమా హాలుకు తరలివచ్చే కథాంశంతో పరాక్రమం అనే చిత్రాన్ని నిర్మిస్తున్నట్టు తెలిపారు. ప్రస్తుతం ప్రీప్రొడక్షన్ కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. వచ్చే ఏడాది ఫిబ్రవరి 14న విడుదల చేయాలని నిర్ణయించినట్టు తెలిపారు. సెప్టెంబర్, అక్టోబర్ మాసాల్లో రెండు షెడ్యూల్స్‌తో 30రోజుల షూటింగ్ పూర్తవుతుందన్నారు. గొప్ప సంకల్పంతో నేను నిర్మించబోయే ఈచిత్రాన్ని ప్రేక్షకుల ఆశీర్వదిస్తారని కోరుకుంటున్నానని అన్నారు.

# యాక్షన్ ప్యాక్డ్ ఇంటెన్స్ 'వెపన్' టీజర్

ప్రముఖ నటుడు సత్యరాజ్, వసంత్ రవి ప్రధాన పాత్రధారులుగా నటిస్తున్న సస్పెన్స్ థ్రిల్లర్ వెపన్.. మిలియన్ స్టూడియో బ్యానర్‌పై గుహన్ సన్నియప్పన్ దర్శకత్వంలో ఈసినిమా రూపొందుతోంది.. ఈసినిమా టీజర్‌ను మేకర్స్ రీసెంట్‌గా విడుదల చేశారు. టీజర్‌ను చూస్తుంటే



చాలా ఆసక్తికరంగా ఉంది. యాక్షన్ ప్యాక్డ్ ఇంటెన్స్ థ్రిల్లర్‌లో సత్యరాజ్, వసంత్ రవి పాత్రలను నెక్స్ట్ రేంజ్‌లో రూపొందించినట్టు తెలుస్తోంది. నటన పరంగా వీరిద్దరూ తమదైన విలక్షణతను చాటుకునేలా పెర్ఫామెన్స్ అందించారు. ఈచిత్రాన్ని తెలుగు, తమిళ, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో రిలీజ్ చేయటానికి సన్నాహాలు చేస్తున్నారు.

# హీరో ఆశిష్ కొత్త చిత్రం స్టార్ట్

రౌడీ బాయ్స్ చిత్రంతో హీరోగా తెరంగేట్రం చేసి తనదైన గుర్తింపు సంపాదించుకున్న యంగ్ హీరో ఆశిష్.. ఇపుడు సెల్ఫిష్ చిత్రంలో హీరోగా నటిస్తున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే ఈసినిమా 50 శాతం షూటింగ్ పూర్తిచేసుకుంది.. ఈసినిమాసెట్స్‌పై ఉండగానే, ఆశిష్ మూడో చిత్రం లాంఛనంగా ప్రారంభమైంది.. రొమాంటిక్ హారర్ బ్యాక్‌డ్రాప్‌తో తెరకెక్కనుంది. ఈ ఏడాది



దిల్‌రాజు ప్రొడక్షన్స్ బ్యానర్‌పై ప్రముఖ నిర్మాత శిరీష్ సమర్పణలో బలగం మూవీని అందించిన యంగ్ ప్రొడ్యూసర్లు హర్షిత్‌రెడ్డి, హన్షిత రెడ్డిలతోపాటు నాగార్జున మల్లిడి నిర్మిస్తున్నారు. అరుణ్ భీమవరపు దర్శకత్వం వహిస్తున్నారు. చిత్రం ప్రారంభోత్సవానికి ప్రముఖ దర్శకుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. చినబాబు, నాగవంశీ తదితరులు హాజరయ్యారు. ఆస్కార్ విజేత ఎంఎం కీరవాణి సంగీతం అందిస్తున్నారు. త్వరలోనే ఇతర నటీనటులు, టెక్నీషియన్ల వివరాలను త్వరలోనే తెలియజేస్తామని మేకర్స్ తెలిపారు.

# సుడిగాలి సుధీర్ 'గోట్' గ్లింప్స్

సుడిగాలి సుధీర్ ప్రస్తుతం హీరోగా వరుస సినిమాల్లో నటిస్తున్నారు. ఇప్పటికే మూడు చిత్రాల్లో హీరోగా నటించి తనదైన నటనతో వెండితెర ప్రేక్షకులకు దగ్గరయ్యారు. ఆయన చేస్తున్న నాలుగో చిత్రం 'గోట్'.. దివ్యభారతి హీరోయిన్‌గా నటిస్తోంది. నరేష్ కుప్పిలి దర్శకత్వం వహిస్తు



న్నారు. మహాతేజ క్రియేషన్స్ పతాకంపై చంద్రశేఖర్‌రెడ్డి మొగుళ్ల నిర్మిస్తున్నారు. సోమవారం ఈచిత్రం గ్లింప్స్‌ను రిలీజ్ చేశారు. మాస్ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతోంది.. ఇప్పటికే రెండు షెడ్యూల్స్ షూటింగ్ పూర్తయింది.. రెండు పాటలు చిత్రీకరణ పూర్తయింది.



# మందారంలో జుట్టు విటమిన్లు



మందారంలో ఉండే విటమిన్లు జుట్టు రాలడాన్ని తగ్గించడమే కాకుండా కుదుళ్ల దృఢంగానూ మారుస్తాయి. మరి ఇందుకోసం ఏం చేయాలంటే..

**మందారపూల నూనె :** పది చొప్పున మందార ఆకులు, పువ్వులను తీసుకుని మిక్సీలో మెత్తగా రుబ్బి కప్పు నూనెలో వేసి మరిగించాలి. ఆపై అది సగం అయ్యాక చలారనిచ్చి ఒక గాజు సీసాలోకి తీసుకోండి. దీన్ని వారానికోసారైనా కుదుళ్ల నుంచి మొదళ్ల వరకూ పట్టించి అరగంట ఆగి గాఢత తక్కువ ఉండే షాంపూతో తలస్నానం చేస్తే సరి.

**పెరుగు-మందార ప్యాక్ :** నాలుగు చొప్పున మందార పూలను, ఆకులను తీసుకుని మెత్తగా రుబ్బుకోవాలి. ఈ మిశ్రమానికి నాలుగు టీ స్పూన్‌ల పెరుగు కలిపి మాడు నుంచి చివర్ల వరకూ ప్యాక్ వేసుకోవాలి. దీన్ని ఓ గంట ఉంచి గోరువెచ్చని నీటితో తలస్నానం చేస్తే సరి. జుట్టు నిగనిగలాడుతూ కనిపిస్తుంది.

**మెంతితో...** చుండ్రుని నివారించడానికి ఇది చక్కగా ఉపయోగపడుతుంది. ఒక స్పూన్ మెంతులు గుప్పెడు మందారాకులు తీసుకుని మిక్సీ పట్టి, కప్పు పెరుగులో దీన్ని కలిపి కుదుళ్లకు పట్టించి ఆరనివ్వాలి. ఆపై అరగంటాగి తలస్నానం చేస్తే సరి. చుండ్రు తగ్గుతుంది.

**గోరింటాకు వేసి :** ఇది జుట్టు రాలడాన్ని నియంత్రిస్తుంది. గుప్పెడు గోరింటాకు, నాలుగు మందార ఆకులు, పువ్వులు తీసుకుని పేస్ట్‌లా చేసుకోవాలి. ఇందులో కొద్దిగా నిమ్మరసం పిండాలి. దీన్ని మొదళ్ల నుంచి కుదుళ్ల వరకూ పట్టించి గంటసేపు ఆరనివ్వాలి. సాంద్రత తక్కువగా ఉండే షాంపూతో తలస్నానం చేస్తే కురులు పట్టు కుచ్చులా నిగనిగలాడతాయి.

**కొబ్బరిపాలు కలిపి :** కప్పు కొబ్బరి పాలల్లో రెండు స్పూన్ల పెరుగు, మందార పువ్వుల పేస్ట్. నాలుగు స్పూన్ల కలబంద గుజ్జును కలపాలి. ఈ మిశ్రమాన్ని మాడుకు పట్టించి అరగంట ఆగి తలస్నానం చేస్తే జుట్టు రాలే సమస్య తగ్గుతుంది. ఇలా వారానికి రెండుసార్ల చొప్పున చేస్తే చక్కని ఫలితం ఉంటుంది.

**ఉసిరి-మందార ప్యాక్ :** ఉసిరిలో ఉండే సి విటమిన్ జుట్టుని ఆరోగ్యంగా ఉంచుతుంది. పావు కప్పు ఉసిరిపొడికి, ఆరుటేబుల్ స్పూన్‌ల మందారపొడి, అరకప్పు పెరుగు, రెండు స్పూన్ల పాలను కలిపి తలకు బాగా పట్టించాలి. ఆరాక గోరువెచ్చని నీటితో తలస్నానం చేస్తే సరిపోతుంది. నెలలో కనీసం నాలుగుసార్లైనా ఇలా చేయడం వల్ల జుట్టురాలే సమస్యను నియంత్రించవచ్చు. ❑

# దేశంలో తొలి మహిళా డిజైన్ చీఫ్..



**ప్రకృతి అందాలు.. శిల్పి సృజనాత్మకత.. చిరుత చురుకుదనం.. ఇవీ రామకృప అనంతన్‌కు స్ఫూర్తి. అలాగని ఆవిడ శిల్పో, చిత్రకారిణో కాదు.. వాహనాల డిజైనర్ ! దేశంలో తొలి మహిళా డిజైన్ చీఫ్ ఆవిడ! యువతకు కట్టిపడేసిన మహీంద్ర థార్, ఎక్స్‌యూవీ 700 ఆమె సృజనాత్మకతకు ప్రతిరూపాలే! ఆటోమొబైల్ రంగానికీ, ప్రకృతికీ సంబంధమేంటని సందేహమా? ఆవిడ మాటల్లోనే తెలుసుకుందాం..**

ట్రెక్కింగ్, పురాతన కట్టడాల సందర్శన, ఆలయాల్లో శిల్పకళను పరిశీలించడం నా అభిరుచులు. చిన్నప్పట్నుంచీ ఏటా ఏదోక ప్రాంతాన్ని చుట్టిరావడం అలవాటు. మాది తమిళనాడులోని మధురై. అక్కడి మీనాక్షి అమ్మవారి ఆలయం ఎన్నిసార్లు చూసినా నాకు కొత్తగానే తోస్తుంది. వెయ్యికాళ్ల మండపంలో ప్రతి స్తంభమూ ఓ కళాఖండమే. వేల ఏళ్లనాటి ఆ రాతి శిల్పాల్లో వస్త్రాలు, ఆభరణాలు చెక్కిన విధానం ఆశ్చర్యపరుస్తుంది. ట్రెక్కింగ్ చేసేటప్పుడు ప్రకృతి వర్ణాలు, వన్యమృగాలను పరిశీలించడం నా ఇష్టమైన వ్యాపకం. వీటన్నింటినీ కారు డిజైనింగ్‌లో ఉపయోగిస్తుంటా.

ఆటోమొబైల్ రంగంలో అడుగు పెట్టాలనేది చిన్నప్పటి కల. బిట్స్-పిలానీ నుంచి మెకానికల్ ఇంజినీరింగ్, ఐడిసి స్కూల్ ఆఫ్ డిజైన్, ఐఐటి-ముంబయి నుంచి డిజైనింగ్ కోర్సులు చేశా. 1997లో మహీంద్రా అండ్ మహీంద్రాలో చేరి.. బొలెరో, స్కార్పియో వంటి కార్లకు ఇంటీరియర్ డిజైనింగ్ చేశా. కారు ప్రయాణానికి సౌకర్యవంతంగా ఉండాలి. చూడగానే మనసు దోచేయాలి. అనేవి సూత్రాలుగా పెట్టుకున్నా.

**నూతన శకానికి...** ఆటోమొబైల్ డిజైనర్‌లో ఓ కళాకారుడు ఉండాలి. అప్పుడే అభిరుచి, సృజనాత్మకతలను మేళవించగలం, వినియోగదారుడిని ఆకట్టుకోగలమని నమ్ముతాన్నేను. అందుకే నింగిలో మారే రంగులే నేను డిజైన్ చేసే వాహనాల వర్ణాలవుతాయి. శిల్పి సృజనాత్మకత, చిరుత వేగం, చురుకైన దాని కళ్లు. వంటివన్నీ నా డిజైన్లలో ప్రతిఫలిస్తాయి. హెడ్‌లైట్లు, హ్యాండిల్స్, వెనుక టెయిల్ సహా అన్నింటికీ చిరుతను స్ఫూర్తిగా తీసుకుంటా. అవే నాకు ప్రత్యేకతను తెచ్చిపెట్టాయి. 2019 నుంచి రెండేళ్లపాటు మహీంద్రాలో చీఫ్ డిజైనర్‌గా సేవలం దించి, దేశంలోనే తొలి మహిళా డిజైన్ చీఫ్‌నయ్యా, 2021 బయటికొచ్చి సొంతంగా 'కక్స్ స్టూడియో' ప్రారంభించా. ఆటోమొబైల్ పరిశ్రమలో నూతన శకాన్ని ఆవిష్కరించాలన్నది నా లక్ష్యం. అందుకే మైక్రో మొబిలిటీ విధానంలో 'టీడబ్ల్యూఒ 2' వాహనాలను డిజైన్ చేశా. ఆటోమొబైల్ పరిశ్రమలోని వృథానే వీటికి ఆధారం. ప్రస్తుతం వీటిని అభివృద్ధి చేసే పనిలోఉన్నా. ఓలా ఎలక్ట్రిక్‌లో హెడ్ ఆఫ్ డిజైనర్‌గానూ చేస్తున్నా. నేను డిజైన్ చేస్తున్న ఎలక్ట్రిక్ కారు, బైకు త్వరలో మార్కెట్‌లోకి విడుదలవనున్నాయి. తాము తక్కువన్న భావనతో అమ్మాయిలు కొత్త ప్రయత్నానికి జంకుతారు. ఇంట్లో చూపే భేదభావమూ దానికి కారణమే! వాటిని పక్కనపెట్టి మీ ప్రత్యేకతను గుర్తించండి. ఆ దారిలో సవాళ్లెన్ని ఎదురైనా ధైర్యంగా సాగండి. ఏ అడ్డంకులూ మిమ్మల్ని ఆపలేవు.

**ఆ దారులే.. తెలిపాయి..** మొదటిసారి వాహనాన్ని డిజైన్ చేసే అవకాశం వచ్చినప్పుడు అద్భుతంగా చేసి, నిరూపించుకోవాలనుకున్నా. ఎన్నో ఆలోచనలు చేశా. మహీంద్రా సంస్థ కూడా యువత ఏం కోరుకుంటోందన్న దానిపై సర్వే నిర్వహించింది. అది తెలిసి, నేనూ భాగస్వామిని అవుతానన్నా. అందులో భాగంగానే పర్వత ప్రాంతాలకు ఎలాంటి వాహనాలు అనువైనవో ప్రయోగాత్మకంగా తెలుసుకోవాలనిపించింది. అక్కడి రోడ్డు మార్గాన్ని పరిశీలించడానికి మనాలి నుంచి శ్రీనగర్‌కు దాదాపు 15 గంటలు బజాజ్ అవెంజర్ బైకుపై ప్రయాణించా. ఆ అనుభవం అలాంటి ప్రాంతాల్లో ఏవిధమైన కారు అనువైనదో తెలుసుకునేలా చేసింది. అలా మొదలైన నా మొదటి ప్రాజెక్టుకు నాలుగేళ్లు పట్టింది. వందల డిజైన్లు, 20 మంది బృందంతో రాత్రనకా పగలనకా కష్టపడి 2011లో ఎక్స్‌యూవీ 500 డిజైన్ చేశా. మార్కెట్‌లో అదో హిట్ డిజైన్‌గా నిలిచింది. ఆ తర్వాత చేసిన మహీంద్ర బొలెరో నియో, ఎక్స్‌యూవీ 300, ఎక్స్‌యూవీ 700లకు మార్కెట్‌లో మంచి డిమాండ్ వచ్చింది 'థార్' విజయంతో గుర్తింపూ తెచ్చుకున్నా. ❑

# ముఖానికి కొత్త కాంతి !

**ఐస్‌క్యూబ్స్ ముఖాన్ని మెరిపిస్తాయి. ఆ క్యూబ్‌కి కొన్ని పోషకాలను జోడిస్తే.. చర్మ ఆరోగ్యమూ మెరుగుపడుతుంది..**

చిక్కని కాఫీ డికాక్షన్‌ను ఐస్‌క్యూబ్స్ ట్రేలో నింపి ఫ్రీజర్‌లో ఉంచి ప్రతిరోజు ఉదయం ఈ క్యూబ్‌తో ముఖాన్ని రుద్దాలి. ఆ తర్వాత మంచినీటితో కడిగితే రోజంతా ముఖం తాజాగా, కాంతిమంతంగా కనిపిస్తుంది. అలాగే గుప్పెడు కీరదోస ముక్కలను మిక్సీలో వేసి గుజ్జుగా చేసుకోవాలి. దీనికి రెండు చెంచాల నిమ్మరసాన్ని కలిపి క్యూబ్స్‌లో నింపి ఫ్రీజర్‌లో ఉంచితే చాలు. ఉదయాన్నే దీంతో ముఖాన్ని రుద్దితే మచ్చలు దూరమవుతాయి. ముఖచర్మం పొడిపారకుండానూ ఉంటుంది.



**తులసిలో..** గుప్పెడు తులసి ఆకులను మెత్తని ముద్దగా చేసి, అందులో రెండు చెంచాల కలబంద గుజ్జు కలిపి ఐస్‌క్యూబ్స్ ట్రేలో నింపి ఫ్రీజర్‌లో ఉంచాలి. దీంతో రాత్రి నిద్రపోయే ముందు ముఖాన్ని రుద్దితే మచ్చలు దూరమవుతాయి. ఎండ వల్ల కమిలిన భాగమంతా శరీరఛాయలో కలిసి పోతుంది. ఇందులోని యాంటీబయాటిక్ గుణాలు మొటిమలు రాకుండా కాపాడతాయి. ❑

## చెలి చిట్కా

దుస్తులపై కుంకుమ మరకలు పడితే.. ఆ ప్రాంతాన్ని ముందుగా చల్లని నీటితో తడపండి. తర్వాత మొక్కజొన్న పిండితో రుద్ది కాసేపయ్యాక ఉతికేయండి. ❑

# బ్రెడ్ పిజ్జా

**కావల సినవి :** బ్రెడ్ స్లైసులు - ఆరేడు, ఉప్పు కలపని వెన్న - రెండు చెంచాలు, ఉల్లిపాయ, టొమాటో, క్యాప్సికం- ఒక్కోటి చొప్పున, చీజ్ తురుము- అరకప్పు, టిమాటో కెచప్ లేదా పిజా సాస్- పావుకప్పు, ఉప్పు, మిరియాలపొడి- తగినంత.



**తయారీ విధానం :** ముందుగా ఉల్లిపాయ, టొమాటో, క్యాప్సికంలను సన్నగా తరిగి పెట్టుకోవాలి. ఒక బ్రెడ్‌స్లైసు తీసుకుని కొద్దిగా వెన్నరాసి దానిపై టొమాటో కెచప్ లేదా పిజా సాస్‌ని టాపింగ్‌లా రాయాలి. పైన తరిగి పెట్టుకున్న కూరగాయ ముక్కలు పరిచి, కొద్దిగా ఉప్పు, మిరియాలపొడి చల్లాలి. దానిపైన తగినంత చీజ్‌ని పరవాలి. ఇలా మిగిలిన స్లైసులను కూడా చేసుకోఆలి. వీటన్నింటినీ ఓవెన్‌లో ఉంచి మూడు నాలుగు నిమిషాలు బేక్ చేస్తే సరిపోతుంది. పైన కావాలనుకంఉటే మరికాస్త మిరియాలపొడి చట్టుకోవచ్చు. ఈ పిజాలు వేడివేడిగా తింటేనే ❑

# తడిసినా పాడవదు !



ఆరోగ్యంపై శ్రద్ధ, ఫ్యాషన్.. ఏదైతేనేం..స్మార్ట్ వాచ్‌లను ఎంచుకుంటున్న అమ్మాయిలే ఎక్కువ. అసలే వర్షాకాలం! ఏ క్షణంలో చినుకులు పలకరిస్తాయో తెలియదు. వర్షంలో పొరపాటున తీసి, బ్యాగులో పడేయడం మర్చిపోయామో పాడైనట్లే, అంతంత ధరలు పెట్టి కొన్న వస్తువు పాడైతే ఎవరికైనా బాధే కదా! అందుకే వచ్చాయీ వాచ్ ప్రొటెక్టివ్ కవర్లు టెంపర్డ్ గ్లాస్ ఉన్న ఈ చిన్న పెట్టెలాంటి పరికరాన్ని వాచ్‌కి అవరిస్తే చాలు. నీటి నుంచి గడియారానికి రక్షణ కవచంలా మారుతుంది. పొరపాటున తడిసినా ప్రమాదం ఉండదు. భిన్న రంగుల్లోనూ దొరుకుతున్నాయి. కావాలనిపిస్తే ఆన్‌లైన్ వేదికల్లో వెతికేయండి. ❑

# ఇంట్లోనే వ్యాయామం ..

**స్పాట్ జాగింగ్ ..** జాగింగ్ తెలుసు కదా! దాన్ని ఒకే ప్రదేశంలో నిల్చొని చేయడమన్న మాట. కాళ్లతోపాటు చేతులనీ కదపాలి. దీన్ని అరగంట చేస్తే 215 కేలరీలు కరుగుతాయట.

**యోగా..** దీంతో శరీరంతోపాటు మానసిక ఆరోగ్యం అదనం. శరీరమూ ఫ్లెక్సిబుల్‌గా తయారవుతుంది. పైగా ఇంట్లోనే చేయొచ్చు. ప్రాణాయామం, సూర్య నమస్కారాలను ప్రయత్నించండి. ఆరోగ్యం, రోజంతా ఉల్లాసం.

**స్ట్రెంత్ ట్రైనింగ్..** రెండు లీటర్ వాటర్ బాటిళ్లను నీటితో నింపేయండి. రెండు చేతుల్లో వాటినిపైకి ఎత్తి ఉంచండి. కుర్చీలో కూర్చున్నట్లుగా ఉండి రెండు చేతులతో రెండు బాటిళ్లను కాళ్లపై పెట్టకుండా 30 సెకన్ల పాటు ఉండండి. ఇవీ ఎముకల్నీ దృఢపరిచేవే! రోజు మొత్తంలో ఎప్పుడు వీలు కుదిరినా చేస్తుంటే 200 కేలరీల వరకూ ఖర్చు అవుతాయట.



**ప్లాంక్ :** బోర్లా పడుకోవాలి. మోచేతులు, అరి కాళ్లను ఆధారంగా చేసుకొని శరీరం మొత్తాన్నీ పైకి లేపి ఉంచాలి. 30 సెకన్లు అలా ఉండటానికి ప్రయత్నించాలి. ఓ పది సెట్లు చేయాలి! రోజులు గడిచేకొద్దీ సమయాన్ని క్రమంగా పెంచుకుంటూ వెళితే సరి. 100 కేలరీలు కరుగుతాయి. అదనంగా పొట్ట వద్ద కొవ్వు కరుగుతుంది. వెన్నెముక గట్టి పడుతుంది.



**తాడాట :** ఎముకలకే కాదు.. గుండె ఆరోగ్యానికీ ఇది మేలంటారు నిపుణులు. పిరుదులు, నడము దగ్గర పేరుకున్న కొవ్వునీ కరిగించేస్తుంది. 30 నిమిషాలు చేస్తే 280 కేలరీలు దూరం చేసుకోవచ్చు. ❑

# ఆంజనేయుడికి సిందూరం

ఆంజనేయుడికి చేసే అర్చనలో భాగంగా స్వామి విగ్రహ దేహానికి సిందూరం పూసే ఆచారం బాగా ప్రచారంలో ఉంది. సిందూరం ఆంజనేయుడికి ఎందుకు ప్రీతిపాత్రమనే విషయాన్ని రామాయణగాథ మనకు తెలియజేస్తుంది. రామరావణ సంగ్రామం జరుగుతున్నప్పుడు ఓ సందర్భంలో.. శ్రీరాముడు ఆంజనేయుడి భుజాలపై ఎక్కి యుద్ధం చేశాడు. ఆనాటి యుద్ధంలో రావణుడు సంధించిన బాణాలు ఆంజనేయుడికీ తగిలాయి. హనుమ ఒళ్లంతా రక్తసిక్తమైంది. అయినా ఏ మాత్రం చలించకుండా ధృడదీక్షతో నిలబడ్డాడు హనుమ. ఆ సమయంలో ఆంజనేయుడి దేహం 'పూచిన మోదుగచెట్టు వలె ఉంద'ని వాల్మీకి మహర్షి వర్ణించారు. తన స్వామికోసం రక్త మోడటం హనుమకు ఎంతో ఆనందాన్ని, సంతృప్తినీ కలిగించింది. అర్చనలో భాగంగా భక్తులు తనకు సిందూరం పూస్తే ఆనాటి సంఘటన తలపులోకి వచ్చి పవనసుతుడు ఎంతగానో ప్రసన్నుడు అవుతాడట. అందుకే ఆంజనేయునికి 'సిందూరం'పూసే 'ఆచారం' లోకంలో ప్రచారమైంది. అంతేకాదు, ఎర్రని రంగు పరాక్రమానికీ, పవిత్రతకూ, త్యాగానికి సంకేతం. ఈ గుణాల సమ్మేళనమే హనుమంతుడు. కనుక అర్చన చేసే సమయంలో సిందూరం పూసే విధానం వాడుకలోకి వచ్చింది. ❑





ఆధ్యాత్మికం

# వర్షాకాలంలో పిల్లల జాగ్రత్తలు

**చిరు జల్లులతో పాటు బోలెడు వ్యాధులను కూడా తనతో తీసుకొస్తుంది వర్షాకాలం. వాతావరణంల తేమ శాతం పెరగడం వల్ల బ్యాక్టీరియా, వైరస్‌లు ముప్పేట దాడి చేస్తాయి. మన సంగతి పక్కన పెడితే రోగనిరోధక శక్తి తక్కువగ ఉన్న పిల్లలపై వీటి ప్రభావం ఎక్కువగానే ఉంటుంది. వీటికి తోడు దోమలు, కలుషిత నీరు-ఆహారం పిల్లల ఆరోగ్యాన్ని మరింత ప్రమాదంలోకి నెడతాయి. మరోవైపు కరోనా కాచుక్కూర్చున్న ప్రస్తుత తరుణంలో పిల్లల ఆరోగ్యంపై తల్లిదండ్రులు మరింత శ్రద్ధ వహించాలంటున్నారు వైద్యులు.**

**పిల్లలను ఇలా కాపాడుకుందాం !**

వర్షాకాలంలో పిల్లల్లో తలెత్తే ఇలాంటి అనారోగ్యాల నుంచి వారిని కాపాడుకోవాలంటే తల్లులు కొన్ని ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని చెబుతున్నారు నిపుణులు.

- పిల్లల్లో రోగనిరోధక శక్తి పెరిగేలా పండ్లు, పాలు, గుడ్లు, నట్స్ ఎక్కువగా తినిపించాలి.
- కూరగాయలు, పండ్లను ఉప్పు నీటితో శుభ్రం చేసిన తర్వాతే పిల్లలకు అందించాలి.
- మసాలాలు, ప్రాసెస్డ్, ఫాస్ట్ ఫుడ్స్‌కు పిల్లలను దూరంగా ఉంచాలి. వీలైనంత వరకు ఇంట్లో తయారుచేసిన ఆహారనికే ప్రాధాన్యమివ్వాలి.
- భోజనానికి ముందు, వాష్‌రూంకు వెళ్లొచ్చిన తర్వాత పిల్లలు తమ చేతులు శుభ్రంగా కడుక్కునేలా జాగ్రత్త వహించాలి.
- ఫంగల్ ఇన్ఫెక్షన్లకు దూరంగా ఉండేందుకు వీలుగా పిల్లలు తడి దుస్తులు, చెప్పులు, సాక్స్‌లు ధరించకుండా చూడాలి.
- దోమ కాటు నుంచి రక్షణ పొందేందుకు వీలుగా ఫుల్ స్లీవ్స్ ఉన్న దుస్తులనే పిల్లలకు తొడగాలి.
- కూలర్లు, పూలకుండీలు, ఇంటి చుట్టుపక్కలు పరిసరాల్లో నీరు నిల్వ లేకుండా చూసుకోవాలి.
- ఇంట్లోని చెత్తను ఏ రోజుకారోజు బయట పడేయాలి.
- తులసి, లావెండర్.. వంటి మొక్కలను ఇంటి ఆవరణలో పెంచుకుంటే దోమల బెడద నుంచి తప్పించుకోవచ్చు.
- ఆహార పదార్థాలు, తాగేనీటిపై దోమలు వాలకుండా మూతలు పెట్టాలి.
- వర్షాకాలంలో సీజనల్ అలర్జీలు సాధారణమే అయినప్పటికీ నిర్లక్ష్యం చేయకూడదు. ఇవి క్రమంగా డెంట్యూ, న్యుమోనియా వంటి వ్యాధులకు దారి తీసే ప్రమాదం ఉంది. కాబట్టి వెంటనే వైద్యులను సంప్రదించడం మేలు.
- కరోనా నుంచి రక్షణ పొందేందుకు మాస్క్ ధరించడం, భౌతిక దూరం పాటించడం వంటి జాగ్రత్తలను పిల్లలు పాటించేలా చేయాలి. ❑



**తాజా పండ్లను తీసుకొచ్చి భోజనాల బల్లపై ఉంచుతాం. అవేమో రెండు రోజులకే అడుగునవి మెత్తబడుతుంటాయి. దుంపలు, ఉల్లి వంటివి ఒకే ట్రేలో సరిత్తే కుళ్లి పోతుంటాయి. ఇలా కాకూడదంటే గతంలోనే ఉట్టి విధానం సరైనదంటున్నారు ఇంటీరియల్ నిపుణులు.**

# గాలి తగిలేలా..

అరటిపండ్లను ఫ్రిజ్‌లో ఉంచడానికి వీలుండదు. అలాగని వేరే పండ్లతో కలిపి ఉంచితే త్వరగా పాడవుతాయి. వీటి కోసంప్రత్యేకంగా హ్యాంగింగ్ రోప్స్ మార్కెట్‌లో లభ్యమవుతున్నాయి. అలమరలకు పక్కగా గోడలకు ఏర్పాటు చేయడానికి హుక్కులు కూడా జతగా వస్తున్నాయి. అలా తగిలించిన రోప్స్‌కు అరటిపండ్ల హస్తాన్ని వేలాడదీస్తే చాలు. త్వరగా పాడవకుండా ఎక్కువ



రోజులుండే అవకాశం ఉంటుంది. అలాగే యాపిల్, నారింజ వంటివాఇని ఫ్రిజ్‌లో ఉంచినప్పుడు ఎక్కువ చల్లదనానికి కొన్నిసార్లు మెత్తబడుతుంటాయి. కొన్నిసార్లు ఫ్రిజ్‌లో ఉంచి మర్చిపోతుంటాం. అటువంటప్పుడు పండ్లన్నీ వృథా అవుతాయి. అలాకాకుండా కంటికి ఎదురుగా కనిపిస్తే తాజాగా ఉన్నాయా లేదా ఎప్పటికప్పుడు చెక్ చేసుకోవచ్చు. వీటికోసం ప్రస్తుతం మార్కెట్లో ఊయల్లా అనిపించేలా ఊలుతో చేసిన క్రోషెట్స్ వస్తున్నాయి. వీటికి రెండు వైపులా ఉన్న రింగులను గోడకున్న మేకులకు తగిలిస్తే చాలు పండ్లను సర్దడానికి వీలుగా ఉంటుంది. ఇందులో ప్రతి పండుకు గాలి తగులుతూ ఉంటుంది. దీంతో ఎక్కువరోజులు తాజాగా ఉంటాయి.

**కూరగాయలను..** ఉల్లిపాయలు, టొమాటో.. బంగాళ దుంప, కంద వంటివాటిని ట్రేలో ఒకదానిపై మరొకదాన్ని ఉంచినా త్వరగా మెత్తబడతాయి. చినుకులు పడుతున్న ఈ సమయంలో ఉల్లిపాయలు త్వరగా పాడయ్యే ప్రమాదమూ లేక పోలేదు. ఇటువంటివాటిని గాలి తగిలేలా భద్రపరచే క్రోషెట్స్ వస్తున్నాయి. బాస్కెట్, లేదా సీసా ఆకారంలో వస్తున్న వీటిలో విడివిడిగా దుంపలను సర్ది వంటింట్లో వేలాడదీస్లే చాలు. ఎక్కువ రోజులు పాడవకుండా ఉంటాయి. అంతేకాదు, ఈ క్రోషెట్‌ఖ్లు ఎకో ఫ్రెండ్లీగా అనిపిస్తూ వంటింటి అలంకరణలోనూ భాగమవుతాయి. ❑

# నిద్రతో ఒత్తిడి దూరం

**మానసిక ఒత్తిడిని జయించి.. ఉత్సాహంగా ఉండాలంటూ రోజూ చక్కగా నిద్రపోవాలని వైద్య నిపుణులు సలహా ఇస్తున్నారు.**

- రాత్రిపూట ఆలస్యంగా పడుకుని ఉదయాన పొద్దెక్కాక ఆలస్యంగా లేచేవారికన్నా.. రాత్రి త్వరగా పడుకుని తెల్లవారగానే లేచేవారు ఉత్సాహంగా పనులన్నీ పూర్తిచేసుకుంటారు.
- సరైన నిద్ర మనసును శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచుతుంది. అందువల్ల ఒత్తిడి దరిచేరదని వైద్యులు సూచిస్తున్నారు.
- ప్రతీరోజూ ఒకే సమయానికి నిద్రపోవడం, ఒకేసమయానికి నిద్రలేవడం అలవాటుచేసుకోవాలి. ఖచ్చితంగా 8 గంటలు నిద్రపోవాలి. దీంతో మానసిక,శారీరక సమస్యలు దరిచేంవంటున్నరు పరిశోధకులు. ❑



# అల్కరాజ్‌పై జకోవిచ్ విక్టరీ

## చొక్కా చించుకుని మరీ జకో సంబరాలు

**సిన్సినాటి:** టెన్నిస్ దిగ్గజం వరల్డ్ నంబర్2గా ఉన్న టెన్నిస్ ప్లేయర్ సెర్బియా వీరుడు నొవాక్ జకోవిచ్ సంహాగర్జనచేసాడు. చొక్కా చింపేసుకుని మరీ విజయం సంబరాలుచేసుకున్నాడు. సిన్సినటి ఓపెన్ ఫైనల్‌లో వరల్డ్‌నంబర్‌వన్ కార్లోస్ అల్కరాజ్‌ను ఓడించిన అనంతరం జకో ఈ తరహా వేడుకలు చేసుకున్నాడు. 35 రోజులకిందట వింబుల్డన్ 2023 ఫైనల్‌లో అల్కరాజ్‌చేతిలో ఎదురైన పరాభవాన్ని గుర్తుచేసుకుంటూ విజయానందంతో ఊగిపోయాడు. 3గంటల 49 నిమిషాలు సాగిన ఫైనల్‌లో జకోవిచ్ 5-7, 7-6, 78-6 తేడాతో అల్కరాజ్‌ను ఓడించి తన ఏటిపి మాస్టర్స్ 1000 టైటిల్స్ సంఖ్యను 39కి పెంచుకున్నాడు. ఈమ్యాచ్ ఐటిపి టూర్‌చరిత్రలో అత్యంత సుదీర్ఘమైన మ్యాచ్‌గా రికార్డయింది. రోజర్ ఫెదరర్ మార్డీ ఫిష్ మధ్య 2010లో జరిగిన మ్యాచ్ 2.49 నిమిషాలుజరిగింది. మ్యాచ్‌కు ముందువరకూ ఎటిపి టూర్‌చరిత్రలో అత్యంత సుదీర్ఘమైన మ్యాచ్‌గా ఉంది. జకోవిచ్, అల్కరాజ్ కొదమ సింహాల్లా పోరాడి అభిమానులకు అసలుసిసలు టెన్నిస్ మజాను అందించారు. జకో ఛాంపియన్‌షిప్ పాయింట్‌వరకూ వచ్చి వెనకబడిపోయాడు. అయితే ఎట్టకేలకు విజయం జకోనే వరించింది. ఓటమి అనంతరం వరల్డ్‌నంబర్ ప్లేయర్ అల్కరాజ్ కన్నీటిపర్యంతం అయ్యాడు. అదేసమయంలో జకోవిచ్ విజయగర్వంతో ఊగిపోయాడు.

# డిడిసిఎకు కెకెఆర్ కెప్టెన్‌నితీష్‌రాణా గుడ్‌బై

## యుపి క్రికెట్ అసోసియేషన్‌తో జతకట్టిన యువ బ్యాటర్



**కోల్‌కత్తా:** టీమిండియా క్రికెటర్ ఐపిఎల్ 2023లో కెకెఆర్‌ఫ్రాంచైజీ కెప్టెన్, 29 ఏళ్ల నితీష్‌రాణా సంచలన నిర్ణయం ప్రకటించాడు. తన సొంత రాష్ట్ర క్రికెట్ అసోసియేషన్ ఢిల్లీఅండ్ డిస్ట్రిక్ట్ అసోసియేషన్‌తో పదేళ్ల అనుబంధాన్ని తెంచేసుకున్నాడు. తదుపరి దేశవాళీ సీజన్‌నుంచి యుపి క్రికెట్ అసోసియేషన్‌తో జతకట్టాలని నిర్ణయించుకున్నాడు. ఆతడికి డిడిసిఎ నుంచి నిరభ్యంతర ధృవీకరణ కూడా లభించింది. రాణాకు ఢిల్లీ అసోసియేషన్‌తో అధికారికంగా అనుబంధం తెగిపోయినట్లయింది. త్వరలోప్రారంభం అయ్యే యుపిటి20 లీగ్‌తో రాణా యుపి క్రికెట్‌అసోసియేషన్‌తో జతకడుతున్నాడు. ఈ లీగ్ ప్రారంభసీజన్‌లో రాణా నోయిడబా సూపర్‌కింగ్స్‌కు ప్రాతినిధ్యం వహిస్తాడు. టీమిండియా తరపున ఒక వన్డే, రెండు టి20లు ఆడిన రాణా 2011లో ఢిల్లీ తరపున అరంగేట్రంచేసి 40కిపైగా ఫస్ట్‌క్లాస్‌మ్యాచ్‌లు, 50కిపైగా లిస్ట్ ఏ మ్యాచ్‌లు, 100కిపైగా టి20లు ఆడాడు. రాణా తన దేశవాళీ కెరీర్‌లో మొత్తం తొమ్మిదిసెంచరీలు, 46 అర్ధసెంచరీలుసాధించాడు. ఢిల్లీ అసోసియేషన్‌తో తనకు సహకరించిన ప్లేయర్లు,సిబ్బంది అందరికీ ధన్యవాదాలు తెలిపారు.

# కుర్రాళ్లకోసం సన్‌రైజర్స్ టాలెంట్ హంట్!




**చెన్నై:** ఐపిఎల్ 2024 సీజన్‌కోసం సన్‌రైజర్స్ హైదరాబాద్ రెడీ అవుతోంది. టీమ్‌నుప్రక్షాళన చేస్తున్న ఆరెంజ్ ఆర్మీ డిసెంబరులోజరిగే ఐపిఎల్ 2024 మినీ వేలం కోసం ప్రణాళికలు సిద్ధంచేస్తోంది. కొత్త హెడ్‌కోచ్,న్యూజిలాండ్ డేనియల్ వెటోరి పర్యవేక్షణలో మినీ వేలానికి సిద్ధం అవుతోంది. జట్టుకుభారం అయిన ఆటగాళ్లను వదిలేస్తున్న ఆరెంజ్ ఆర్మీ రిలీజ్‌చేసే వారి జాబితాను ఇప్పటికే రెడీచేసింది. హ్యారీబ్రూక్‌తోపాటు మయాంక్ అగర్వాల్‌ను వదులుకునేందుకు హైదరాబాద్ టీమ్ సిద్ధం అవుతోంది. ఇద్దరినీ వదులుకుంటే ఆరెంజ్ ఆర్మీకి 21.5 కోట్ల డబ్బు ఆదా అవుతోంది. టీమిండియా యువ స్టార్లపై ఆతను కన్నేసినట్లు జట్టు ప్రతినిధులు చెపుతున్నారు. హైదరాబాద్ స్టార్ తిలక్‌వర్మతోపాటు శుభ్‌మన్‌గిల్, పృథ్వీషాలను కొనుగోలుచేసేందుకు వెటోరి వ్యూహం అమలుచేస్తున్నాడు. ముగ్గురిలో ఒకరిని తీసుకున్నా జట్టుకు ఎంతో ఉపయోగమని చెపుతున్నాడు. శుభ్‌మన్‌గిల్,పృథ్వీషాలు తమ ఫ్రాంచైజీలు వీడతారని ప్రచారం వస్తోంది. వీరికి భారీ ఆఫర్‌ఇచ్చి జట్టులోకి తెచ్చుకోవాలని చూస్తున్నారు. శుబ్‌మన్‌గిల్‌కెప్టెన్సీ ఆఫర్‌కోసంచూస్తున్నాడు. దీనితో అలర్ట్ అయని సన్‌రైజర్స్ ఆతడిని రప్పించేందుకు ప్రయత్నాలుచేస్తోంది. అయితే సన్‌రైజర్స్‌కు పంజాబ్‌కింగ్స్‌నుంచి పోటీ వస్తోంది. గిల్ పంజాబ్ వ్యక్తికావడంతో లోకల్‌సెంటిమెంట్‌తో ఆతడిని జట్టులోకి తీసుకునే ప్రయత్నం జరుగుతోంది. ట్రేడింగ్ విండోద్వారా ఈ ఇద్దరి ఆటగాళ్లకోసం సన్‌రైజర్స్ ప్రయత్నాలు ముమ్మరంచేసింది. తిలక్‌వర్మ స్టార్‌క్రికెటర్‌గా రాణించడంతోముంబయి ఇండియన్స్ వదులుకోదు. వెటోరీ సత్తాకలిగిన కుర్రాళ్లకోసం టాలెంట్‌హంట్ చేస్తున్నాడు.

# ఐర్లాండ్ సిరీస్‌లో త్రీ ఇండియన్స్ వేస్ట్!

## ఆటతీరుపై నెటిజన్ల ఫైర్



**డబ్లిన్:** ఐర్లాండ్‌తోజరిగిన టి20 సిరీస్‌లో భారత్‌జట్టు అద్భుతంగా ఆడింది. ఇంకోమ్యాచ్ మిగిలి ఉండగానే సిరీస్‌ను తన ఖాతాలో వేసుకుంది. అయితే రెండో మ్యాచ్‌లో కొందరుటీమిండియా ప్లేయర్లు దారుణంగా విఫలం అయ్యారు. వాషింగ్టన్‌సుందర్ ఏమాత్రం రాణించలేకపోయాడు. స్పిన్‌బౌలింగ్ ఆల్‌రౌండర్‌గా వచ్చిన ఆతడు ఈ సిరీస్‌లో కీలకం అనుకుంటే నిరాశపరిచాడు. ఇక శివమ్‌దూబె పరిస్థితి కూడా అంతే. రెండో టి20లో దూబేకు టీమిండియా కొంత అన్యాయంచేసింది. స్పిన్ సమర్థంగా ఎదుర్కొనే దూబేను చివరివరకూ బ్యాటింగ్‌కు దింపలేదు. చివరిలోపేసర్లు వచ్చాక ఆతడు బరిలోకి దిగాడు. అప్పటికీ బ్యాట్‌తోరాణించాడు. కొంతముందు వస్తే క్రీజులో చెలరేగేవాడే. బౌలింగ్‌లో దూబే ప్రదర్శన ఏమాత్రం ఆశాజనకంగాలేదు. రెండు సిక్సర్లుఇచ్చిన తర్వాత తడబడ్డాడు. రెండు విభాగాల్లో మరింతగా రాణించాల్సి ఉంది. విండీస్‌టూర్‌లో అరంగేట్రంచేసిన తిలక్‌వర్మ ఐర్లాండ్‌లో మాత్రం చతికిల బడ్డాడు. తొలిమ్యాచ్‌లో గోల్డెన్‌డక్‌గా పెవిలియన్‌చేరిన ఆతడు రెండో మ్యాచ్‌లో కూడా పెద్దగా రాణించలేదు. ఒకే ఒక్కపరుగుచేసి ఔట్ అయ్యాడు. రెండుమ్యాచ్‌ల్లోనూ షార్ట్‌బాల్‌కే ఔట్ అయ్యాడు. ఆతడి ఆటతీరుచూసిన ఫ్యాన్స్ ఆతడికి జట్టులో చోటు దండగ అని పోస్టులుపెట్టారు. షార్ట్ బాల్స్ ఫేస్‌చేయడంలో తిలక్ కొంతకాలంగా తడబడుతున్నాడు. ఆసియా కప్‌కు ఎంపికైన ఆనందంలో అయినామూడో మ్యాచ్‌లో తిలక్‌సత్తా చాటతాడేమో చూడాలి.



# ఆసియాకప్‌కు టీమిండియా రెడీ!

## జట్టును ప్రకటించిన బిసిసిఐ సెలక్షన్ కమిటీ

**న్యూఢిల్లీ:** క్రికెట్‌ఫ్యాన్స్ ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న సమయం రానేవచ్చింది. ఈమెగా ఈవెంట్‌కు 17 మంది సభ్యులతోకూడిన జట్టును అజిత్ అగార్కర్‌నేతృత్వంలోని సెలక్షన్ కమిటీప్రకటించింది. గాయం కారణంగా జట్టుకు దూరంగా ఉంటున్న స్టార్ ఆటగాళ్లు కెఎల్‌రాహుల్, అయ్యర్‌లకు ఆసియాకప్‌కోసం ఎంపికచేసిన జట్టులో చోటుకల్పించారు. అంతేకాకుండా ఇటీవలే అంతర్జాతీయ క్రికెట్‌లోకి ప్రవేశించిన తిలక్‌వర్మను కూడా తీసుకున్నారు. గాయం నుంచి కోలుకుని ఐర్లాండ్ సిరీస్‌లో ఉన్న ప్రసిద్‌కృష్ణకు కూడా జట్టులో స్థానం దక్కింది. వికెట్‌కీపర్ బ్యాటర్ సంజూశాంసన్‌కు మాత్రం జట్టులో స్థానం లభించలేదు. ఆతడిని స్టాండ్‌బై ప్లేయర్‌గాఎంపికచేసారు. సోమవారం ఢిల్లీలోజరిగిన సెలక్షన్‌కమిటీ సమావేశంలో ఆసియాకప్ పాల్గొనే జట్టును ఖరారుచేసారు. ఈ ఏడాది ఆసియాకప్ శ్రీలంక, పాకిస్తాన్ వేదికలుగా ఆసియాకప్ జరగనున్న విషయం తెలిసిందే. ఆగస్టు 30 పాకిస్థాన్‌నేపాల్‌మధ్య మ్యాచ్‌తో టోర్నీ షురూ అవుతుంది. టీమిండియా తన తొలిమ్యాచ్ శ్రీలంక వేదికగా సెప్టెంబరు రెండున పాక్‌తో తలపడుతుంది. ఇక టీమ్‌పరంగా కెప్టెన్ రోహిత్‌శర్మ, శుభ్‌మన్‌గిల్, విరాట్‌కోహ్లీ, శ్రేయస్ అయ్యర్,సూర్యకుమార్‌యాదవ్, తిలక్‌వర్మ, కెఎల్‌రాహుల్, ఇషాన్‌కిషన్, హార్ధిక్‌పాండ్యా, రవీంద్రజడేజా, శార్దూల్‌ఠాకూర్, అక్షర్‌పటేల్, కుల్‌దీప్‌యాదవ్, జస్‌ప్రీత్‌బుమ్రా, మహ్మద్‌షమీ, మహ్మద్‌సిరాజ్, ప్రసిద్‌కృష్ణ, స్టాండ్‌బై ప్లేయర్‌గా సంజూశాంసన్‌లను ఎంపికచేసినట్లు సెలక్షన్‌కమిటీ ప్రకటించింది.

# ఎమోజీలతో స్పిన్నర్ చాహల్ ఉద్వేగం!



**న్యూఢిల్లీ:** ఆసియాకప్ 2023లో చోటు దక్కకపోవడంపై టీమిండియా వెటరన్ స్పిన్నర్ యుజ్వేంద్ర చాహల్ భిన్నంగా స్పందించాడు. సోషల్‌మీడియా వేదికగా తన ఆవేదన వ్యక్తంచేసాడు. ఎమోజీలతోనే తనబాధను వ్యక్తంచేసిన చాహల్ సెలక్టర్లతోపాటు టీమిండియా కెప్టెన్ రోహిత్‌శర్మకు సవాల్ విసిరాడు. కారుమబ్బులను చీల్చుకుంటూ సూర్యుడు ఉదయిస్తాడని ఎమోజీలతో గుర్తుచేసాడు. తాను కూడా నేలకు కొట్టిన బంతిలా జట్టులోకి దూసుకొస్తానని సవాల్ విసిరాడు. ఆసియాకప్ 2023కోసం ఎ ంపికచేసిన జట్టును అజిత్ అగార్కర్ నేతృత్వంలోని భారత్‌సెలక్షన్‌కమిటీప్రకటించింది. తిలక్‌వరక్మతోపాటు గాయాలతో రికవరీ అయి రీఎంట్రీ ఇచ్చిన శ్రేయష్‌అయ్యాట్, కేఎల్‌రాహుల్‌కు ప్లేస్ ఇచ్చిన సెలక్టర్లు చాహల్‌ను మాత్రం పక్కనపెట్టారు. చాహల్‌పై వేటువేసి అక్షర్‌పటేల్‌నెంపికచేసారు.స్పెషలిస్టు స్పిన్నర్‌గా కుల్దీప్ యాదవ్‌కు చోటిచ్చారు. చీఫ్ సెలక్టర్ అగార్కర్‌మాట్లాడుతూ బ్యాటింగ్ సామర్థ్యం కలిగిన అక్షర్‌పటేల్‌ను ఎంపికచేసేందుకు మణికట్టు స్పిన్నర్‌ను పక్కనపెట్టామన్నాడు. పటేల్ బౌలింగ్‌తోపాటు బ్యాటింగ్‌లోకూడా సత్తాచూపించాడని అందుకే ఆతడిని ఎంపికచేసామని అగార్కర్ చెప్పాడు. రోహిత్‌శర్మ మాట్లాడుతూ చాహల్‌తోపాటు అశ్విన్, వాషింగ్టన్ సుందర్‌లకు టీమిండియా తలుపులు తెరిచే ఉన్నాయన్నాడు. చాహల్‌కోసం ఒక పేసర్‌ను పక్కనపెట్టలేని పరిస్థితి. ఆసియాకప్ 2023జట్టులో 17 మందికిమాత్రమే చోటుంది. అందుకే చాహల్‌ను తీసుకోలేకపోయామని చెప్పాడు. చాహల్ పోస్టును 2018లో రోహిత్‌కూడా ఇలాగే ట్వీట్‌చేసాడని ఫ్యాన్స్ రెండు పోస్టులతో మళ్లీ రీపోస్టులు పెట్టారు.

# చైనాలో 40 యేళ్ల వృద్ధి రివర్స్‌గేర్



**చైనా, ఆగస్టు 21:** ప్రపంచంలోనే రెండో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ ఉన్న చైనా ప్రస్తుతం సంక్షోభాన్ని ఎదుర్కొంటోందని అనేక నివేదికలు పేర్కొంటున్న విషయం విదితమే. అమెరికా మీడియా సంస్థ వాల్‌స్ట్రీట్ జనరల్ కూడా తాజాగా ఇదే విధమైన అంచనా వేసింది. ప్రస్తుతం చైనా ఆర్థిక వ్యవస్థ తీవ్ర కష్టాలను ఎదుర్కొంటోందని 40యేళ్లుగా కొనసాగిస్తోన్న వృద్ధి నమూనా విఫలమైపోయిందని పేర్కొంది. జనాభా, ఆర్థిక సమస్యలు, చైనాను 'పేలడానికి సిద్ధంగా ఉన్న టైమ్ బాంబు'లా మార్చేశాయని అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ ఇటీవల వ్యాఖ్యానించిన తరుణంలోనే ఈ కథనం వెలువడింది. చైనా ఆర్థిక వ్యవస్థ వృద్ధి మందగమనంలోకి ప్రవేశిస్తోందని ఆర్థికవేత్తలు భావిస్తున్నారని వాల్‌స్ట్రీట్ జనరల్ తన ప్రత్యేక కథనంలో పేర్కొంది. ప్రతికూల జనాభా సరళి, అమెరికాతోపాటు దాని మిత్ర దేశాలతో సంబంధాలు దెబ్బతినడం వంటి అంశాలు వాణిజ్యం, విదేశీ పెట్టుబడులను ప్రమాదంలో పడేస్తున్నాయని డబ్ల్యూఎస్‌జె అభిప్రాయపడింది. ఆర్థిక వ్యవస్థ బలహీనత ప్రభావం దీర్ఘకాలం ఉండొచ్చని, ప్రస్తుతం ఆ దేశ 'ఆర్థిక నమూనా' పేలిపోయిందని తెలిపింది. చైనా ఆర్థిక చరిత్రలోనే అత్యంత భారీ మార్పును చూస్తున్నామని ఆర్థిక సంక్షోభాల వ్యవహారా ల్లో నిపుణులైన కొలంబియా యూనివర్సిటీ ప్రొఫెసర్ అడమ్ టూజ్ పేర్కొన్నట్లు డబ్ల్యూఎస్‌జె పేర్కొంది. బ్యాంకు ఫర్ ఇంటర్నేషనల్ సెటిల్‌మెంట్స్ డేటా ప్రకారం, చైనా ప్రభుత్వం దాని ఆధీనంలోని సంస్థలు కలిపి తీసుకున్న రుణాలు ఆ దేశ జిడిపిలో 300 శాతానికి పెరిగాయని తెలిపింది. పవర్ కారిడార్‌ల విషయానికి వస్తే, గత దశాబ్ద వృద్ధి నమూనా దాని పరిమితులకు చేరుకుందని సీనియర్ అధికారులు గుర్తించినట్లు పేర్కొంది.

# రికార్డుస్థాయికి ఇపిఎఫ్ఒ ఖాతాలు

**న్యూఢిల్లీ, ఆగస్టు 21:** ఉద్యోగుల భవిష్యనిధి సంస్థ ఇపిఎఫ్ఒలో మొదటిసారి ఉద్యోగంలో చేరిన వారి సంఖ్య భారీగా పెరిగింది. జూన్ నెలలో అత్యధికంగా వీరి సంఖ్య ఉన్న సంస్థ



ప్రకటించింది. ఆగస్టు 2022 తర్వాత అత్యధికంగా మొదటిసారి ఉద్యోగంలో చేరిన వారి సంఖ్య జూన్ నెలలో 11 లక్షలు చేరినట్లు కార్మిక, ఉపాధి మంత్రిత్వ శాఖ తెలిపింది. ఈ సంఖ్య మే నెలలో 9.2 లక్షల మంది ఉద్యోగులు ఇపిఎఫ్‌లో చేరారు. ఇక్కడ విశేషం ఏమిటంటే, ఇపిఎఫ్ఒలో తొలిసారిగా 0.28 మిలియన్ల మంది మహిళా సభ్యులు చేరినట్లు డేటా వెల్లడించింది. వ్యవస్థీకృత వర్క్‌ఫోర్స్‌లో చేరిన కొత్త మహిళా సభ్యుల శాతం గత 11 నెలల్లో అత్యధికంగా ఉంది. ఇపిఎఫ్ఒ పేరోల్ డేటా ఆర్థిక వ్యవస్థలో అధికారిక రంగ ఉద్యోగ సృష్టికి అధిక ఫ్రీక్వెన్సీ కొలతగా పరిగణించబడుతుంది. 2022-23 ఆర్థిక సంవత్సరంలో మొదటి అర్థభాగంలో ఇపిఎఫ్ఒలో కొత్తగాప్రవేశించిన వారి సంఖ్య 10 లక్షల కంటే ఎక్కువగా ఉంది. కొత్తగా చేరిన సభ్యుల్లో 18-25 సంవత్సరాల వయస్సు గల వారు ఈ నెలలో జోడించబడిన మొత్తం కొత్త సభ్యుల్లో 57.87శాతం ఉన్నారు. వీరు దేశంలోని సంఘటిత రంగ వర్క్‌ఫోర్స్‌లో చేరిన మొదటిసారి ఉద్యోగార్థులుగా ఉన్నారని మంత్రిత్వ శాఖ తెలిపింది. ఇపిఎఫ్ఒ జూన్ 20123లో 17.8లక్షల మంది సభ్యులను నికరంగా జోడించింది. అలాగే డేటా ప్రకారం సుమారు 12.6 లక్షల మంది సభ్యులు నిష్క్రమించారు. వీరు ఇపిఎఫ్ఒ సరికొత్త రికార్డులు తమ ఉద్యోగాలను మార్చుకున్నారని ఇపిఎఫ్ఒ వెల్లడించింది. 3,491 సంస్థలు ఈ నెలలో తమ మొదటి ఎలక్ట్రానిక్ చలాన్ కమ్ రసీదుని పంపడం ద్వారా తమ ఉద్యోగులకు ఇపిఎఫ్ఒ సామాజిక భద్రతను పొడిగించాయని డేటా వెల్లడించింది.

# 22 యాప్‌లపై గూగుల్ వేటు

**వాషింగ్టన్, ఆగస్టు 21:** మాల్‌వేర్ దాడుల నుంచి యూజర్లకు భద్రత కల్పించేందుకు డెవలప్ పాలసీని పాటించని యాప్‌లను ప్లేస్టోర్ నుంచి గూగుల్ తొలగిస్తోంది. ఈ క్రమంలోనే మరో 22 యాప్‌లను ప్లేస్టోర్ నుంచి తొలగించింది. ఈ యాప్‌ల ద్వారా సైబర్ నేరగాళ్లు గూగుల్ ప్లేస్టోర్ నిబంధనలకు విరుద్ధంగా డేటా సేకరించడంతోపాటు, యూజర్ అనుమతి లేకుండా డివైజ్‌ను యాక్సెస్ చేసి ప్రకటనలు స్క్రోల్ చేయడం వంటివి చేస్తున్నారని మెకాఫే సైబర్ సెక్యూరిటీ సంస్థ తెలిపింది. దీనివల్ల యూజర్ ఫోన్ బ్యాటరీ ఛార్జింగ్ త్వరగా తగ్గిపోవడంతో పాటు, మొబైల్ డేటా కూడా ఖాళీ అవుతుందని వెల్లడించింది. గూగుల్ ప్లేస్టోర్ నుంచి తొలగించిన వాటిలో లైవ్ టివి, మ్యూజిక్ డౌన్‌లోడ్, డిజిటల్ గిఫ్టింగ్, కొరియన్ లైవ్ టివి, ఆన్‌లైన్ లైవ్ టివి, ఉచిత మ్యూజిక్ రింగ్‌టోన్, సోషల్ మీడియా స్ట్రీమింగ్ కేటగిరి యాప్‌లు ఉన్నట్లు తెలిపింది. ఇప్పటి వరకు ఈ యాప్‌లను సుమారు 2.5 మిలియన్ మంది డౌన్‌లోడ్ చేసుకున్నట్లు వెల్లడించింది. యూజర్లు వెంటనే తమ డివైజ్‌ల నుంచి వీటిని తొలగించాలని సూచించింది. ప్లేస్టోర్ నుంచి తొలగించిన యాప్‌ల వివరాలు కంపోజ్ మ్యూజిక్ విత్ ఇన్‌స్ట్రుమెంట్స్, ట్రాట్ మ్యూజిక్ బాక్స్, ఏటి ప్లేయర్, మ్యూజిక్ ప్లేయర్-ఆడియో ప్లేయర్, పబ్‌జీ మొబైల్, ఎమ్‌మ్యూజిక్, ఆన్‌ఎయిర్ ఎయిర్‌లైన్ మేనేజర్, లైవ్‌ప్లే, స్క్రీమ్‌కర్ లైవ్ స్ట్రీమింగ్, వాచ్ రియల్‌టైమ్ టివి డిఎంబి, కామ్ ఆన్‌ఎయిర్, ఆల్ ప్లేయర్, రింగ్‌టోన్ ఫ్రీ మ్యూజిక్, బారో, న్యూలైవ్, బారోటివి, బారో, మ్యూజిక్ డౌన్‌లోడర్, మ్యూజిక్ బడా, జిహో సాఫ్ట్ మొబైల్ రికవరీ యాప్, డిఎంబి యాప్‌లున్నాయి.

# లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై,ఆగస్టు 21:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు లాభాల్లో ముగిసాయి. గత రెండు ట్రేడింగ్ సెషన్లలో వరుస నష్టాలు చవిచూసిన సూచీలు, కొనుగోళ్ల మద్దతుతో సోమవారం రాణించాయి. అంతర్జాతీయ మార్కెట్ల సానుకూల సంకేతాల ప్రభావం మన మార్కెట్లపై పడింది. దేశీయంగా ఐటి సహా అన్ని రంగాల షేర్లూ రాణించాయి. దీంతో సెన్సెక్స్ 65వేల పాయింట్ల ఎగువన ముగియగా, నిఫ్టీ 19,400 స్థాయికి కాస్త దూరంలో ముగిసింది. చివరికి సెన్సెక్స్ 267.43 పాయింట్లు లాభపడి 65,216.09 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 83.45 పాయింట్లు లాభపడి 19,393.60 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.83.11గా ఉంది.




బజాజ్ ఫైనాన్స్, ఇండస్ ఇండ్ బ్యాంకు, భారతీ ఎయిర్‌టెల్, ఎన్‌టిపిసి, ఐటిసి వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. రిలయన్స్ ఇండస్ట్రీస్, మహీంద్రా అండ్ మహీంద్రా, మారుతి సుజుకి, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, అల్ట్రాటెక్ సిమెంట్ వంటి షేర్లు క్షీణించాయి. రిలయన్స్ ఇండస్ట్రీస్ నుంచి వేరుపడిన జియో ఫైనాన్షియల్ సర్వీసెస్ స్టాక్ ఎక్చేంజీల్లో సోమవారం లిస్ట్ అయింది. ఉదయం బిఎస్ఇలో 1.20 శాతం పెరిగి రూ.265 వద్ద, ఎన్ఎస్ఇలో రూ.262 వద్ద ట్రేడింగ్‌ను మొదలు పెట్టింది. ఆ తర్వాత ఇంట్రాడేలో 5శాతం నష్టంతో లోయర్ సర్క్యూట్‌కు చేరింది. చివరికి బిఎస్ఇలో రూ.251.75 వద్ద, ఎన్ఎస్ఇలో 248 రూపాయల వద్ద షేర్లు ముగిసాయి.

# 120% పెరిగిన ఎలక్ట్రిక్ వాహనాలు

**న్యూఢిల్లీ, ఆగస్టు 21:** ఈ యేడాది రెండో త్రైమాసికంలో దేశీయ ఎలక్ట్రిక్ వాహనాల వృద్ధి 120శాతం నమోదైంది. హైబ్రిడ్ వాహనాలు 400 శాతం పెరిగాయని సోమవారం ఓ నివేదిక తెలిపింది. ప్రముఖ సిబర్ మీడియా రీసెర్చ్ (సిఎంఆర్) నివేదిక ప్రకారం వాహనాల్లో అత్యాధునిక టెక్నాలజీ అయిన అడ్వాన్స్‌డ్ డ్రైవర్-అసిస్టెన్స్ సిస్టమ్స్ (ఎడిఎఎస్) వినియోగం గతేడాది కంటే 350శాతం అధికంగా ఉండడం వల్ల ఈవీల వృద్ధిగణనీయంగా పెరుగుతోందని సిఎంఆర్ అభిప్రాయపడింది. ముఖ్యంగా ప్యాసింజర్ వాహనాల్లో కనెక్టెడ్ ఫీచర్ల వినియోగం భారీగా పెరగడం కూడా ఇందుకు దోహదపడింది. ఇదే సమయంలో కార్ల తయారీ కంపెనీలు కూడా వేగంగా కొత్త మోడళ్లను విడుదల చేస్తూ వినియోగదారులను ఈవీ వైపు మారేందుకు సహకారం అందిస్తున్నాయి. ఇటీవల కార్లతయారీ




కంపెనీ లు లెవల్-2 ఎడిఎఎస్ ఈవీలను మార్కెట్లో విడుదల చేయడంపై దృష్టిసారించాయి. ఇందులో అడాప్టివ్ క్రూజ్ కంట్రోల్, లేన్ సెంటరింగ్, ఆటోమేటెడ్ లే ఛేంజ్ వంటి కొత్త ఫీచర్లు ఉన్నాయి. మరోవైపు టయోటా, మారుతీ సుజుకి, హోండా మోటార్స్ సహా పలు కంపెనీలు హైబ్రిడ్ వాహనాలను విడుదల చేస్తూ మెరుగైనవృద్ధిని సాధిస్తున్నాయి. ఈ యేడాది చివరి నాటికి 5 శాతానికిపైగా ప్యాసింజర్ వాహనాలు పూర్తి ఎలక్ట్రిక్ విభాగంలో ఉండనున్నాయని నివేదిక పేర్కొంది.

# వాణిజ్యం

## ఢిల్లీ హైకోర్టులో గూగుల్‌కు ఊరట..

**న్యూఢిల్లీ, ఆగస్టు 21:** గూగుల్ అందిస్తున్న సేవల్లో వినియోగదారులు ఎక్కువగా ఉపయోగించే ఓ విభాగం పేమెంట్‌సర్వీసెస్. 'గూగుల్ పే' ద్వారా ఇండియాలో యుపిఐ ఉపయోగించి చెల్లింపులు జరిపేందుకు యూజర్స్‌ను ఈ యాప్ అనుమతిస్తోంది. అయితే గూగుల్ పే ఢిల్లీ హైకోర్టులో వ్యాజ్యాలు దాఖలయ్యాయి. గోప్యతా నిబంధనలను గూగుల్ పే ఉల్లంఘిస్తోందంటూ ఢిల్లీ హైకోర్టులో రెండు ప్రజా ప్రయోజన వ్యాజ్యాలు (పిల్) దాఖలయ్యాయి. అయితే వీటిని న్యాయస్థానం తిరస్కరించింది. ప్రధాన న్యాయమూర్తి సతీష్ చంద్ర శర్మ నేతృత్వంలోని ధర్మాసనం, ఈ మేరకు నిర్ణయం తీసుకుంది. దీంతో టెక్ దిగ్గజానికి ఉపశమన లభించినట్లయింది. పేమెంట్ సిస్టమ్ ప్రొవైడర్‌గా గూగుల్ పే అనధికార




కార్యకలాపాలకు పాల్పడుతున్నట్లు అభిజిత్ మిశ్రా అనే వ్యక్తి తన పిటిషన్‌లో ఆరోపించారు. పిఎస్ఎస్ సహా ఇతర చట్టపరమైన నిబంధనల ప్రకారం అధికారం పొందిన ఎంటిటిల జాబితాలో గూగుల్‌పే లేదని వాదించారు. తద్వారా ఈ సేవలు అందించే దుకు అవసరమైన పూర్తి స్థాయి పర్మిషన్ కూడా లేదన్నారు. అయితే ఈ పిటిషన్లను హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి కొట్టివేశారు. గూగుల్ పే అనేది కేవలం థర్డ్ పార్టీ యాప్ ప్రొవైడర్ మాత్రమేనని పేర్కొన్నారు. అందువల్ల దీనికి చెల్లింపులు, సెటిల్‌మెంట్ సిస్టమ్స్ చట్టం ప్రకారం ఆర్‌బిఐ నుంచి ఎటువంటి అనుమతి అవసరం లేదన్నారు. కాబట్టి ఈ పిటిషన్ పరిగణనలోకి తీసుకోలేమని తేల్చి చెప్పారు. భాగస్వామ్య బ్యాంకులకు పెద్ద మొత్తంలో కస్టమర్ బేస్‌ను అందించేందుకు గూగుల్ పే వంటి థర్డ్ పార్టీ యాప్స్ రూపొందించబడినట్లు ధర్మాసనం తెలిపింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.